

ముంచెత్తింది : తాళ్ళపూడిలో
వాన నీటితో నిండిన ప్రధాన రహదారి

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



పశ్చిమగోదావరి

16

ఆదివారం 20 ఆగస్టు 2017

నిండు..వాన

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- వర్షపు ముంపులో వరిచేలు
- అధ్వానంగా రహదారులు
- వేలేరుపాడులో 65 మి.మీ. వర్షపాతం నమోదు
- చాలా మండలాల్లో అధికంగానే వర్షపాతం

ఏలూరుసిటీ : జిల్లాలో రెండురోజులుగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వల్ల జిల్లాలోని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో జనజీవనం స్తంభించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి, ఉపరితల ఆవర్తనం కారణంగా జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఏలూరుతో పాటు పట్టణాలు, గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గడచిన 24 గంటల్లో జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో భారీగానే వర్షపాతం నమోదైంది. జిల్లాలో అత్యధికంగా వేలేరుపాడు మండలంలో 65 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షాలు కారణంగా గోతులమయంగా ఉన్న ఆర్అండ్‌బి రహదారులు మరింత అధ్వానంగా తయారయ్యాయి. ఏలూరు నగరంతో పాటు జిల్లాలోని వివిధ పట్టణాల్లో డ్రెయిన్స్ పొంగి పొర్లుతున్నాయి. చాలా ప్రాంతాల్లో రహదారులపైకి డ్రెయిన్ నీరు వచ్చి చేరడంతో ఆయా ప్రాంతాల్లో వర్షపునీరు, డ్రెయిన్‌నీరు కలిసిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలు వల్ల అధ్వానంగా ఉన్న గ్రామీణ

■ మిగతా 15వ పేజీలో..



తాడేపల్లిగూడెంలోని ఓ ఖాళీ స్థలంలో చేరిన నీరు



పెదవేగిలో అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

నిధులున్నా.. వేగం లేదు!

- అంగన్‌వాడీ భవనాల నిర్మాణాల్లో అలసత్వం
- ఈ ఏడాది 381 భవనాల నిర్మాణానికి అనుమతి
- ఇప్పటికి 77 మాత్రమే నిర్మాణం
- గతేడాది పెండింగ్ భవనాలు 45

ఏలూరుసిటీ: అంగన్‌వాడీ భవన నిర్మాణాల్లో అలసత్వం కనిపిస్తోంది. నిధులు పుష్కలంగా ఉన్నా నిర్మాణాల్లో జాప్యం జరుగుతున్నది.. అన్ని ఉన్నా అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణ పనులు మాత్రం మందకొడిగా సాగుతున్నాయి. దీంతో జిల్లాలో ఇంకా పలు ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. జిల్లాలో గతేడాది 2016-17 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 385 అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేశారు. అయితే ఆ ఏడాది మొత్తం 340 భవనాల నిర్మాణాలు పూర్తయినట్టు డ్వామా శాఖ అధికారుల నివేదికలు చెబుతున్నాయి. అదేవిధంగా 2017-18 సంవత్సరానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 381 అంగన్‌వాడీ భవనాలు నిర్మాణాలు చేపట్టడానికి అనుమతులు మంజూరు చేశారు. ఇప్పటికి 77 భవన నిర్మాణాలు పూర్తయ్యాయని, జాతీయ ఉపాధి హామీ పథకంలో అంగన్‌వాడీ భవన నిర్మాణాలు నిర్మించాలని నిర్ణయించారు. దీనికి

■ మిగతా 15వ పేజీలో..

దోమలు చంపేస్తున్నాయ్!

నేడు ప్రపంచ దోమల నివారణ దినం



- ఖాళీ స్థలాలే దోమలకు ఆవాసాలు
- వర్షాకాలంలో చెరువులను తలపిస్తున్న స్థలాలు
- నోటీసులు ఇస్తున్నా పట్టించుకోని యజమానులు
- మురుగు అవుట్‌లెట్‌లకు నెట్‌లు కడితే కొంత ప్రయోజనం

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

దోమలు దండయాత్ర చేస్తున్నాయి. కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఇళ్లల్లో ఫ్యాన్‌గాలి ఆగిందంటే దోమల నాట్యం చేస్తుంటాయి. విద్యుత్ కోత పడితే చాలు నిద్రాభంగమే. ముఖ్యంగా పట్టణాల్లోనైతే దోమల దాడి మరీ ఎక్కువగా ఉన్నది. దోమలు దరిచేరకుండా జట్ చక్రాలు, గుడ్ నైట్‌లు, ఆల్ అవుట్‌లు ఉపయోగించాల్సిందే. ఇప్పుడు వాటిని కూడా లెక్కజేయకుండా జనంపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న దోమలపై దండయాత్ర కాస్త రివర్స్ అవుతోంది. పట్టణాల్లో ఫాగింగ్, ఆయిల్‌బాల్స్, మందులు పిచికారీ చేస్తున్నా ఫలితం అంతంత మాత్రంగానే ఉంటోంది. జిల్లాలో

■ మిగతా 15వ పేజీలో..

మా.. రోజొచ్చింది!

ఈయనెవరో గుర్తుపట్టారా.. ఒక ఫొటోగ్రాఫర్.. ఈయన ఫొటోగ్రాఫర్ ఏంటి.. మన మంత్రి మాణిక్యాలరావు అంటారా.. అవును మేమంటున్నది.. మీరంటున్నది కూడా నిజమే.. ఎందుకంటే మంత్రికాక ముందు ఆయన ఒక ఫొటోగ్రాఫర్.. ఇప్పుడా విషయం ఎందుకంటారా.. శనివారం ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఏలూరులో ఎమ్మెల్యే బడేటి బుజ్జిని బైక్‌పై ఎక్కించుకుని ఇలా ర్యాలీ చేశారు. ■16లో



'స్వచ్ఛ' కిరీటం



జాతీయ అవార్డుకు ఎంపికైన ఇలపకుర్రు జడ్పీ హైస్కూల్

జిల్లాలో నాలుగు పాఠశాలలకు స్వచ్ఛ విద్యాలయ జాతీయ పురస్కారాలు ■3లో

రూ.50 వేల నగదు ప్రోత్సాహకం.. 1న ఢిల్లీలో ప్రదానం

• కామెంట్



సాంకేతికతను ఫొటోగ్రాఫర్లు అందిపుచ్చుకోవాలి..

సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఫొటోగ్రాఫర్లు మారాలి. ఆధునిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. ఎందరో దేశ నాయకులు, మహానుభావుల ఫొటోలు ఈ రోజు మనం చూస్తున్నామంటే ఆ క్రెడిట్ ఫొటోగ్రాఫర్లదే.. జ్ఞాపకాలను పదిలంగా ఉంచేది ఫొటోలే.. ఫొటో గ్రాఫర్లుగా మహిళలు కూడా రాణించడం అభినందనీయం.

మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

• వాగులు.. వంకలు..

గిరిజన గ్రామాలకు రాకపోకలు బంద్..

రెండ్రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.. నల్లజర్ల మండలంలోని లంకాలపల్లి, జీలుగుమిల్లి సమీపంలో కామయ్య పాలెం వెళ్లే రహదారి మధ్య అశ్వారావుపేట వాగు పొంగి పొర్లుతోంది.. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. గిరిజన గ్రామాల ప్రజలు మండల కేంద్రం నుంచి తిరిగి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మరో మార్గం లేక గమ్యస్థానానికి వెళ్లేందుకు వాగు ఉధృతి తగ్గేవరకు ఒడ్డున కూర్చున్నారు. కొండవాగుల ఉధృతి పెరిగే అవకాశం ఉండటంతో గిరిజనులు ఏం చేయాలో తెలియడం లేదు..

- జీలుగుమిల్లి



అశ్వారావుపేట వద్ద రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వరద

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

టౌన్ రైల్వే స్టేషన్‌లో
రెండ్రోజుల్లో వైఫై సౌకర్యం

ఎన్.దేవకుమార్, టౌన్‌స్టేషన్ సూపరింటెండెంట్, భీమవరం



భీమవరం టౌన్ రైల్వే స్టేషన్‌లో రెండ్రోజుల్లో ప్రయాణికుల సౌకర్యార్థం వైఫై సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నాం.. ఇప్పటికే వరంగల్, సికింద్రాబాద్ తదితర స్టేషన్‌ల్లో వైఫై అందుబాటులో ఉందని భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ ఎన్.దేవకుమార్ అన్నారు. భీమవరం టౌన్ రైల్వేస్టేషన్‌లో కూడా వైఫై అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. నిడదవోలు నుంచి విజయవాడ వెళ్లే రైళ్ల సౌకర్యాలను మరిన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రైల్వే శాఖ ఎంతో కృషి చేస్తోందని, డబ్లింగ్ లైన్ పూర్తయితే మరిన్ని రైళ్ళు పెరిగి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. రైల్వే ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై భీమవరం టౌన్ స్టేషన్ సూపరిండెంట్ ఎన్.దేవకుమార్ మాటల్లో తెలుసుకుందాం..

ప్రయాణికులకు రైల్వేశాఖ కల్పిస్తున్న భద్రత ఎలా ఉంది?

ప్రయాణికుల భద్రత కోసం ప్రత్యేక యాప్‌లు, అలాగే టోల్‌ఫ్రీ నెంబర్లను రైల్వే శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎటు వంటి ఇబ్బంది తలెత్తినా ఆ నెంబర్లకు కాల్ చేస్తే వెంటనే రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ సంబంధిత వ్యక్తి వద్దకు చేరుకు ఫిర్యాదులను సరిచేస్తారు.

రైల్లో ఈవ్‌టీజింగ్ చేసే వారిపై చర్యలేమిటి?

రైల్లో జులాయిలు ప్రయాణికుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే 182 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేస్తే వారి పని పడతారు. వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపుతారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా 182 నెంబర్‌కు ప్రయాణికులు కాల్ చేయవచ్చు.

డబ్లింగ్ లైన్ పనులు ఎప్పటికి పూర్తవుతాయి?

విజయవాడ నుంచి నిడదవోలు, నరసాపురం రైల్వే డబ్లింగ్ పనులు అధికారుల అంచనాల ప్రకారం 2020 నాటికల్లా పూర్తవ్వాల్సి ఉంది. అయితే కొన్ని ఆటంకాల వల్ల మరో ఏడాది పాటు ఈ పనులు కొనసాగే అవకాశం ఉంది. డబ్లింగ్ లైన్‌లో వంతెనల నిర్మాణాల్లో కొన్ని ఇబ్బందుల వల్ల ఆలస్యమవుతోంది.

డబ్లింగ్ లైన్ పనులు పూర్తయితే ఎన్నిరైళ్లు పెరగవచ్చు?

నిడదవోలు, విజయవాడ, నరసాపురం, భీమవరం డబ్లింగ్ లైన్ పనులు పూర్తయితే ఈ లైన్‌లో మరిన్ని రైళ్లు పెరుగుతాయి. ఇప్పటికే 20 ఎక్స్‌ప్రెస్‌లు ప్రతి రోజూ నడుస్తున్నాయి. డబ్లింగ్ పనులు పూర్తయితే 40 నుంచి 60 ఎక్స్‌ప్రెస్‌లు ఈ లైన్‌ల్లో నడిచే అవకాశం ఉంది. ప్రస్తుతం విజయవాడ చేరాలంటే 4గంటల సమయం పడుతుంది. డబ్లింగ్ లైన్ పూర్తయితే 2గంటల్లో వెళ్లే అవకాశం ఉంటుంది.

కోటిపల్లి లైన్ పరిస్థితి ఏమిటి?

కోటిపల్లి నుంచి నరసాపురం రైల్వేలైన్ పనులు పూర్తయితే నేరుగా కాకినాడ నుంచి భీమవరం మీదుగా విజయవాడ చేరుకునే రైళ్లు పెరుగుతాయి. ప్రస్తుతం కాకినాడ నుంచి వచ్చే రైళ్లు సామర్లకోట మీదుగా రాజమహేంద్రవరం, నిడదవోలు మీదుగా భీమవరం చేరుకుంటున్నాయి. కోటిపల్లి లైన్ పూర్తయితే రైలు మార్గం దగ్గరగా ఉండటంతో సమయం తగ్గుతుంది. రైళ్లు కూడా పెరిగే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం ఉన్నరైళ్లకు బోగీలను ఏమైనా పెంచారా?

ప్రస్తుతం సర్కార్ ఎక్స్‌ప్రెస్‌కు రెండు ఏసీ, రెండు స్లీపర్ క్లాస్ బొగీలను పెంచడం జరిగింది. అలాగే నరసాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు రద్దీగా ఉన్న సమయాల్లో మూడు నుంచి నాలుగు భోగీలను పెంచుతున్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి రైళ్లల్లో భోగీలను పెంచడానికి అధికారులు నిర్ణయాలు తీసుకుంటారు.

- భీమవరం క్రైం





ఉల్లి లొల్లి..

ఒడిదుడుకుల మధ్య మార్కెట్‌లో క్రయ విక్రయాలు - కర్నూలు నుంచి పెరిగిన దిగుమతి

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

ప్రస్తుతం ఉల్లి మార్కెట్ ఒడిదుడుకుల మధ్య నడుస్తోంది. ధరల హెచ్చుతగ్గులతో వినియోగదారులు అయోమయం పడుతున్నారు.. మహారాష్ట్ర మార్కెట్ ఉల్లి ధరలను శాసిస్తోంది. ఆ ప్రభావం తాడేపల్లిగూడెం మార్కెట్‌పైనా పడుతోంది. ప్రస్తుతం గూడెం మార్కెట్‌కు కర్నూలు ఉల్లి అధికంగా దిగుమతి అవుతోంది. మహారాష్ట్ర, కర్నూలు ఉల్లి ధరల్లోనూ వ్యత్యాసం ఉంటుంది. మహారాష్ట్ర ఉల్లి రిటైల్ మార్కెట్‌లో రూ.30, కర్నూలు ఉల్లి గరిష్టంగా రూ.25లకు విక్రయిస్తున్నారు.. ప్రస్తుతం మహారాష్ట్ర ఉల్లి కొద్దిస్థాయిలోనే తాడేపల్లిగూడెం మార్కెట్‌కు దిగుమతి అవుతోంది. కర్నూలు నుంచే అత్యధికంగా రైతులు గూడెం మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. కలకత్తా, ఒడిశా రాష్ట్రాల్లో కర్నూలు ఉల్లికి ఇప్పుడు మోజు పెరిగింది. మహారాష్ట్ర ఉత్పత్తుల కంటే కర్నూలు పైనే ఆసక్తి కనబరుస్తున్నారు. మరో వైపు మహారాష్ట్ర ఉల్లి ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి అవుతోంది. బీహార్ వంటి రాష్ట్రాల్లోనూ ఉల్లి ఉత్పత్తులు మందగించాయి. మొత్తం పైన ఈ ఏడాది ఊహించని స్థాయిలో గిరాకీ ఏర్పడింది. కర్నూలులోనూ ఉల్లిసాగు సగానికి పడిపోయింది. గతంలో కంటే తాడేపల్లిగూడెం మార్కెట్‌కు ఉల్లి రాక కాస్త తక్కువైందనే చెప్పాలి. ప్రస్తుతం రోజుకు గరిష్టంగా 65లారీల ఉల్లి దిగుమతి అవుతోంది. ముమ్ముందు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఆగస్టు నుంచి నవంబర్ వరకు కర్నూలు ఉల్లి తాడేపల్లిగూడెం మార్కెట్‌కు చేరుకుంటుంది. ఇక్కడి నుంచే కలకత్తా, ఒడిశా రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. ఈ ఏడాది బీహార్‌కు కూడా ఎగుమతి చేసేందుకు వ్యాపారులు ఆసక్తి కనబరుస్తున్నారు. దాంతో ఉల్లి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంటుందని ఆశిస్తున్నారు. అయితే వర్షాలు అధికంగా ఉంటే ఒకేసారి రైతులు మార్కెట్‌కు ఉల్లి తెచ్చే అవకాశం ఉంది.అటువంటి పరిస్థితుల్లో ధరలు తగ్గుముఖం పడతాయి. వర్షాలు సమతుల్యత పాటిస్తే ఈ ఏడాది ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. గత ఏడాది నష్టపోయిన రైతులంతా ఈ ఏడాది గట్టెక్కుతున్నారు. ధరలతో రైతుల్లో కాస్త ఉత్సాహం కనపడుతోంది. ఉల్లి మార్కెట్ కళకళలాడుతోంది.

దిగుబడి తగ్గింది - వై.దాసు



ఈ ఏడాది రెండు ఎకరాల్లో ఉల్లి సాగు చేశా. ఉత్పత్తి బాగుంటే 12 టన్నులు దిగుబడి రావాలి. కానీ ఈ ఏడాది ఎకరానికి 7,500 టన్నులు మాత్రమే వస్తోంది. మార్కెట్‌లో రూ.23లకు అమ్ముడు పోయింది. గత ఏడాది మార్కెట్ పడిపోవడంతో తీవ్రంగా నష్టపోయాం. ఈ సారి గతంలో చేసిన అప్పుల నుంచి గట్టెక్కుతున్నాం.

సాగు తగ్గింది : వీరేష్, కర్నూలు



గత ఏడాది కిలో రూ.6లకు కూడా విక్రయించలేకపోయాం. ప్రతి ఏటా తాడేపల్లిగూడెం మార్కెట్‌కు ముందు తేవడం అనవాయితీ. ధర లేకపోవడం వల్ల గత ఏడాది గూడెం మార్కెట్‌వైపు తొంగిచూడలేదు. కొందరు రైతులు పొలంలోనే పంటను ఉంచేసే పరిస్థితి. దాంతో ఈ ఏడాది సాగు తగ్గించేశారు. వర్షాలు కూడా తక్కువగా ఉన్నాయి. దాంతో దిగుబడులు కూడా తగ్గిపోయాయి. అయితే ధరల మూలంగా కొంత రైతుకు లాభసాటిగా ఉంది.

ఉల్లి ధరలు ఒకేలా లేవు

వెంకటేశ్వరరెడ్డి, కర్నూలు



ఈ ఏడాది ధరలు బాగున్నా నిలకడగా లేవు. రైతు వద్ద రూ.30లకు చేరుకున్న ఉల్లి ఇప్పుడు కనిష్టంగా రూ.17లకు పడిపోయింది. మార్కెట్‌లో రూ.17 నుంచి రూ.23లకు విక్రయించారు. రెండు ఎకరాల్లో సాగుచేశా. ధరలు ఈ మాత్రం అయినా ఉండటం వల్ల కొంత గట్టెక్కాం. లేదంటే మరింత నష్టపోయేవాళ్లం.

ధరలు పెరిగే అవకాశం

నంద్యాల కృష్ణమూర్తి, వర్తకుడు



ఉల్లి ధర పెరిగే అవకాశం ఉంది.మహారాష్ట్ర మార్కెట్‌లో ధరలు పెరుగుతున్నాయి. కర్నూలు ఉల్లి కూడా రూ. 100, 200లు పెరుగుతూ ముందుకెళ్లే అవకాశం ఉంటుంది. సాగు తగ్గిపోవడం కూడా ధరల పెరుగుదలకు కారణం. దేశంలో ఒకేసారి ఉల్లికి డిమాండ్ ఏర్పడటంతో మార్కెట్‌లో ధరలు పెరుగుతున్నాయి.

బీజేపీ కిసాన్ మోర్చ అధ్యక్షుడిగా నాగచంద్రారెడ్డి

ఏలూరు టూటౌన్ : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడిగా బొమ్మారెడ్డి వెంకట నాగ చంద్రారెడ్డిని నియమించినట్టు జిల్లా అధ్యక్షులు భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. ఏలూరు వన్‌టౌన్‌లోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ హాలులో బీజేపీ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. రాబోయే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వర్మ అన్నారు. నాగచంద్రారెడ్డి రైతుల సంక్షేమం కోసం అనునిత్యం పాటుపడేవారన్నారు. నూతనంగా పదవి స్వీకరించిన వెంకట నాగ చంద్రారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కిసాన్ మోర్చ అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



నాగ చంద్రారెడ్డిని సన్మానిస్తున్న శ్రీనివాసవర్మ

కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సుధాకర కృష్ణ, నగర అధ్యక్షులు నాగం శివ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రేపు ఏలూరులో ఉద్యోగమేళా

ఏలూరు అర్బన్ : ఫ్లిప్‌కార్డ్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌లో కస్టమర్స్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌లు, మెటీరియల్ హ్యాండ్లర్స్ ఉద్యోగాల(30 చొప్పున) భర్తీకి ఈ నెల 21న ఏలూరు కట్టా సుబ్బారావుతోట చలపతి డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. డీఆర్డీఏ, డీడీయూజీకేవై ఆధ్వర్యంలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడ,విశాఖపట్నంలలో ఉద్యోగాలు చేయాల్సి ఉంటుందని వివరించారు. గ్రామీణ ప్రాంత యువకులు 21న ఉదయం 8 గంటలకు బయోడేటా, ఒరిజినల్ ఆధార్ జిరాక్స్ సర్టిఫికెట్లు, ఫొటోలు, తెల్లరేషన్ కార్డు జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని, మరిన్ని వివరాలకు ఎ.వాసును ఫోన్ నెంబరు 89859 06062 లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.



వట్లూరు పాఠశాల

స్వచ్ఛ కిరీటం

◆ వట్లూరు, ఇలపకుర్రు, పాలకొల్లు, తణుకు పాఠశాలలకు జాతీయ పురస్కారం
◆ రూ.50 వేల నగదు ప్రోత్సాహకం ◆ 1న న్యూఢిల్లీలో ప్రదానం


పాలకొల్లు బీవీఆర్‌ఎం బాలికల ఉన్నత పాఠశాల


తణుకు ప్రాథమిక పాఠశాల

ఏలూరు అర్బన్: జాతీయస్థాయిలో జిల్లా విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్ (ఎస్‌ఎస్‌ఏ)లకు మరో అరుదైన గుర్తింపు లభించింది. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ ప్రకటించిన స్వచ్ఛ విద్యాలయ (2016-17) పురస్కారాలకు జిల్లా నుంచి నాలుగు పాఠశాలలు ఎంపికయ్యాయి. ఈ పురస్కారాలకు ఆంధ్రప్రదేశ్ నుంచి మొత్తం 21 పాఠశాలలు ఎంపిక కాగా, వాటిలో అత్యధికంగా మన జిల్లా నుంచే ఉండడం విశేషం.

వట్లూరులోని జిల్లా పరిషత్ హైస్కూలు, యలమంచిలి మండలం ఇలపకుర్రు జడ్పీ హైస్కూలు, పాలకొల్లులోని బీవీఆర్‌ఎం మునిసిపల్ బాలికోన్నత పాఠశాల, తణుకులోని మునిసిపల్ ప్రాథమిక పాఠశాల (నెంబరు: 15) స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలకు ఎంపికయ్యాయి. రాష్ట్రంలో ఈ పురస్కారాలకు పాఠశాలలను ఎంపిక చేసేందుకు ఈ ఏడాది మార్చినెలలో కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ బృందం జిల్లాలోని పాఠశాలలను సందర్శించింది. ప్రతీ జిల్లాలో 16 పాఠశాలల చొప్పున ఈ బృందం పరిశీలించింది.

పురస్కారం ఇలా..

75 శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణత, టాయిలెట్లు, స్కూలు భవనాలు, మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల బోధన, స్కూలు పరిశుభ్రత, ఆరోగ్యపరిరక్షణ, తదితర అంశాలను ప్రామాణికంగా తీసుకున్నారు. ఈ అంశాల్లో ఉత్తమంగా నిలిచిన పాఠశాలలను పురస్కారాలకు ఎంపిక చేశారు.

1న పురస్కారాలు అందజేత

స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలను సెప్టెంబరు 1న న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న కార్యక్రమంలో అందజేయనున్నారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మానవ వనరుల శాఖామంత్రి ప్రకాష్ జవడేకర్ పురస్కారాలను అందజేస్తారు. అవార్డులను అందుకునేందుకు జిల్లా నుంచి కలెక్టర్ కె.భాస్కర్, ఎస్‌ఎస్‌ఏ జిల్లా పీవో డాక్టర్ బ్రహ్మానందరెడ్డికి శనివారం ఆహ్వానం అందింది. వీరితో పాటు పురస్కారాలకు ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఒక్కో విద్యార్థి చొప్పున న్యూఢిల్లీకి వెళ్లనున్నారు. స్కూలుకు రూ.50 వేలు ప్రోత్సాహక బహుమతి (పాఠశాల అభివృద్ధికి) అందజేస్తారు.

జిల్లా వెబ్‌సైట్‌లో వైద్య ఉద్యోగార్థుల జాబితా

ఏలూరు అర్బన్: జిల్లా వైద్యఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీలో భాగంగా జాతీయ గ్రామీణ ఆరోగ్యమిషన్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకాలు చేపట్టారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను www.westgodavari.org వెబ్‌సైట్‌నందు పొందుపరిచినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.కోటేశ్వరి తెలిపారు. ఇప్పటికే అందిన దరఖాస్తులకు కొందరు అభ్యర్థులు పలు పత్రాలను జతపరచలేదని, ఇటువంటి అభ్యర్థులందరూ ఈ నెల 24వ తేదీలోగా సంబంధిత పత్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అందజేయాలని, లేనిపక్షంలో వారి దరఖాస్తులను తిరస్కరిస్తామని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయ సూపరింటెండెంట్‌ను ఫోన్‌నెంబరు 9848350225 నందు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.


డీఆర్‌డీఏ, మెప్మా అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ భాస్కర్

అన్న సంజీవని పేదలకు చేరువ కావాలి

పేదలకు మందులు అందుబాటులో ఉంచాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం

ఏలూరు సిటీ: జిల్లాలో అన్నసంజీవని ప్రజలకు చేరువ చేయాలని అధికారులను కలెక్టర్ భాస్కర్ ఆదేశించారు. జనరిక్ షాపుల ద్వారా పేదలకు మందులు అందుబాటులో ఉంచి విక్రయాలు పెంచాలని ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో డీఆర్‌డీఏ, మెప్మా అధికారులతో శనివారం కలెక్టర్ సమీక్షించారు.

200 రకాల మందులు తక్కువ ధరకు విక్రయించేందుకు జనరిక్ షాపులలో సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. చంద్రన్న బీమా పథకం ద్వారా లబ్ధిదారులకు చెల్లించే బీమా క్లెయిమ్‌లు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. బ్యాంకు లింకేజీ రుణాలు అమలు తీరుపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అర్హతగల ప్రతీ గ్రూపుకు రుణ సౌకర్యం కలుగచేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ డిడిఎం ఎంఏ రత్నకుమార్, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్, మెప్మా పిడి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

కన్వెన్షన్ సెంటర్‌కు ప్రతిపాదనలు

జిల్లాలో ఏలూరు గ్రీన్‌సిటీ వద్ద 2 ఎకరాల స్థలంలో ఆడిటోరియం, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించాలని కలెక్టర్ భాస్కర్ ప్రాంతీయ పర్యాటక సంచాలకులను ఆదేశించారు. కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో కన్వెన్షన్ సెంటర్, ఓపెనర్ ఆడిటోరియం నిర్మాణాలకు కూడా వచ్చేవారం నాటికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధిపై సమీక్షిస్తూ ఏప్రిల్ 30 నాటికి పూర్తి కావాల్సిన పనులు ఆగస్టులో కూడా పూర్తిచేయకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

2017-18 సంవత్సరంకు ప్రభుత్వానికి ఈ సంఎతత్సరం చేపట్టే పనులకై 67 కోట్లు కార్యాచరణ ప్రణాళికకు ప్రతిపాదనలు పంపామని, వాటిని కూడా త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలకు విద్యార్హత సడలింపు

ఏలూరు అర్బన్: జిల్లాస్థాయిలో క్లరికల్ పోస్టుల (జూనియర్ అసిస్టెంట్‌లు, టైపిస్టులు) కారుణ్య నియామకాలకు విద్యార్హతలను సడలిస్తూ ప్రభుత్వం జీవో 112 ఉత్తర్వులను జారీచేసిందని పీఆర్‌టీయూ రాష్ట్ర సహ అధ్యక్షుడు పి.ఆంజనేయులు తెలిపారు. సంబంధిత పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలనే నిబంధనను సడలించారని, ఇకమీదట ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకూ క్లర్క్ పోస్టులు ఇస్తారని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగి చనిపోతే ఆ కుటుంబంలోని అర్హతగలవారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడమే కారుణ్య నియామకాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ క్రమంలో డిగ్రీ విద్యార్హతలు లేక ఎదురుచూస్తున్న ఆయా కుటుంబాలకు ప్రభుత్వం జారీచేసిన తాజా ఉత్తర్వులు ఊరటనిస్తాయన్నారు.

నంద్యాలలో యువజన కాంగ్రెస్ నేతల ప్రచారం



ప్రచారంలో ఏలూరు నాయకులు

ఏలూరు రూరల్: నంద్యాల అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌పార్టీ తరపున యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి ప్రదీప్ తదితరులు ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ తరపున ఎన్నికల ప్రచారాన్ని వాడవాడలా నిర్వహిస్తున్నారు. ప్రచారంలో హర్షద్‌మనోహర్ రెడ్డి, బి.వరప్రసాద్, అబ్దుల్‌ఖాదర్, కాశిం, రాజేష్ మొంగిల్ పాల్గొన్నారు.

ఉత్కంఠగా చదరంగం పోటీ



చదరంగంలో తలపడుతున్న విద్యార్థులు

ఏలూరు రూరల్: చదరంగం క్రీడతో మేధాశక్తి పెరుగుతుందని మెగా ఫ్యామిలీ అభిమానుల సంఘం వ్యవస్థాపకుడు శానం శ్రీరామకృష్ణ అన్నారు. ఈ నెల 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు పురస్కరించుకుని స్థానిక వైఎంహెచ్ఎ హాలులో జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్‌ను శనివారం నిర్వహించారు. 140 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ఏడు రౌండ్లలో పోటీలు నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన పోటీలు సాయంత్రం వరకు కొనసాగాయి. శ్రీరామకృష్ణ మాట్లాడుతూ చెస్ ఆడేవారిలో పోటీతత్వం పెరిగి జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతుందన్నారు. గణితంలో బాగా రాణిస్తారని తెలిపారు. గత 15 రోజులుగా మెగా ఫ్యామిలీ అభిమానులు సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటున్నారన్నారు. పోటీలకు ఎస్ఏ ఆర్బిటర్ జి.వి.కుమార్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు పి.సుబ్బరాజు, నారా శేషు, ఆది, సురేష్, పి.జగన్, రాము పాల్గొన్నారు.

నేరము-శిక్ష



ఫోన్‌లో బ్యాంకు ఖాతా వివరాలు చెప్పవద్దు

జి.మధుబాబు, సీఐ, టూ టౌన్

బ్యాంకు అధికారులమంటూ సెల్‌ఫోన్లకు కాల్ చేస్తున్నారు. ఎక్కువ శాతం నార్త్ ఇండియా నుంచే మోసగాళ్లు ఫోన్ చేస్తున్నారు. బ్యాంకు ఖాతా, ఆధార్ నెంబర్, ఏటీఎం నెంబర్, పిన్ నెంబర్ చెప్పాలని అడిగినప్పుడు ఎలాంటి వివరాలు చెప్పకూడదు. బ్యాంకులు, ఇతర శాఖలు ఇలాంటి వివరాలు అడగరు. అనుమానం ఉంటే సంబంధిత అధికారులతో మాత్రమే మాట్లాడాలి. మోసగాళ్లు ఫోన్ల ద్వారా నెంబర్లు తెలుసుకుని బ్యాంకు ఖాతాలో సొమ్ము ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో తస్కరిస్తున్నారు. వారిపై సైబర్ యాక్టు సెక్షన్ 66(సి) (డి) కింద కేసు నమోదు చేస్తాం. ఈ సెక్షన్ కింద మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుంది.

ఏలూరు క్రైం

పోలీసులకు ప్రజలు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ సీఐ నాగమురళి

ఏలూరు క్రైం: శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులకు ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని, ప్రజలందరూ సహకారాన్ని అందించాలని రూరల్ సీఐ అడపా నాగమురళి సూచించారు. ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఆదేశాల మేరకు గ్రామీణులలో చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమమైన పల్లె నిద్రను నిర్వహించాలని సూచించడంతో ఏలూరురూరల్ మండలం పోణంగి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఏలూరురూరల్ సీఐ అడపా నాగమురళి, రూరల్ ఎస్ఐ ఎం.వి.సుభాష్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామస్థుల సమావేశంలో సీఐ నాగమురళి మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే ఉపేక్షించేదిలేదని, అసాంఘిక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి వారి కదలికలు తమకు తెలియచేయాలన్నారు. తాము బ్యాంకు మేనేజర్లమంటూ కొంత మంది మోసగాళ్లు గ్రామీణ ప్రాంతం వారికి ఫోన్ చేస్తున్నారని, బ్యాంకు అధికారులుగాని, ఇతరులు గాని ఎవరూ అకౌంట్ నెంబర్లు, ఏటీఎం కార్డు నెంబర్లు, పిన్ నెంబర్లు అడగరని, ఇలాంటి వారు ఎవరు ఫోన్ చేసినా చెప్పవద్దని సూచించారు. అనుమానాలు ఉంటే నేరుగా బ్యాంకుకు వెళ్ళి మాట్లాడాలే తప్ప ఫోన్లలో సమాచారం ఇవ్వవద్దని సూచించారు. జూదాలు, పేకాటలు, కోడి పందాలు ఎవరు ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి వారి సమాచారం తమకు అందించాలని, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సూచించారు. ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే నేరుగా తమ వద్దకువచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. చట్టప్రకారం నేరమైన విషయాన్ని దాచి ఉంచితే మరో నేరం అవుతుందని స్పష్టం చేశారు. ఏలూరు రూరల్ ఎస్ఐ ఎం.వి.సుభాష్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బండారు నాని, సిబ్బంది పాల్గొన్నారు.



బ్లూకోట్స్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న సీఐ మధుబాబు

ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపండి

ఏలూరు క్రైం: ఏదైనా సంఘటన జరిగినప్పుడు సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రజలలో ఆత్మస్థైర్యం నింపాల్సిన బాధ్యత మనపై ఉందని ఏలూరు టూటౌన్ సీఐ జి.మధుబాబు సిబ్బందికి సూచించారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్ బ్లూకోట్స్ సిబ్బందికి నూతన యూనిఫాం రావడంతో వాటిని సిబ్బందికి అందచేశారు. ఈ సందర్భంగా వారికి సూచనలు ఇచ్చారు. నగరంలో నిరంతర నిఘా ఉండాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు ఉంటే వారిని ప్రశ్నించి వివరాలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఐదు లేక పది నిమిషాల్లో అక్కడకు చేరుకోవాలని అప్పుడే ప్రజలలో పోలీసులపై నమ్మకం ఏర్పడి ఆత్మస్థైర్యం పెంపొందించుకుంటారన్నారు. అన్ని ప్రాంతాలకు బ్లూకోట్స్ వెళ్ళాలని సూచించారు. లాక్ హౌస్ మోనిటరింగ్ సిస్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు.

కష్టపడి చదివితే ఉన్నత స్థానం



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న అంబికా కృష్ణ

ఏలూరు రూరల్: విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఎఫ్‌డీసీ చైర్మన్ అంబికా కృష్ణ అన్నారు. పన్నెండుపంపుల సెంటర్‌లోని గాంధీనగర్ మునిసిపల్ హైస్కూలు విద్యార్థులకు శనివారం ప్రతిభా పురస్కారాలు అందించారు. 2015-16 విద్యా సంవత్సరం పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించిన ఆరుగురికి ట్యాబ్‌లు అందించారు. కార్పొరేటర్ బోరా జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంబికా కృష్ణ మాట్లాడుతూ కష్టపడితేనే లక్ష్యాలను సాధించగలమన్నారు.

ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రతిభ సాధించిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని మిగతా విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. కో-ఆప్షన్ సభ్యుడు పెదబాబు మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, కార్పొరేటర్లు చోడే వెంకటరత్నం, గుడివాడ రామచంద్రకిషోర్, పునుకొల్లు పార్థసారథి, కె.వేణుగోపాల్, కమిషనర్ సాయిశ్రీకాంత్ పాల్గొన్నారు.



ఫొటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

ఏలూరు ఫైర్‌స్టేషన్: ఏలూరు అవుట్ డోర్ ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కెమెరా సృష్టికర్తలు జోసెఫ్ నెప్సీ, లూయిస్ డాగురే, టాల్‌బట్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఉమామహేశ్వరరావు ఫొటోగ్రఫీ వలన ప్రయోజనాలను వివరించారు. అనంతరం పోణంగిలో హెచ్ఐవీ ప్రభావిత పిల్లల సంరక్షణ గృహంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి కె.వి.రమణారావు, ఉపాధ్యక్షులు మల్లిబాబు, కె.వి.ఎస్.రామారావు, గోపీ, సహాయ కార్యదర్శులు అనీల్, రవి, స్టాలిన్ బాబు, పిఆర్ఓ విజయ్, ట్రెజరర్ రామకృష్ణ, ఎస్.అంజాద్ ఖాన్, ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

3న బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

ఏలూరు రూరల్: రామచంద్రరావుపేటలోని శంకరమఠం దగ్గర మార్కండేయ వేద పాఠశాలలో సెప్టెంబర్ 3న బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్టు కోస్తా జిల్లాల బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రాల సమాఖ్య నిర్వాహకులు ఎంఐసి తణుకు సోమరాజు శర్మ తెలిపారు. అధ్యక్షుడు ఈవని సత్యనారాయణమూర్తి అధ్యక్షతన పరిచయ వేదిక నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

యువత స్వశక్తితో ఎదగాలి



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు, ఎంపీపీ, తదితరులు

ఏలూరు రూరల్: యువత స్వయంశక్తితో ఎదిగి మరికొందరికి ఉపాధి కల్పించాలని ఎంపీపీ మేరు హైమావతి పేర్కొన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, కాపు, మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ రుణాలు తీసుకున్న వారు సక్రమంగా చెల్లించాలన్నారు. మల్కాపురం, కొమడవోలు, వెంకటాపురం, చాటపర్రు, గుడివాకలంక, కోమటిలంక, శనివారపుపేట, తంగెళ్ళమూడి, సత్రంపాడు, కలకుర్రు గ్రామాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. అర్హులైన వారిని జన్మభూమి కమిటీలు పరిశీలించి అనంతరం ఎంపిక చేస్తామని ఫీల్డ్ అధికారి క్రాంతి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఎంపీటీసీ సభ్యులు ఆళ్ళ మోహన్‌రావు, కె.సుబ్బారావు, సర్పంచ్‌లు గంటా సత్యనారాయణ, పి.జ్యోతి, కోడే కృష్ణకుమారి, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో
శనివారం నాటి
కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	44-00
వంగ	24-00
బెండ	20-00
మిర్చి	22-00
కాకర	16-00
బీర	14-00
క్యాబేజి	18-00
క్యారెట్	26-00
దొండ	20-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	21-00
దోస	12-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
చిక్కుడు	36-00
గోరుచిక్కుడు	24-00
చామదుంపలు	28-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	24-00
బీట్‌రూట్	26-00
కీరదోస	18-00
ఫ్రెంచ్‌బీన్స్	72-00
రైస్	32-00
కందిపప్పు	70-00
మినపప్పు	72-00
పెసరపప్పు	74-00
చింతపండు	100-00
ఆయిల్	60-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ : 99854 01668
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	దర్శకుడు
అంబికా స్క్రీన్ 2	అన్ బెల్
అంబికా స్క్రీన్ 3	టాయ్‌లెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	ఆనందోబ్రహ్మ
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	లై
క్రాంతి	ఇదేం దెయ్యం





వాన



జిల్లా ఆస్పత్రిలో వర్షం

ఏలూరు నగరం, మండల గ్రామాల్లో శనివారం రోజంతా వర్షం పడుతూనే ఉంది. ఒక మోస్తరు నుంచి చిరుజల్లులు కురిశాయి. తెల్లవారుజాము నుంచి చిరు జల్లులతో వర్షం ప్రారంభమైంది. ఎడతెరిపిలేని వర్షం కారణంగా సాధారణ జన జీవనానికి అంతరాయం కలిగింది. బయటకు వచ్చే పరిస్థితి లేక పోవడంతో చిరు వ్యాపారాలు మందగించాయి. మరోపక్క వ్యాపారాల కొనుగోళ్లు తగ్గాయి.

జిల్లా కేంద్ర ఆస్పత్రి ఆర్ఎంవో రూములో స్లాబ్ నుంచి నీరు వర్షంలా కారుతోంది. ప్లాస్టిక్ డబ్బాల ఉంచినా గదులు నీటితో నిండిపోతున్నాయి. ఇసుకతో అడ్డుకట్ట వేయాల్సిన పరిస్థితి. మెడికల్ వార్డు వద్ద ఇదే పరిస్థితి. అత్యవసర విభాగంవైపు రెండు భవనాల జాయింట్ల వద్ద నీరు రావడంతో గదులు నీటితో తడుస్తున్నాయి.

ఏలూరు రూరల్ / క్రైం





క్షయనివారణ కేంద్రం వద్ద నిలిచిన నీరు



హోరు వానలో పాఠశాల విద్యార్థినుల ఇబ్బందులు



జిల్లా ప్రభుత్వాసుపత్రి పార్కింగ్‌లో నిలిచిన నీరు

విద్యార్థులకు కెరియర్ గైడెన్స్

ఏలూరు అర్బన్: అశోక్‌నగర్ పీడీబీటీ జూనియర్ కళాశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కెరియర్ గైడెన్స్ ప్రోగ్రామ్ జరిగింది. పోటీ పరీక్షల శిక్షణ నిపుణుడు జాలాది రమేష్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ తర్వాత అర్హతగల ఉద్యోగాలైన పోలీసు, రైల్వే, బ్యాంకింగ్, యూపిఎస్‌సి, ఏపిపిఎస్‌సి పరీక్షలు, అవకాశాలు, పోటీ పరీక్షల నమూనా, సిలబస్‌ల గురించి వివరించారు. క్లబ్ అధ్యక్షుడు కొండ రవి మాట్లాడుతూ అభిరుచి, ఆసక్తిని బట్టి లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. పీఎన్‌వి ప్రసాదరావు, క్లబ్ జిల్లా చైర్మన్ ఎం.శివనాగపోతురాజు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె.రత్నంరాజు, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సెయింట్ థెరిస్సాలో వర్కుషాప్

ఏలూరు అర్బన్: అంతర్జాతీయంగా సాంకేతిక క్షేత్రాలలో కంప్యూటర్ సైన్సు, గణితంలలో ఆధునిక మార్పులపై సెయింట్‌థెరిస్సా మహిళా కళాశాల వర్కుషాప్ (ఐసిఆర్‌ఏటిఎఫ్‌సిఎం-2017) నిర్వహించనున్నారు. గణితం, కంప్యూటర్ సైన్సు విభాగాల ఆధ్వర్యంలో ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ తెలిపారు. ఇథియోపియాలోని బులేహోరా యూనివర్సిటీ ప్రొఫెసర్ జె.శరవణన్, పాండిచ్చేరి స్పెక్ట్రం సొల్యూషన్స్ ఎండి రౌషన్‌కుమార్, తదితరులు హాజరవుతారని వివరించారు. మ్యాథ్స్, కంప్యూటర్ విభాగాల్లో ఆధునిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందజేయాలన్న దృక్పథంతోనే ఈ వర్కుషాపు నిర్వహిస్తున్నామన్నారు.

దివ్యాంగులకు ఉచిత శిక్షణ

ఏలూరు టూ టౌన్: దివ్యాంగులకు ఉపాధితో కూడిన శిక్షణను ఇస్తున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ వై.సాయిశ్రీకాంత్ తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం పలు శిక్షణ కోర్సులకు అభ్యర్థులను ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులకు రాజమహేంద్రవరం, విజయవాడలోని ట్రైనింగ్ రిసోర్స్ సెంటర్‌లో రెండు నెలలపాటు ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. యూత్ ఫర్ జాబ్స్ ఫౌండేషన్ ద్వారా ఈ అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. కంప్యూటర్ కోర్సులు, కమ్యూనికేషన్స్, హాస్పిటాలిటి, బ్యూటీషియన్ తదితర కోర్సులకు అభ్యర్థులను ఎంపిక చేశారు. అంధులకు కూడా కంప్యూటర్ కాంపిటేషన్‌లో మూడు నెలలపాటు శిక్షణ ఇస్తామన్నారు.

పుర సేవలకు ప్రత్యేక విధానం

ఇఆర్‌పి సిస్టం ద్వారా పారదర్శక పాలన : కమిషనర్ సాయిశ్రీకాంత్




ఈ-గవర్నమెంట్ టీమ్‌తో సమావేశమైన కమిషనర్

ఏలూరు ఫైర్‌స్టేషన్: ఎంటర్‌ప్రైజ్ రీసోర్స్ ప్లానింగ్(ఇఆర్‌పి) సిస్టం ద్వారా పుర ప్రజలకు పారదర్శక పాలన అందిస్తున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ వై.సాయిశ్రీకాంత్ తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రభుత్వం నియమించిన ఈ-గవర్నమెంట్ టీమ్ ఇఆర్‌పి సిస్టం అమలుపై సర్వే నిర్వహించారు. సంస్థ కార్యాలయంలో రెవెన్యూసెక్షన్, పురసేవా కేంద్రం, ప్రజారోగ్య విభాగం, అకౌంట్స్ విభాగం, ఇంజనీరింగ్ విభాగాల్లో పనితీరును పరిశీలించారు. కమిషనర్ సాయిశ్రీకాంత్ మాట్లాడుతూ ఇఆర్‌పి సిస్టం వచ్చిన తరువాత పన్నులలో పారదర్శకత పెరిగిందన్నారు. ఉద్యోగులు కూడా తప్పులు జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారన్నారు. ఈ విధానం వలన అవినీతి జరగడానికి ఆస్కారం ఉండదన్నారు. ఇఆర్‌పి సిస్టంలో ఉన్న లోటుపాట్లను ఈ-గవర్నమెంట్ టీమ్‌కు వివరించారు. అవసరమైన సలహాలు స్వీకరించారు. టీమ్ సభ్యులు కూడా సిబ్బంది అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.

విద్యార్థులను తీర్చిదిద్దండి

ఏలూరు రూరల్: విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని ఎంపీపీ మోరు హైమావతి ఇన్‌చార్జి ఎంఈవో బుధవ్యాస్‌ను కోరారు. ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన బుధవ్యాస్ శనివారం ఎంపీపీ హైమావతిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంచి ఫలితాలు సాధించాలన్నారు.

మినీ లోకం



సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	28	23
భీమవరం	29	24
తణుకు	29	24
తాడేపల్లిగూడెం	29	24
నరసాపురం	29	25
పాలకొల్లు	29	24
నిడదవోలు	29	24
కొవ్వూరు	30	24
జంగారెడ్డిగూడెం	29	25

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)	
టీటీడీ సదనం	10
రాణి చిన్నయమ్మారావు సదనం	24
మావుళేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	5
ఆండాళ్ సదనం	3
పద్మావతి సదనం	3
ధర్మ అప్పారాయ సదనం	105
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు	
ఫారం ధర	88.00
లైవ్ రిటైల్	103.00
విత్ స్కిన్	144.00
స్కిన్ లెస్	170.00
గుడ్డు ధర ఒక్కొంటికి	రూ. 3.59

బంగారం, వెండి ధరలు (నరసాపురం)	
24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 29,860
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 27,470
వెండి (కేజీ)	: 40,420

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

రొయ్యల పరిశ్రమకు సీలు తొలగింపు

కంపెనీలో భద్రత పనులు చేపట్టేందుకేనంటూ స్పష్టం చేసిన అధికారులు

మొగల్తూరు : మొగల్తూరులోని ఆనంద రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్‌కు వేసిన సీలును తొలగించారు. ఈ ఏడాది మార్చి 30వ తేదీన కంపెనీ ప్రాసెసింగ్ యూనిట్‌లోని వ్యర్థాల ట్యాంకులో దిగిన ఐదుగురు కార్మికులు విషవాయుల కారణంగా మృతి చెందిన సంఘటన విధితమే. ఈ సంఘటనపై ఆందోళన చేసిన బాధితులు యూనిట్ కిటికీ అద్దాలు ధ్వంసం చేశారు. ఇదే సమయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున నష్టపరిహారం అందించారు. ఆనాటి ఆందోళనలు దృష్టిలో పెట్టుకుని మెజిస్టీరియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఫోరొనిక్స్ ల్యాబ్ నుంచి విషవాయుల కారణంగా మృతి చెందారని నివేదిక రావడంతో ప్లాంట్‌ను సీజ్ చేశారు. మెజిస్టీరియల్ విచారణను ఆరు మాసాల లోపు పూర్తి చేయాల్సి ఉంది. విచారణలో భాగంగా పరిశ్రమల శాఖ, కార్మికశాఖాధికారులు ప్లాంట్‌ను పలు దఫాలుగా పరిశీలన చేసి పలు సూచనలు చేసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్లాంట్‌లో భద్రతా చర్యలు చేపట్టేందకు అవసరమైన పనులు చేసుకునేందుకు సీలు తొలగించారు. తహసీల్దార్ శ్రీపాదహరినాథ్ మాట్లాడుతూ కంపెనీలో పనులు చేసుకునేందుకు మాత్రమే సీలు తొలగించామని, రొయ్యల ప్రాసెసింగ్ మాత్రం మెజిస్టీరియల్ నివేదిక వచ్చిన తరువాత చేయాల్సి ఉందని తెలిపారు.



ఆనంద రొయ్యల పరిశ్రమ

జగన్నాథస్వామి ఆలయంలో మూడోరోజు పవిత్రోత్సవాలు



హోమాలు నిర్వహిస్తున్న అర్చకులు

ద్వారకాతిరుమల : వేంకటేశ్వరస్వామి వారి ఉపాలయమైన లక్ష్మీపురం గ్రామంలోని శ్రీజగన్నాథస్వామి ఆలయంలో శ్రీవారి పవిత్రోత్సవాలు పురస్కరించుకుని మూడో రోజు శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అగ్నిప్రతిష్టాపన, కలశస్థాపన, పవిత్రాదివాసం, శాంతిహోమం, తదితర కార్యక్రమాలను వేదపండితులు, ఆలయ అర్చకులు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు దంపతులు పాల్గొన్నారు.

జడ్పీ టీచర్లకూ అర్ధజీతపు సెలవు

ఏలూరుఅర్బన్ : స్థానిక సంస్థలైన జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్ యాజమాన్యాల్లోని పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు కూడా అర్ధజీతపు సెలవు (హెచ్‌పీఎల్)ను వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పీఆర్‌టీయూ రాష్ట్రసహ అధ్యక్షుడు పి.ఆంజనేయులు తెలిపారు. ఇప్పటివరకు హెచ్‌పీఎల్ సౌకర్యం గవర్నమెంట్ మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో పనిచేసే టీచర్లకు మాత్రమే వర్తిస్తోందన్నారు.

ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు కమిటీ :

రాష్ట్రపతి ఉత్తర్వులు ద్వారా సాధించుకున్న ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు కోసం కమిటీని ఏర్పాటు చేస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి ఆర్‌సీ నెంబరు 745 ఉత్తర్వులను జారీ చేశారని ఆంజనేయులు వివరించారు. ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేశారని వివరించారు. విజయదశమి లోపు ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, జూనియర్ లెక్చరర్లు, డైట్ లెక్చరర్లుగా స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించే విధంగా ఈ కమిటీ కృషి చేస్తుందన్నారు.

నేడు జాతీయస్థాయి

ఏకపాత్రాభినయ పోటీలు

తాడేపల్లిగూడెం టౌన్ : తాడేపల్లిగూడెం కళాపరిషత్ ఆధ్వర్యంలో ఐదో జాతీయస్థాయి ఏకపాత్రాభినయ పోటీలు స్థానిక బీవీఆర్ కళాకేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి ప్రారంభం అవుతాయని పరిషత్ నిర్వాహకుడు కోపల్లె శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం 2.35 గంటలకు కళాపరిషత్ వేదికను కళాకుంద్ర వ్యవస్థాపకుడు బుద్దాల వెంకటరామారావు ప్రారంభిస్తారన్నారు. అనంతరం మూడు గంటల నుంచి 18 ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇందులో ప్రధానంగా శ్రీకృష్ణ, అర్జున, దుర్యోధన, కార్యవర్థి, ధృతరాష్ట్ర, విభీషణ, విశ్వామిత్ర, దశరథ, రతీదేవి, అశ్వద్థామ, హరిశ్చంద్ర, లంకేశ్వర తదితర పాత్రలను ప్రముఖ రంగస్థల నటులు మానేపల్లి సత్యనారాయణ, అంజిరెడ్డి, రంగారావు, నాగేంద్రప్రసాద్, త్రినాథరాజు, లలితకుమారి, తదితర కళాకారులు పోషిస్తారని తెలిపారు. అనంతరం సభాకార్యక్రమం ఉంటుందని కళాభిమానులు అదిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మద్యం షాపు ఏర్పాటును అడ్డుకున్న మహిళలు

బాటిల్స్ ధ్వంసం

నరసాపురం : నరసాపురం పట్టణంలోని 26వ వార్డులో శనివారం రాత్రి మద్యం షాపు ఏర్పాటును మహిళలు అడ్డుకున్నారు. లారీపై తెచ్చిన సరుకును ధ్వంసం చేశారు. దీంతో సరుకును తీసుకువచ్చిన వ్యాన్ డ్రైవర్ లారీతో పరారయ్యాడు. గత కొంతకాలంలో ఇక్కడ షాపు ఏర్పాటుకు లైసెన్స్ దారుడు ప్రయత్నిస్తుండగా దానిని స్థానికులు అడ్డుకుంటూ వచ్చారు. నివాసాల మధ్య షాపు ఏర్పాటుకు అనుమతి ఇవ్వొందంటూ సబ్‌కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీకి, ఎమ్మెల్యే మాధవనాయుడుకి విన్నవించారు. అయితే లైసెన్స్‌దారుడు మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా ఫ్రిజ్‌లు, మద్యం సీసాలను తీసుకుని షాపు వద్దకు చేరుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోలీసులు రంగప్రవేశంతో బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు స్థానికులు ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకుని షాపు ఏర్పాటును అనుమతించవద్దంటూ కోరారు.



మహిళలు ధ్వంసం చేసిన బాటిల్స్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు కొంత వరకు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు ఒక కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి వుంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యాక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

లారీని తప్పించబోయి..

* పెన్నాడ వద్ద మోపెడ్‌ను ఢీ కొన్న లారీ
* అల్లుడి మృతి...మామకు గాయాలు



ప్రమాదస్థలి నాగసత్యబాబు మృతదేహం

పాలకోడేరు : లారీని తప్పించి ముందుకు వెళ్లే ప్రయత్నంలో అదేలారీ మోపెడ్‌పై వెళ్తున్న అతని పాలిట మృత్యువైంది. ఈ ప్రమాదంలో అల్లుడు మృతి చెందగా అతని మామ గాయపడ్డాడు. శనివారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాద వివరాలు ఇలా ఉన్నాయి. శృంగవృక్షం గ్రామానికి చెందిన మేకా నాగసత్యబాబు (30) విస్సాకోడేరులోని మామ అయిన తొంటా రామారావు ఇంటికి వచ్చి రామారావును మోపెడ్‌పై వెనుక ఎక్కించుకుని శృంగవృక్షం తీసుకువెళుతున్నాడు. పెన్నాడ వద్ద ముందు వెళ్తున్న లారీని తప్పించబోయాడు. అదే సమయంలో పాలకొల్లు వైపు నుంచి భీమవరం వైపు ఎదురుగా బస్సు రావడంతో కంగారులో మోపెడ్ అదుపు తప్పింది. దీంతో వెనుక వస్తున్న పాలకొల్లు వైపు వెళుతున్న లారీ మోపెడ్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో నాగసత్యబాబు మృతి చెందగా రామారావుకు స్వల్ప గాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు. వీరిని ఢీకొట్టిన లారీ మాత్రం ఆగకుండా పాలకొల్లు వైపు వెళ్ళిపోయింది. స్థానికులు లారీని పట్టుకునేందుకు వెంబడించిన దొరకలేదు. పాలకోడేరు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెం-తణుకు రోడ్డులోని బ్రాందీషాపు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. నోటి నుంచి రక్తం రావడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బ్రాందీ షాపులో ఫుల్‌గా మద్యం తాగి మృతి చెంది ఉంటాడని స్థానికులు భావిస్తున్నారు. మృతుడి వయస్సు 35 సంవత్సరాలు ఉంటాయని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీహెచ్ ఆంజనేయులు తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

పాలకోడేరు : మోగల్లులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకుని రూ.24,100ను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. మోగల్లు శివారులో కొన్ని రోజులుగా పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో పేకాట స్థావరంపై నిఘా పెట్టి శనివారం దాడి చేశారు. ఈ సమయంలో పేకాట ఆడుతున్న ఆరుగురితో పాటు నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

ఇద్దరిపై దాడి : కేసు నమోదు

ఏలూరుక్రైం : టిఫిన్ లేదని చెప్పిన ఇద్దరు వ్యక్తులపై ఐదుగురు దాడి చేయడంతో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏలూరు వన్‌టౌన్‌లో కేసు నమోదైంది. ఏలూరు వంగాయగూడెం ప్రాంతం గాంధీనగర్‌కు చెందిన మరుపల్లి మధు, మణికంఠ ఇద్దరు స్నేహితులు. వీరిద్దరూ కలిసి ఏలూరు పాతబస్టాండ్ వద్ద రాత్రివేళ టిఫిన్లు బండ్లపై విక్రయిస్తుంటారు. శుక్రవారం అర్ధరాత్రి టిఫిన్లు విక్రయించిన అనంతరం ఇంటికి వెళ్తుండగా మార్గంమధ్యలో ఐదుగురు వ్యక్తులు దారికాచి తమకు టిఫిన్ కావాలని అడిగారు. అయిపోయిందని చెప్పడంతో ఐదుగురు కలిసి వారిద్దరిని కొట్టి గాయపరిచారు. దాడి చేసిన వారిలో వెంకీ అలియాస్ పులుసు, మరో నలుగురిని గుర్తించి ఏలూరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నగర సీఐ ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఎస్‌ఐ కె.రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆన్‌లైన్‌లో మోసగించిన వ్యక్తిపై కేసు

కొవ్వూరు: ఆన్‌లైన్‌లో మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు సీఐ పి. ప్రసాదరావు తెలిపారు. ఈ నెల 15వ తేదీన సాయంత్రం 6 గంటల సమయంలో కొవ్వూరు పట్టణానికి చెందిన చామర్తి సుబ్బారావు అనే వ్యక్తి నుంచి గుర్తు తెలియని వ్యక్తి ఆన్‌లైన్‌లో బ్యాంక్ మేనేజర్ అని చెప్పి ఏటీఎం నెంబర్ రెన్యువల్ చేయాలని మాయ మాటలు చెప్పి కార్డు నెంబర్ అడిగి తెలుసుకున్నాడు. ఐదు నిముషాల్లోనే సుబ్బారావు ఖాతా నుంచి రూ. 50 వేలు నగదు మరొక ఖాతాకు బదిలీ చేశారు. దీనిని గమనించిన సుబ్బారావు ఆన్‌లైన్‌లో మోసపోయానని కొవ్వూరు పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ప్రసాదరావు తెలిపారు.



విజయభవాని తల్లిదండ్రులను విచారిస్తున్న రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి

క్షేమంగా తిరిగి వచ్చేలా చూస్తాం..

విజయభవాని అదృశ్యంపై సుమోటో కేసు

రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి

ఆచంటలో తల్లిదండ్రులు, గ్రామస్థుల విచారణ

ఆచంట : ఆచంట శివారు కిందిపోరకు చెందిన వేంద్ర విజయభవాని (17) అదృశ్యంపై శనివారం 'ఆంధ్రజ్యోతి'లో '42 రోజులైనా ఆచూకీ లేదు..' శీర్షికన ప్రచురితమైన కథనంపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నన్నపనేని రాజకుమారి ఆదేశాల మేరకు సుమోటో కేసుగా స్వీకరించినట్టు రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం ఆచంట వచ్చిన రాజ్యలక్ష్మి మైనర్ బాలిక తల్లిదండ్రులు శ్రీనివాస్, శ్రీదేవిలతో పాటు గ్రామస్థులను విచారించారు. పూర్తి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఎస్‌ఐ ఏజీఎస్ మూర్తిని కూడా కేసు విషయంపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడతామని, రాష్ట్ర స్థాయిలో కూడా చర్చించి విజయభవాని ఎక్కడున్నా క్షేమంగా తిరిగి వచ్చేలా చూస్తామని తల్లిదండ్రులకు రాజ్యలక్ష్మి ధైర్యం చెప్పారు. ఆమెతో పాటు సీడీపీవో సీహెచ్ సత్యకళ్యాణి, సూపర్‌వైజరు మంగతాయారు, జిల్లా తెలుగు మహిళా సభ్యురాలు చిలుకూరి సత్యవతి, వైట్ల ఉషారాణి ఉన్నారు.

అమ్మపాలెంలో గంజాయి స్వాధీనం

ఏలూరుక్రైం : పెదవేగి మండలం అమ్మపాలెంలో గంజాయి విక్రయాలు సాగుతున్నట్టు సమాచారం అందడంతో ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ వై.బి.భాస్కరరావు ఆదేశాలతో శనివారం సాయంత్రం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన వీరంకి సత్యనారాయణ అనే పాత గంజాయి నేరస్తుడు ఎక్సైజ్ పోలీసులను చూసి పారిపోయాడు. దీంతో అతని ఇంటిని మధ్యవర్తుల సమక్షంలో సోదాలు చేయగా ఐదు కేజీల గంజాయి దొరికింది. గంజాయిని స్వాధీనం చేసుకున్నాడు. నిందితుడైన వీరంకి సత్యనారాయణ కోసం గాలింపు చేపట్టారు. ఇతను గతంలో కూడా గంజాయి తీసుకువచ్చి కాలేజీ విద్యార్థులకు విక్రయిస్తుండగా రెండు పర్యాయాలు పట్టుపడ్డాడు. ఏకంగా హైదరాబాదునకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇక్కడి నుంచే సరఫరా చేస్తున్నాడని గతంలో గుర్తించి అరెస్టు చేశారు. మళ్ళీ యథావిధిగా సత్యనారాయణ గంజాయిని విద్యార్థులకు విక్రయిస్తున్నాడని సమాచారం ఉండడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు జి.ధనరాజ్, సి.హెచ్.అజయ్‌కుమార్ సింగ్, ఏలూరు ఎక్సైజ్ శాఖ సీఐ కె.ఎస్.వి.కళ్యాణచక్రవర్తి, వారి సిబ్బంది శనివారం సాయంత్రం దాడి చేశారు.



ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్న గంజాయి

బెల్టు షాపుల నిర్మూలనపై ఎక్సైజ్ అవగాహన ర్యాలీ

జిల్లాలో దాడులు..మూడు కేసులు నమోదు



వెస్ట్ యడవల్లిలో బెల్టు షాపుల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖాధికారులు

ఏలూరుక్రైం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బెల్టు షాపుల నిర్మూలన కార్యక్రమానికి ప్రజల సహకారం కోసం ఎక్సైజ్‌శాఖ అధికారులు అవగాహన ర్యాలీలను నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ వై.బి.భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎక్సైజ్‌శాఖ అధికారులు తమ పరిధిలోని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు చేపట్టారు. బెల్టు షాపులకు ఎవరికీ అనుమతిలేదని, లైసెన్స్ కలిగిన బ్రాందీ షాపులో మాత్రమే మద్యం విక్రయించాలని, ఎవరైనా ఇతర ప్రాంతాల్లో మద్యం విక్రయిస్తే చట్టప్రకారం నేరమని, ఇలాంటి వారి సమాచారం తమకు అందించాలంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. శనివారం లింగపాలెం మండలం వెస్ట్ యడవల్లిలో అధికారులు ప్రజలతో కలిసి బెల్టు షాపుల నిర్మూలన కోసం ర్యాలీ నిర్వహించారు. జిల్లాలో కూడా ఈ ర్యాలీలు కొనసాగాయి. బెల్టు షాపులను నిర్మూలించడానికి ఇప్పటికే మండల స్థాయిలో కమిటీలను ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీలు కూడా సమాచారం సేకరించడానికి ఏర్పాటు చేశారు. శనివారం అందుకున్న సమాచారంతో ఏలూరు రూరల్ మండలం జాలిపూడిలో కొల్లు విజయ్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా అతనిని అరెస్టు చేసి 74 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సమయపాలన పాటించని రెండు షాపులపై కేసులు నమోదు చేశారు.

తక్కువ ధరకే ఖరీదైన ఫోన్లంటూ మోసం

* ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లలో ప్రకటనలు
* బ్యాంకు ఖాతాలో నగదు జమ కాగానే ఫోన్ స్విచ్ఛాఫ్
* సుమారు 20 మందికి కుచ్చుటోపీ
* నిందితుడి అరెస్టు.. రెండు ఫోన్ల స్వాధీనం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ఖరీదైన ఫోన్ తక్కువ ధరకేనని ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లలో పోస్ట్ చేస్తాడు. వాస్తవ ధర కంటే 50 శాతం డిస్కౌంటని ఆఫర్ ఇస్తాడు. ఆ ప్రకటన చూసి ఫోన్ చేశారో అంతే సంగతులు.. అద్భుతమైన ఫీచర్లున్న ఫోన్ తన వద్ద ఉందని, నగదు బ్యాంక్ ఖాతాలో జమచేస్తే కొరియర్‌లో ఫోన్‌ను ఇంటికి పంపిస్తానని మాయమాటలు చెబుతాడు. డబ్బు ఖాతాలో జమయిన తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేస్తాడు. ఇలా నగరంలో 20 మందికి పైగా కుచ్చుటోపీ పెట్టిన కేటుగాడి ఆటకట్టించారు హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు. ఈ కేసులో ప్రైవేట్ ఉద్యోగి ఎస్. సత్యకిషోర్‌ను శనివారం అరెస్టు చేశారు. అతడి నుంచి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సీసీఎస్ డీసీపీ అవినాశ్ మహంతి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదర్శనగర్, ఎమ్మెల్యే క్వార్టర్స్ నివాసి కె. నరేందర్ డ్రైవర్. తక్కువ ధరకు అన్ని ఫీచర్లు ఉన్నది కావాలని... సెకండ్‌హ్యాండ్ వాటి కోసం ఈ-కామర్స్ వెబ్‌సైట్లను ఆశ్రయించాడు. జూలై చివరి వారంలో 'లీఈకో లీ 2' రూ.6,500 లకే అనే ప్రకటన చూశాడు. వెంటనే అందులో ఉన్న వ్యక్తితో చాటింగ్ చేసి తన మొబైల్ నంబర్‌ను పేర్కొన్నాడు. నిందితుడు ఒక బ్యాంక్ ఖాతా నెంబర్ చెప్పాడు. అందులో నగదు జమ చేస్తే ఫోన్‌ను పార్శిల్‌లో పంపిస్తానని.. ఒకరోజులో మీ ఇంటికి వస్తుందని హామీ ఇచ్చాడు. నిజమేనని నమ్మిన బాధితుడు ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా రూ. 6,500లను జూలై 27న నిందితుడు చెప్పిన ఖాతాలో జమ చేశాడు. ఆ తర్వాత సత్యకిశోర్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. మోసపోయానని గుర్తించిన బాధితుడు నరేందర్ నగర సీసీఎస్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



నిందితుడు సత్యకిశోర్

"సత్య కిషోర్‌ది స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు. ప్రస్తుతం పటాన్‌చెరులో ఉంటూ నగరంలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడి.. ఈజీ మనీ కోసం ఈ దందా చేస్తున్నాడు. ప్రాథమిక విచారణలో 20 మందిని మోసం చేసినట్టు తేలింది. సెకండ్ హ్యాండ్ ఫోన్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్నవారే లక్ష్యంగా మోసాలకు తెగబడుతున్నాడు. వాస్తవ ధర కంటే 50 శాతం తక్కువ రేటుకే ఫోన్ అమ్ముతానంటూ ఆశ చూపుతాడు. నగదును ఖాతాలో జమ చేయగానే ఫోన్ స్విచ్ఛాఫ్ చేస్తున్నాడు. తక్కువ మొత్తం కావడంతో బాధితులు ఫిర్యాదు చేయడం లేదు" అని డీసీపీ అవినాశ్ మహంతి తెలిపారు. కేసును ఛేదించిన ఇన్‌స్పెక్టర్ శంకర్ రాజు, ఎస్‌ఐలు లచ్చిరెడ్డి, రమేశ్, హెడ్ కానిస్టేబుల్ తరుణ్‌ను అభినందించారు.

బస్సు డ్రైవరుకు ఫిట్స్

బస్సును నిలిపివేసిన డ్రైవర్

ప్రయాణికులు సురక్షితం

లింగపాలెం : బస్సు డ్రైవరుకు ఫిట్స్ రావడంతో ముందుగానే గమనించి బస్సును రోడ్డు పక్కనే ఆపడంతో పెద్దప్రమాదం నుంచి సుమారు 50 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడిన సంఘటన మఠంగూడెంలో శనివారం చోటుచేసుకుంది. ప్రయాణికులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం తెలంగాణ రాష్ట్రం సత్తుపల్లి డిపోకు చెందిన 9666 నంబరు గల హైర్ బస్సు సత్తుపల్లి నుంచి వయా సీతానగరం మీదుగా ఏలూరు వెళ్తోంది. బస్సు లింగపాలెం మండలం మఠంగూడెం వద్దకు వచ్చేసరికి బస్సు డ్రైవరుకు ఫిట్స్ రావడంతో ప్రమాదాన్ని ఊహించి బస్సును రోడ్డు పక్కనే నిలిపివేశాడు. ఇది గమనించిన కండక్టర్, ప్రయాణికులు ఆందోళనకు గురై వెంటనే 108కు సమాచారం అందించడంతో డ్రైవరుని ఏలూరు ఆసుపత్రికి తరలించారు.

● శనగపిండిలో కల్తీ.. ● అల్సర్‌కు ఇదే కారణం
● మార్కెట్లో 80 శాతం బఠాణీ పిండే
● యథేచ్ఛగా విక్రయాలు



తింటే అరగదు..!



బఠాణీపప్పు, కెమికల్స్‌తో తయారైన విషపూరితమైన శనగపిండి

సాయంత్రం వేళల్లో తోపుడు బండిపై వేడివేడిగా వేసే మిరపకాయ బజ్జీ చూస్తే నోరూరుతుందా... వెంటనే తినేయాలనిపిస్తుందా.. అయితే ఒక్కసారి ఆగండి..!! ఆ బజ్జీ తింటే ఆరోగ్యమేనా..!! కానేకాదు.. ఎందుకంటే అది అసలు శనగపిండో.. మరేపిండో మనకేం తెలుసు.. శనగపిండితో కాకుండా.. మరేపిండితో బజ్జీలేస్తారా రంటారా.. దానికి మార్గం ఉంది.. అదే మార్కెట్లో ప్రస్తుతం నోరూరిస్తోంది.. చాలా మందికి అల్సర్ తెచ్చే ప్రమాదానికి కారణమవుతోంది. అయినా అధికారులు అటు వైపు కన్నెత్తి చూస్తున్నారా అంటే అదీ లేదు.. నేడు నిఖార్సయిన శనగపిండితో బజ్జీలు ఎక్కడ వేస్తున్నారు చెప్పండి.. ఎక్కడైనా కల్తీయే.. తింటే.. అరగదు.. తినక పోతే నోరూరడం మానదు.. అధికారులు ఇకనైనా.. ఆ కల్తీ సంగతి తేల్చండి... ప్రజల ఆరోగ్యం కాపాడండి..

నిడదవోలు : అల్పాహారాల్లో శనగపిండికి ప్రత్యేక స్థానం ఉంది. సౌందర్య సాధనాల్లో మహిళలు శనగ పిండిని ఉపయోగిస్తుంటారు.. చిన్న పిల్లలకు నలుగు పెట్టడానికి సైతం శెనగపిండే వాడతారు.. అంతలా మనందరి జీవితాలను పెనవేసుకుపోయింది. ఇప్పుడు శనగపిండిని ఉపయోగించి తయారు చేసిన ఆహార పదార్థాల వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.. మహిళలు, చిన్నారులకు ఈ శనగపిండి వల్ల సౌందర్య పోషణ పక్కన పెడితే శరీరానికి ఎలర్జీలు పెరగడానికి కారణమవుతుంది. దీనికి కారణం మనం వాడుతున్నది కల్తీ శనగపిండి కావడమే. జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణా ల్లోను 80శాతం కిరాణషాపుల్లో దొరికేది కల్తీ శనగపిండే ఒక్క ఇరవై శాతం మాత్రమే నాణ్యమైన పిండి విక్రయాలు సాగిస్తున్నారు. ముఖ్యంగా జిల్లాలోని వందల సంఖ్యలో ఉన్న బజ్జీల బళ్లల్లో ఒక్కో బండి యజమాని రోజుకు మూడు కేజీల కల్తీ శెనగపిండి వినియోగిస్తున్నాడు. కల్తీపిండి వినియోగం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.. ఇది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

● నాణ్యమైన శనగపిండి

శనగపప్పు కేజి రూ.80 ఉంది. ఈ పప్పును మిల్లు ఆడించేందుకు కేజీకి రూ.5 ఖర్చు అవుతుంది. తరుగు వంద గ్రాములు ఉంటుంది. ఇక్కడికే నాణ్యమైన శెనగపిండికి రూ.93 వెచ్చించాల్సి ఉంది. ఇలా మిల్లు ఆడించిన పిండిపై రూ.7 లాభం వేసుకుని రూ.100కు విక్రయించాలి.

● కల్తీ శనగపిండిని చూద్దాం..

బఠాణిపప్పు, వరిపిండి, కెమికల్స్‌ను ఉపయోగించి తయారు చేస్తున్న కల్తీ శనగపిండిని బహిరంగ మార్కెట్‌లో కేజీ రూ.50 నుంచి రూ.60 మధ్య యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఈ శనగపిండి వల్ల గ్యాస్ జబ్బులు పెరిగిపోయి ఒక్కోసారి హార్ట్ ఎటాక్‌లకు దారితీస్తున్నాయి. దీనితో పాటు కెమికల్స్‌ను వాడడం వల్ల శరీరంలోని అనేక అవయవాలపై ప్రభావం పడి క్యాన్సర్ వంటి వ్యాధులకు కారణభూతమవుతున్నాయి.


● తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం

జిల్లాలోని కొందరు కిరాణ వర్తకులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించేందుకు కల్తీ వస్తువులకు పెద్దపీట వేస్తున్నారు. ముఖ్యంగా కొందరు కిరాణ షాపుల్లో ఊరుపేరు లేని ప్యాకింగ్‌లతో మనం నిత్యం ఉపయోగించే టీ పొడి నుంచి శనగపిండి వంటి ఆహార పదార్థాల వరకు కల్తీ వస్తువుల విక్రయాలకు పెద్దపీట వేస్తున్నారు. అలాంటి కిరాణ షాపులపై కల్తీ ఆహార పదార్థాల నిరోధక శాఖ అధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టకపోతే భవిష్యత్‌లో సర్వం కల్తీమయమయ్యే అవకాశం ఉంది.



కల్తీ శనగ పిండి

దోమలపై దండయాత్ర.. ఇదీ గతేడాది సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపు.. అధికారులు ఈ పిలుపును అందుకున్నారు.. ఊరూ వాడా ర్యాలీ చేశారు.. ఉత్సాహంగా దోమలను తిరగన్విమంటూ ప్రతినబూనారు..మరి దోమలపై దండయాత్ర చేస్తున్నారా అంటే.. ఎక్కడా..!! జిల్లాలో ఎక్కడ చూసినా ఆ జాడే లేదు.. ఏదో ప్రభుత్వం మందులు సరఫరా చేస్తోంది.. వాటిని వినియోగిస్తున్నారు అంతే.. మరి ప్రజలేం చేస్తున్నారు.. అవకాశం ఉన్నవాళ్లు నెలవారీ బడ్జెట్ రూ. వెయ్యి నుంచి రూ. 2 వేలు కేటాయిస్తుంటే.. అవకాశంలేని దోమలకు ఒళ్లప్పగించి అటూ ఇటూ కొట్టుకుంటూ.. ఇదేం కర్మరా బాబూ అంటూ తిట్టుకుంటూ నిద్దరోతున్నారు. మరి నాయకులేం చేస్తున్నారంటే.. ప్రతీ ఏడాది నిధులు కేటాయిస్తున్నారు.. తూతూ మంత్రం గా ఖర్చుపెట్టి వదిలేస్తున్నారు... దీంతో ఏ పల్లెలో చూసినా.. పట్టణంలో చూసినా దోమలపై దండయాత్ర కాదు.. దోమల దండయాత్రగా మారింది.. నేడు దోమల నిర్మూలన దినంలో భాగంగానైనా అధికారులు మారాలి.. దోమలపై దండయాత్ర చేయాలి..




దోమల దండయాత్ర

నేడు ప్రపంచ దోమల నివారణ దినం

ఏలూరు సిటీ : దోమల నిర్మూలన బాధ్యత ఆయా పాలకవర్గాలదే.. ప్రతీ ఏడాది లక్షల్లో నిధులు కేటాయిస్తారు.అయినా దోమల బెడద మాత్రం వదలడం లేదు. ఏడాదికేడాదికి పెరిగి పోతూనే ఉంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో ఏలూరు కార్పొరేషన్ సహ భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, నిడదవోలు, కొవ్వూరు, నరసాపురం, పాలకొల్లు,జంగారెడ్డిగూడెం మునిసిపాలిటీలు ఉన్నాయి.ఆయా మునిసిపా లిటీల స్థాయిని బట్టి నిధులు కేటాయిస్తారు.ఈ ఏడాది అన్ని మునిసిపాలిటీలు నిధులు కేటాయించాయి. అయితే ఖర్చు చూస్తేనే అంతంతమాత్రంగా ఉంది. ఇక జిల్లాలో 48 మండలాల్లో 908 పంచాయతీలున్నాయి. ఆయా పంచాయతీల్లో కూడా పాలకవర్గాలే నిధులు కేటాయిస్తారు. ప్రస్తుత ఏడాది ఎక్కడా కూడా నిధులు ఖర్చు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ప్రతీ ఏడాది వర్షాకాలం వస్తుందంటే ముందుగానే అటు అధికారులు.. ఇటు నాయకులు దోమలపై దండయాత్ర చేసేవారు.అయితే ఈ ఏడాది మాత్రం దోమలే దండయాత్ర చేస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. పట్టణాల్లో కొన్ని కాలనీలకు జనం రావాలంటే జడిసిపోతున్నారు. ఎందుకంటే ఆయా కాలనీల్లో దోమలు ఎక్కువగా ఉంటాయనేది ప్రజల అభిప్రాయం. ఇలా ఎక్కడికక్కడ దోమలకు ప్రజలు భయపడుతూ బతుకుతు న్నారు.ప్రభుత్వం విడుదల చేసే మందులనే అడపాదడపా గ్రామాలు, పట్టణాల్లో పిచి కారీ చేస్తూ చాలనిపిస్తున్నారు. అయితే పాలకవర్గాలు కేటాయించిన నిధులు మాత్రం ఎటూ ఖర్చుకాకుండా అలాగే ఉండిపోతున్నాయి. కేంద్రం స్వచ్ఛ భారత్ అని పిలుపు నిచ్చినా.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం దోమలపై దండయాత్ర అన్నా నూరుశాతం అమలు కావడంలేదు. ఇది ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. అయితే అధికారులు మాత్రం చేపట్టే చర్యలు శూన్యంగా కనిపిస్తున్నాయి.

దోమలను తినివేసే గంబూషియా చేపలు తీసుకువెళ్లలేదు...



ఉంగుటూరు: జిల్లాలో అన్ని పురపాలక సంఘాలు, పంచాయతీలకు ఉచితంగా గంబూషియా చేప విత్తనాలు అందజేస్తామని మత్స్యశాఖ ఏడిఏ జి.రాధాకృష్ణ, బాదం పూడి మత్స్యకేంద్రం అభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వర రావు తెలిపారు. ఆయా పంచాయతీలు గానీ, మునిసిపా లిటీలు గానీ తీర్మానం చేసి గంబూషియా చేపలు కా వాలంటే ఉచితంగా అందజేస్తామని తెలి పారు. ప్రస్తుతం ఇంతవరకు మునిసి పాలిటీలు గానీ, పంచా యతీలు గానీ ఈ గంబూ షియా చేపలు ఎవరూ తీసుకువెళ్ళలేదని ఆయన తెలిపారు. మునిసిపాలిటీ, పంచాయతీ తీర్మానం ఉంటే వారికి ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

బుట్టాయగూడెం: కాటు పడిందా కాటికే.. దోమే కదా అని వదిలేస్తే దండయాత్ర చేస్తాయి. వాటిలో ఏమైనా క్యూలెక్స్ కానీ.. ఆడ ఎనాఫిలిస్ దోమ కుట్టిందా ఇక అంతే సంగతులు.. జిల్లాలో ఇతర ప్రాంతాలతో పోలిస్తే మలేరియా పుట్టినిల్లు ఏజె న్సీగా చెప్పవచ్చు. 365 రోజులు ఇక్కడ మలేరియాతో రోగులు బాధపడుతూనే ఉంటారు. ఎందుకంటే ఒకసారి కుట్టిందా జీవితాంతం వెంటాడుతూనే ఉంటుంది. వైద్యుల సూచనలు ప్రకారం ఒకసారి మలేరియా శరీరంలోకి ప్రవేశించాక పూర్తి గా నివారించడం అసాధ్యమే. అందుకే ప్రభుత్వ ఎక్కడికక్కడ ముందస్తు చర్యలు చేపడుతోంది. దీనిలో భాగంగానే .పశ్చిమ ఏజెన్సీలోని మొత్తం గ్రామాలను మూడు విభాగాలుగా విభజించి జ్వరాలు, మలేరియా నివారణకు చర్యలు తీసు కుంటారు. ఏజెన్సీలోని బుట్టాయగూడెం, పోలవరం, జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు ఐదు గిరిజన మండలాల్లో అధికారులు లెక్కలు ప్రకారం 408 గ్రామాలు ఉన్నాయి. వీటిలో మలేరియా సమస్యాత్మక గ్రామాలు 266, అత్యంత సమస్యాత్మక గ్రామాలు 66 ఉన్నాయి. ఇవన్నీ అటవీ ప్రాంతంలోనే ఉండడం గమనార్హం. సమస్యాత్మక గ్రామాలతో పాటు మలేరియా జ్వరాలు బయటపడిన గ్రామాల్లోను మలేరియా నివారణకు లక్షలాది రూపాయలు విలువైన మలాథియాన్ దోమలమందును సంవత్సరంలో మూడు పర్యాయా లు స్ప్రేయింగ్ చేయిస్తారు.

ఒక్కో రౌండ్‌లో 22 మెట్రిక్ టన్నుల మందును స్ప్రేయింగ్ చేస్తూ దోమల నివారణకు చర్యలు తీసుకుంటారు. ఈ విధంగా మలేరియా నివారణకు ప్రభుత్వం మొత్తంగా కోట్లాది రూపాయలను ఏటా ఖర్చు చేస్తుంది. ఇంతా చేస్తున్నా ఏజెన్సీలో మలేరియా తన ప్రతాపాన్ని చూ పుతూనే ఉంటుంది. కొండవాగులు, గుంటలు, కాల్వల్లో నీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో మలేరియా లార్వా పుట్టుకొస్తుంది. డ్రెయినేజీల్లో అయితే ఎబిట్, బిబిఐ. చల్లడం వీలుకలుగుతుంది తప్ప ఇతర ప్రాంతాల్లో వైద్య, ఆరోగ్య శాఖల వల్ల కాదు. అయినా వారి ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. మలేరియా ను ఆశ్రద్ధ చేస్తే టైఫాయిడ్, దానిని ఆశ్రద్ధ చేస్తే కామెర్లు వచ్చే ప్రమాదాలు పుష్కలంగా ఉన్నాయి.





ఇలా వదిలేస్తే ఎలా సార్...

దోమలు దండయాత్ర చేస్తున్నాయి.. మరి మన అధికారులేం చేస్తున్నారు.. ప్రభుత్వ నిధులు వస్తున్నా.. ఖర్చు చేయడంలో వెనకడుగే.. ఈ నిధులే అందుకు ఉదాహరణ.. ఒక్కో మునిసి పాలిటీకి వచ్చిన నిధులు.. దోమల నివారణకు ఖర్చు చేసిన నిధుల లెక్క చూస్తే మన అధికారు లకు ఎంత శ్రద్ధ ఉందో తెలిసిపోతుంది.

మునిసిపాలిటీ	నిధులు	ఖర్చయినవి
ఏలూరు	12 లక్షలు	90 వేలు
భీమవరం	22 లక్షలు	10 లక్షలు
తాడేపల్లిగూడెం	---	---
పాలకొల్లు	7.25 లక్షలు	4 లక్షలు
తణుకు	8 లక్షలు	1.42 లక్షలు
నరసాపురం	18 లక్షలు	--
కొవ్వూరు	15 లక్షలు	12.5 లక్షలు
నిడదవోలు	60 వేలు	నెలకు రూ. 5 వేలు చొప్పున ఖర్చు చేస్తున్నారు
జంగారెడ్డిగూడెం	--	--

(నిధుల కేటాయింపు లేదు. వైద్య ఆరోగ్యశాఖ నేరు గా మలాథియాన్ పంపిణీ చేస్తోంది)

జిల్లాకు 66 మెట్రిక్ టన్నుల మలాథియాన్

బుట్టాయగూడెం: జిల్లాలో మలేరియాను నివా రించేందుకు ప్రభుత్వం ఈ ఏడాది 66 మెట్రిక్ టన్నుల మలాథి యాన్ (దోమల మం దును) పంపింది. మలేరియాకు పుట్టినిల్లు అయిన ఏజెన్సీలో మాత్రమే ముందు జాగ్రత్త చర్యగా సంవత్సరంలో అన్ని గ్రామాల్లో మూడు పర్యా యాలు స్ప్రేయింగ్ చేస్తారు. ప్రతిసారి 20నుంచి 22 మెట్రిక్ టన్నుల మందును వాడతారు. వర్షాకాలం ప్రారం భానికి ముందే జూన్ లేదా జూలై నెలల్లో స్ప్రేయింగ్‌ను ప్రారంభి స్తారు. ఆగస్టులో రెండో రౌండ్, నవంబరు, డిసెంబరులో మూడో రౌండ్ స్ప్రేయింగ్‌ను పూర్తి చేస్తారు. మలేరియాకు పుట్టినిల్లు అయిన ఏజెన్సీలోనే మూడు సార్లు దోమలమందును స్ప్రే చేస్తారు తప్ప జిల్లాలో ఇతర ప్రాంతాల్లో మలేరియా పాజిటివ్ వస్తేనే ఆ గ్రామంలో మలాథియన్ స్ప్రేం చేస్తారు. పాజిటివ్ రాకపోతే చేయరు. మలాథియాన్ మందుతోపాటు జిల్లాకు ఎబెట్ 900 కేజీలు, బీటీఐ వెయ్యి కేజిలు, ఏసీఎం పౌడర్ రెండు మెట్రిక్ టన్నులు వచ్చినట్లు ఇన్‌చార్జీ డీఎంవో డాక్టరు వంశీలాల్ రా థోడ్ తెలిపారు. డ్రైన్లు, మురుగు గుంటలు, నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమల లార్వా పెరగ కుండా ఉండేందుకు ఎబెట్, బీటీఐ ద్రావణాన్ని నీటిలో కలిపి స్ప్రే చేస్తారు. ప్రతి ఏటా దోమల మం దును స్ప్రే చేయడానికి, ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతా మని, అలాగే ఈ ఏడాది 30 లక్షల రూపాయల ప్రతిపాదనలు పంపి నట్టు తెలిపారు. నిధులు విడుదల కాకపోవ డంతో ఐటీడీఏ నుంచి ఆరు లక్షల రూపాయ లను పీవో నుంచి తీసుకోవడం జరిగింద న్నారు. 15 వేల దోమ తెరలను గిరిజనుల కు పంపిణీ చేసినట్లు తెలిపారు.




బుట్టాయగూడెంలోని క్లష్టర్ ఆసుపత్రి



కోటరామచంద్రపు రంలోని పిఎంఆర్‌సి భవనంలో నడుస్తున్న జిల్లా మలేరియా కార్యాలయం

- రక్తం పీల్చేస్తున్న దోమలు
- పట్టణాలు, పల్లెల్లో దోమల నిర్మూలన నిల్
- రోజురోజుకు పెరుగుతున్న దోమలు
- ప్రజలకు తీరని ఇబ్బంది

ఈ ఏడాది 352 కేసులు నమోదు



సీజనల్ వ్యాధులు, జ్వరాలు, మలేరియా నివారణపై తీసుకుంటున్నాం. గతంతో పోలిస్తే మలేరియా ఆదుపులోనే ఉంది. 2017 జనవరి నుంచి ఆగస్టు 19వ తేదీ వరకు జిల్లాలో 352 మలేరియా కేసులు నమోదయ్యాయి. వీటిలో ఏజెన్సీలో 331, డెల్టాలో 21 కేసులు ఉన్నాయి. గతేడాది అయితే 670 మలేరియా కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీలో గతేడాది ఆగస్టు వరకు 492 కేసులు కాగా ఈ ఏడాది 331 మాత్రమే నమోదయ్యాయి.. ఏజెన్సీలో 14 పీహెచ్‌సీలు, రెండు క్లస్టర్ ఆసుపత్రులు ఉండగా పూర్తిస్థాయిలో వైద్యులు ఉన్నారు. పీహెచ్‌సీలతో పాటు 86 సబ్ సెంటర్ల ద్వారా మలేరియా నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. మలేరియా నివారణకు అవసరమైన మందులు అన్ని ఆసుపత్రుల్లో పుష్కలంగా ఉన్నాయి.

- ఇన్‌చార్జీ డిఎంవో డాక్టరు వంవీలాల్‌రాథోడ్



బుట్టాయగూడెంలో వ్యక్తి చెయ్యిపై వాలి కుడుతున్న దోమలు

ఆసుపత్రిలో ఎలుకల వేట

వర్షంతో కలుగు నుంచి బయటకు వస్తున్న ఎలకలు

ఆపరేషన్ థియేటర్‌లో కూడా ప్రత్యక్షం

ఏలూరు క్రైం: గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో ఎలుకలు చిన్నారిని పీక్కుతిన్న సంఘటన గుర్తుకొ స్తోంది. ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి గుంపులు గుంపులుగా ఎలకలు వస్తున్నాయి. దీనితో ఎలుకలను పట్టడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఆసుపత్రిలో ఎలుకలు, పందికొక్కులు, ఇతర కీట కాలు, సర్పాలు, కప్పలు ప్రవేశించకుండా థర్డ్ పార్టీ కాంట్రాక్ట్ ఇచ్చారు. కొంతకాలం నుంచి ఆసుపత్రి లోపల అన్ని విభాగాల్లో పటిష్ట చర్యలు చేపట్టారు. ఆసు పత్రి ఆవరణలో పిచ్చి మొక్కలు, చెట్లు ఉన్న సమయంలో పాములు, కప్పలు, ఎలుకలు, పందికొ క్కులు తిరిగేవి. ఆసుపత్రి అభి వృద్ధి కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ రాము సూర్యారావు దాతల సహకారంతో ఆసు పత్రి ఆవరణ శుభ్రం చేశారు. ఆవరణ అంతా మట్టిపోసి పండ్ల మొక్కలు, ఇతర మొక్కలు నాటారు. రెండు రోజులుగా జోరుగా వర్షం కురియడంతో కలుగుల్లో ఎలుకలు, పందికొ క్కులు భవనాల వైపు పరుగులు తీస్తున్నాయి. ముందస్తుగా అన్ని వైపులా గమ్ము ప్యాడ్, ఇతర పరికరాలను ఏర్పాటు చేయడంతో వచ్చినవి వచ్చినట్టుగా వాటికి చిక్కుతున్నాయి. ఎంతో సురక్షిత ప్రదేశం అయిన ఆపరేషన్ థియేటర్‌లోకి సైతం ఎలుక ప్రవేశించింది. అక్కడ ఏర్పాటు చేసిన గమ్ము ప్యాడ్‌లోకి చిక్కింది. దీనితో ఆసక్తాత్రి వర్గాలు ఒక్కసారిగి అప్రమత్తం అయ్యాయి. మరిన్ని ప్రాంతాల్లో అదనంగా గమ్ము ప్యాడ్‌లను ఏర్పాటుచేసి ఎలకల వేట చేపట్టారు. ఆసుపత్రి ఆవరణ అంతా బ్లీచింగ్‌ను చల్లేందుకు చర్యలు తీసుకున్నారు.



ఆసుపత్రి థియేటర్‌లో గమ్ము ప్యాడ్‌కు చిక్కిన ఎలుక

డబ్ల్యూహెచ్ఒ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'


కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ చైర్మన్.

డబ్ల్యూహెచ్ఒ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఒ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం


చత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో చత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డుర్‌కిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్

శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది.



'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హార్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెన్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయూమ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్ధకమైన పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.



రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: ● ట్రే డ్రయ్యర్ ● రోస్టర్ ● ఫ్రయ్యింగ్ పాన్ ● కోటింగ్ పాన్ ● ప్యాకింగ్ మిషన్ ● తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: ● జీడిపప్పు ● వేరుశనగ గింజలు ● డ్రై బఠాణీలు ● వంట నూనె ● ఉప్పు ● మసాలా దినుసులు ● ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ ● అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్ట్‌కు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356} \times \sqrt{?}}{\sqrt{6084}} = 11$
 (1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2} + \left(1 \div 2\frac{8}{9}\right) - 3\frac{1}{13} = ?$
 (1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
 (5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}} \times 207 \times (343)^{\frac{1}{3}}\right\} \div \left\{(14)^2 \times (529)^{\frac{1}{2}}\right\} = ?$
 (1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
 (1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
 (5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2} + \frac{85\times240\times750}{51\times8\times100} + \frac{800\times289}{17\times25} = ?$
 (1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170


Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
 (1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these
7. What is the average marks scored in Reasoning by all the students?
 (1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these
8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
 (1) 42% (2) 41% (3) 40% (4) 39%
 (5) None of these
9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
 (1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these
10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
 (1) 47% (2) 54% (3) 57% (4) 50%
 (5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
 (1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33
12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
 (1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5
13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
 (1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25
14. 19 35 89 217 ? 899
 (1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467
15. 19 29 47 77 125 ?
 (1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225
16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
 (1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these
17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
 (1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
 (4) 66 cm/s (5) 44 cm/s
18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
 (1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
 (5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356} \times \sqrt{?}}{\sqrt{6084}} = 11$

$\Rightarrow \frac{66 \times \sqrt{?}}{78} = 11$

$\Rightarrow \sqrt{?} = \frac{78 \times 11}{66} = 13$

$\therefore$? = 169

2. (1) $4\frac{1}{2} + \left(1 \div 2\frac{8}{9}\right) - 3\frac{1}{13} = ?$

$= \frac{9}{2} + \left(1 \times \frac{9}{26}\right) - \frac{40}{13}$

$= \frac{9}{2} + \frac{9}{26} - \frac{40}{13}$

$= \frac{117 + 9 - 80}{26}$

$= \frac{46}{26} = \frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}} \times 207 \times (343)^{\frac{1}{3}}\right] \div \left[(14)^2 \times (529)^{\frac{1}{2}}\right]$

$= (21 \times 207 \times 7) \div (196 \times 23)$

$= \frac{21 \times 207 \times 7}{196 \times 23} = 6.75$

4. (5) – 676.76 + 1237 + 897.34 – ? = 1294.25
$\Rightarrow$ 1457.58 – ? = 1294.25
$\Rightarrow$? = 1457.58 – 1294.25
= 163.33

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2} + \frac{85\times240\times750}{51\times8\times100} + \frac{800\times289}{17\times25}$

$= \frac{(110+64+16)^2}{100} + 375 + 544$

$= \frac{36100}{100} + 919$

= 919 + 361 = 1280

(6-10) :

6. (3) Required total

$= 150 \times \frac{70}{100} + 120 \times \frac{50}{100} + 50 \times \frac{56}{100} + 50 \times \frac{58}{100} + 100 \times \frac{57}{100} + 200 \times \frac{54.5}{100}$

= 105 + 60 + 28 + 29 + 57 + 109
= 388

7. (4) Required average

$= \frac{50}{5 \times 100} \times (52 + 56 + 70 + 64 + 48)$

$= \frac{1}{10} \times 290$

= 29

8. (2) Required percentage (%)

$= \left[\frac{50 \times \frac{54}{100}}{120 \times \frac{55}{100}} \times 100\right]\%$

$= \left(\frac{27}{66} \times 100\right)\%$

= 40.90% ≈ 41%

9. (5) Required difference

$= \left(50 \times \frac{52}{100} + 200 \times \frac{57}{100}\right) - \left(50 \times \frac{56}{100} + 150 \times \frac{48}{100}\right)$

= (26 + 114) – (28 + 72)
= 140 – 100 = 40

10. (4) Total marks obtained by Poonam

$= 150 \times \frac{56}{100} + 120 \times \frac{40}{100} + 50 \times \frac{48}{100} + 50 \times \frac{46}{100} + 100 \times \frac{53}{100} + 200 \times \frac{52.5}{100}$

= 84 + 48 + 24 + 23 + 53 + 105
= 337

$\therefore$ Required % $= \left(\frac{337}{670} \times 100\right)\%$
= 50.29 %
≈ 50%

(11-15) :


11. (2) The number series is as follows:
3 × 2 + 5 = 11
11 × 3 – 6 = **27**
27 × 4 + 7 = 115
115 × 5 – 8 = 567
567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
90.125 ÷ 3.5 + 3.5 = 29.25
29.25 ÷ 4.5 + 4.5 = 11
11 ÷ 5.5 + 5.5 = **7.5**

13. (4) The number series is as follows:
5 × 4 + 3 = 23
7 × 3 + 3 = 24
9 × 2 + 3 = **21**
11 × 1 + 3 = 14

14. (5) The number series is as follows :
$19 + 2 \times 2^3 = 35$
$35 + 2 \times 3^3 = 89$
$89 + 2 \times 4^3 = 217$
$217 + 2 \times 5^3 =$ **467**
$467 + 2 \times 6^3 = 899$

15. (3) The number series is as follows:



16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = $8 - x$

ATQ, $\frac{8-x}{6} - \frac{x}{8} = \frac{1}{6}$

$\Rightarrow \frac{4(8-x) - 3x}{24} = \frac{1}{6}$

$\Rightarrow 32 - 4x - 3x = 4$
$\Rightarrow 7x = 28$
$\Rightarrow x = 4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution

$= 2 \times \frac{22}{7} \times 3.5 = 22$ cm

$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec

$= \frac{10x}{22} = \frac{5x}{11}$ .... (i)

Distance covered by bigger wheel in 10 sec = $(1980 - 10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $= \frac{1980 - 10x}{44}$ ......(ii)


ATQ,

$\frac{5x}{11} = \frac{1980 - 10x}{44}$

$\Rightarrow 20x + 10x = 1980$
$\Rightarrow 30x = 1980$

$\Rightarrow x = \frac{1980}{30} = 66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ **ఖాళీలు:** 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్‌డి/ హెచ్ఆర్ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ **ఖాళీలు:** 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఒఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఒఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఒఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఒఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్ఎఫ్ఎల్)- **మేనేజ్ మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్ఎల్ఎస్ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్ మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్జ్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

24లోపు అపరాధ రుసుం లేకుండా అంబేద్కర్ వర్సిటీలో డిగ్రీ ప్రవేశం

చింతలపూడి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న అంబేద్కర్ యూనివర్సిటీ స్టడీసెంటర్‌లో 2017-18 సంవత్సరంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశం పొందేందుకు 200 రూపాయల అపరాధరుసుంతో అక్టోబరు 5వ తేదీ వరకు గడువు ఉందని ప్రిన్సిపాల్ సీహెచ్ ఉదయ్‌శంకరం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడానికి ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్ అర్హతలు ఉన్నవారు 2014-15, 16,17 సంవత్సరాల్లో అర్హత పరీక్ష పాసైనవారు కూడా అర్హులేనని తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యాసంవత్సరానికి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 24వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నేరము-శిక్ష



మద్యం తాగి వాహనం నడిపితే
రూ. 3 వేలు జరిమానా

వి. క్రాంతికుమార్
ఎస్ఐ, ధర్మాజీగూడెం

ప్రతీ ఒక్కరూ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలి. మద్యం తాగి వాహనం నడిపితే డ్రంకెన్ అండ్ డ్రైవ్ సెక్షన్ కింద రూ. 3 వేలు జరిమానాతో పాటు 15 రోజులు జైలుశిక్ష కూడా విధిస్తాం. పోలీసు తనిఖీల్లో హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే రూ. 135 అపరాధ రుసుం విధిస్తాం. ఎదుట వ్యక్తిని చేతితో గాని, కర్రలతో గాని, వస్తువులతో గాని ఉద్దేశ్యపూర్వకంగా గాయపరిస్తే ఐపీసీ సెక్షన్ 323, 506 ప్రకారం శిక్షార్హులు, ఇందుకు ఏడాది జైలు శిక్ష రూ. 1000 జరిమానా విధిస్తాం.

● లింగపాలెం

హలో.. హలో..

హౌసింగ్ డీఈ :	70939 30591
ఐకెపి కో-ఆర్డినేటర్ :	98663 16403
ఐకేపీ ఏపీఎం :	99085 423
ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో :	97046 00526
ఐటిడిఎస్ కార్యాలయం :	08823-222256
వ్యవసాయ మార్కెట్ కార్యాలయం :	08823-222239
ఏఎస్‌డబ్ల్యువో కార్యాలయం :	08823-223789
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ :	91001 21264
ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ :	95533 23880
ప్రభుత్వాసుపత్రి :	08823-222534
గవర్నమెంటు డిగ్రీకళాశాల :	94922 34488
గవర్నమెంటు జూనియర్ కళాశాల :	08823-222208
గవర్నమెంటు ఐటీఐ :	88868 82171
సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల :	97045 98129
టీటీడీ కల్యాణ మండపం :	94400 62254
లయన్స్ కల్యాణ మండపం :	94402 19019

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరత్న	లై
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక

వర్షం.. హర్షం..

◆ ముమ్మరంగా వరినాట్లు ◆ రైతుల్లో ఆనందం

చింతలపూడి : ఈ ఏడాది కురిసిన వర్షాలతో చెరువుల్లో నీరు పుష్కలంగా ఉండడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. ఇప్పటి వరకు ఉన్న నీటితో వరిపంట గట్టెక్కేనా అనే సందేహాలు ఉన్న రైతాంగానికి శనివారం ఉదయం నుంచి పడుతున్న వర్షంతో ఆనందం రెట్టింపయింది. మండలంలో అధికశాతం చెరువులు, గొట్టపు బావులే ఆధారంగా సాధారణ వర్షపాతం కురిసినా సకాలంలో పడకపోవడంతో ఆందోళన పడ్డారు. ఈ ఏడాది వరిసాగు లక్ష్యం పూర్తయింది. పంట చేతికి రావాలంటే మరో రెండునెలలు పాటు నీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికే పొలాల్లో చాలీచాలని నీటి తడులతో చెరువులలో నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకుంటున్నారు. ప్రస్తుతం పడుతున్న వర్షాల వల్ల పొలాల్లోకి, చెరువుల్లోకి కొద్దిగా నీరు చేరింది. దీంతో రైతులకు సాగునీటిపై భరోసా ఏర్పడింది.

తమ్మిలేరు రిజర్వాయరుకు వరదనీరు రాక :

తమ్మిలేరు రిజర్వాయరు ఎగువన కూడా వర్షాలు పడుతున్నాయి. స్వల్పంగా వరద నీరు వస్తోంది. శనివారం 400 క్యూసెక్కుల నీరు రిజర్వాయరులోకి వస్తుందని ప్రాజెక్టు ఏఈ పరమానందం తెలిపారు. ప్రస్తుతం నీటిమట్టం 334 అడుగులు ఉంది. రిజర్వాయరు దిగువన సగభాగంలో వరినాట్లు పడలేదు. ఇటీవల రైతులు అభ్యర్థనతో ప్రాజెక్టు కాలువ నుంచి నీరు విడుదల చేశారు. ప్రస్తుత వర్షంతో వరినాట్లు ముమ్మరం అయ్యాయి.



తమ్మిలేరులోకి పుష్కలంగా ఉన్న నీరు



చింతలపూడిలోని అనాథ శరణాలయం వద్ద ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ ప్రదర్శన



సీనియర్ ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న మానవత కార్యవర్గ సభ్యులు

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

చింతలపూడి : చింతలపూడి ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. శనివారం ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కె.రవీంద్రనాథ్ అధ్యక్షతన సమావేశం సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ వల్ల ముడివస్తువుల ధరలు పెరిగాయని, దీంతో ఫొటోల ధరలను పెంచాలని తీర్మానించినట్టు చెప్పారు. ఫొటోగ్రఫీకి సంబంధించిన పలు విషయాలను చర్చించారు. అనంతరం సీనియర్ ఫొటోగ్రాఫర్స్ చాముండేశ్వరరావు, లక్ష్మణగుప్తాలను ఘనంగా సన్మానించారు. అనంతరం అనాథ శరణాలయంలోని పిల్లలకు అన్నసమారాధన నిర్వహించారు. అనంతరం కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా తోట ఆదినారాయణ, ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శిగా మధు, కోశాధికారిగా బాలాజీ, సభ్యులుగా నోవాకు, రామారావులను ఎన్నుకున్నారు. రామకృష్ణ, కుమార్, వాసు, ప్రసాద్, ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

కామవరపుకోట మండలంలో...

కామవరపుకోట : సమాజంలో ఫొటోగ్రాఫర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని 'మానవత' అధ్యక్షుడు సాయన కనకరాజు అన్నారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంను పురస్కరించుకుని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధురమైన జ్ఞాపకాలను అందించే ఫొటోగ్రాఫర్ల వృత్తి ఎంతో ఉన్నతమైందన్నారు. అనంతరం స్థానిక ఫొటోగ్రాఫర్లు రవిచంద్ర, భానులను మానవత సంస్థ చైర్మన్ మిడతా రమేష్‌బాబు ఆధ్వర్యంలో సన్మానం సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మానవత కార్యదర్శి వీరమళ్ళ మధు, మానవత సభ్యులు షేక్ ఇబ్రహీమ్, మున్నంగి శ్రీనివాస్, కె.అనీల్, బి.శ్రీను, టీవీఎస్ రాజు, ఫొటోగ్రాఫర్లు బద్రి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



నాగచంద్రారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు
నాగచంద్రారెడ్డికి అభినందనలు

కామవరపుకోట : బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బి.వి.నాగచంద్రారెడ్డిని పార్టీ ఎన్నికోవడం పట్ల కామవరపుకోట బీజేపీ మండల అధ్యక్షుడు ఒంటెద్ది యేసువరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నిక కార్యక్రమం జరిగినట్టు యేసువరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా నాగచంద్రారెడ్డిని పలువురు నాయకులు అభినందించారు.

ఆర్ఐ కరుణ స్రవంతికి
ఘన సన్మానం

లింగపాలెం : మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన కరుణస్రవంతి ఏలూరు కలెక్టరెట్‌కు పదోన్నతిపై వెళ్లారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, డీలర్లు ఆర్ఐ కరుణస్రవంతికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి. సోమశేఖర్ మాట్లాడుతూ ఆమె మంచి అనుభూతితో ఆర్ఐగా పనిచేశారని అభినందించారు. బదిలీలు, పదోన్నతులు ఉద్యోగస్తులకు సహజమేనన్నారు. భవిష్యత్‌లో ఆమె మరిన్ని పదోన్నతలు పొందాలని అభినందిచారు. అనంతరం ఆమెకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వీఆర్వో అసోసియేషన్ అధ్యక్షుడు కనుమూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎం. ముత్యాలరావు, కోశాధికారి సీతమ్మ, పలువురు రెవెన్యూ సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.



ఆర్ఐ కరుణ స్రవంతిని సన్మానిస్తున్న తహసీల్దార్, తదితరులు



కిక్కిరిసిన ఉపాధి సోపానం దరఖాస్తుదారులు

ఉపాధి ఇంటర్వ్యూలో తోపులాట

400 మంది అభ్యర్థులు హాజరు

కామవరపుకోట : మండలంలో ఇండియన్ బ్యాంకు పరిధిలో జరిగిన ఇంటర్వ్యూలు తోపులాట చోటుచేసుకుంది. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సోపానం పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు జరిగాయి. బ్యాంకు పరిధిలోని అంకాలంపాడు, గుంటుపల్లి, రామన్నపాలెం, తూర్పుయడవల్లి, ఉప్పలపాడు గ్రామాల నుంచి దాదాపు 400 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇంటర్వ్యూల కోసం ఒక్కసారిగా అభ్యర్థులంతా ఎంపీడీవో కార్యాలయంలోకి వెళ్లే ప్రయత్నంలో తోపులాట జరిగింది. ముందుగా మహిళలకు పైఅంతస్తును, పురుషులకు కింద ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఒక్కసారిగా అభ్యర్థులు ప్రవేశించే ప్రయత్నంలో జరిగిన తోపులాట కారణంగా ఒక మహిళ కిందపడిపోయింది. దీంతో పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు.

24లోపు అపరాధ రుసుం లేకుండా
అంబేద్కర్ వర్సిటీలో డిగ్రీ ప్రవేశం

చింతలపూడి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న అంబేద్కర్ యూనివర్సిటీ స్టడీసెంటర్‌లో 2017-18 సంవత్సరంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశం పొందేందుకు 200 రూపాయల అపరాధరుసుంతో అక్టోబరు 5వ తేదీ వరకు గడువు ఉందని ప్రిన్సిపాల్ సీహెచ్ ఉదయ్‌శంకరం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడానికి ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్ అర్హతలు ఉన్నవారు 2014-15, 16,17 సంవత్సరాల్లో అర్హత పరీక్ష పాసైనవారు కూడా అర్హులేనని తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యాసంవత్సరానికి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 24వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పెదవేగిలో 355 మంది హాజరు

పెదవేగి : పెదవేగి మండలం విజయరాయి స్టేట్ బ్యాంకు పరిధిలోని విజయరాయి, జానంపేట, నడిపల్లి, బాపిరాజుగూడెం, రాయన్నపాలెం, రాట్నాలకుంట, కొండలరావుపాలెం గ్రామాలకు చెందిన అభ్యర్థులకు పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ గ్రామాల పరిధిలో మొత్తం 47 యూనిట్ల మంజూరుకు అవకాశం ఉండగా 458 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. కాగా శనివారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 355మంది అభ్యర్థులు హాజరయ్యారు. పెదవేగి ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య సమక్షంలో అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించారు. అర్హతను బట్టి అభ్యర్థులను ఎంపిక చేస్తామని ఎంపీపీ చెప్పారు.

నేరము శిక్ష



కోళ్ల వ్యర్థాలను చేపల మేతగా వినియోగిస్తే కఠిన చర్యలు

కె. రామకృష్ణ,
ఎస్ఐ, పెదపాడు మండలం

చేపల చెరువులకు కోళ్ల వ్యర్థాలను మేతగా వేయడం చట్టరీత్యా నేరం. దీనివల్ల పర్యావరణానికి హాని కలుగుతుంది. అటువంటి చర్యలను ప్రభుత్వం నిషేధించింది. చట్ట విరుద్ధంగా చేపల చెరువుల్లో కోళ్లవ్యర్థాలను వేసేందుకు ప్రయత్నించిన వారిపైనా, వ్యర్థాలను రవాణా చేసే వాహన యజమాని, డ్రైవర్ల పైనా 269, 270, 271, 273, 278 సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తాం. వీటిలో ఒక్కో సెక్షన్ కింద 6 నెలల జైలు శిక్ష లేక జరిమానా లేదా రెండు శిక్షలూ విధించవచ్చు. కేసు తీవ్రతను బట్టి 3 సంవత్సరాల వరకు జైలుశిక్ష కూడా పడే అవకాశముంది. వీటి రవాణాపై సమాచారం అందిస్తే తగు చర్యలు తీసుకుంటాం. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలి.

● పెదపాడు

యువత ఉపాధికి తేనెటీగల పెంపకం దోహదం

● ఖాదీ, గ్రామీణ పరిశ్రమ కమిషన్ డివిజినల్ డైరెక్టర్ ఆర్కే.చౌదరి

పెదవేగి : నిరుద్యోగ యువత ఉపాధికి తేనెటీగల పెంపకం దోహదపడుతుందని ఖాదీ, గ్రామీణ పరిశ్రమ కమిషన్ డివిజినల్ డైరెక్టర్ ఆర్కే చౌదరి తెలిపారు. ప్రపంచ తేనెటీగల పరిశ్రమ దినోత్సవం సందర్భంగా పెదవేగి మండలం విజయరాయిలోని తేనెటీగల పరిశ్రమ పెంపక కేంద్రంలో శనివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్కే చౌదరి మాట్లాడుతూ తేనెటీగల పెంపకం నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పిస్తుందన్నారు. తక్కువ పెట్టుబడితో ఆశించిన ఆదాయాన్ని అందుకోవడంలో తేనెటీగల పరిశ్రమ తోడ్పడుతుందని ఆయన చెప్పారు. శిక్షణతోపాటు రాయితీలను కూడా అందించి, తేనెటీగల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కె. చౌదరి

తేనెటీగలు తేనెను అందించడంతోపాటు పంటల దిగుబడికి దోహదపడతాయని, దీన్ని దృష్టిలో పెట్టుకుని రైతులు తమ పంటపొలాల్లో తేనెటీగల పెంపకానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆర్కే చౌదరి పిలుపునిచ్చారు. తేనెలో మరే ఇతర ఆహార పదార్థాల్లో లేని పోషకాలు ఉంటాయని, అవసరానికి సరిపడా తేనె ఉత్పత్తి మన దేశంలో జరగడంలేదని, తేనె ఉత్పత్తి రైతులు ఎంతో లాభదాయకంగా ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ సహాయ డైరెక్టర్ ఏజీ.రావు, విజయరాయి తేనెటీగల పెంపక కేంద్రం ఎగ్జిక్యూటివ్ వీఎస్.రావు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ టీవీ.రావు, రైతులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అనుగుణంగా బోధన

● ఐఈ కోఆర్డినేటర్ ఆలీ

పెదవేగి : ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు ప్రత్యేక విధానంలో బోధన నిర్వహిస్తున్నామని ఐఈ కోఆర్డినేటర్ ఆలీ తెలిపారు. మండల కేంద్రం పెదవేగిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ఐఈ శిక్షణా తరగతిని ఆలీ శనివారం పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న సేవలతోపాటు బోధనా విధానాన్ని ఆయన పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలుగల పిల్లలను వేరుగా చూడకూడదని, అందరితో సమానంగా వారిని కూడా పరిగణిస్తే, వారిలో మానసికమైన మార్పు త్వరితగతిన వచ్చి, ఇతరులతో కలిసిపోయి జీవించడానికి వీలుంటుందని వివరించారు. పెదవేగి మండలంలో మొత్తం 234మంది ప్రత్యేక అవసరాలుగల పిల్లలు ఉన్నారని, వారందరికీ ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో భవిత కేంద్రాల్లో ప్రత్యేక విధానంలో బోధన చేస్తున్నామని ఆలీ చెప్పారు. ఈ విధానంలో కొన్ని పరికరాలద్వారా



బోధనా విధానాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రత్యేక విధానంలో పిల్లల మానసిక స్థితికి అనుగుణంగా బోధన ఉంటుందని ఆయన చెప్పారు. పిల్లలను పాఠశాలకు తీసుకురావడానికి అయ్యే వ్యయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు అందించే శిక్షణతోపాటు తల్లిదండ్రులు కూడా ఇంటివద్ద వాటిని కొనసాగిస్తే మేలని ఆలీ సూచించారు. ఆయన వెంట ఐఈ సహాయ కోఆర్డినేటర్ ఉమా వీరభద్రరావు, పాఠశాల హెచ్ఎం టి.నాగేశ్వరరావు, ఐఈఆర్ ఉపాధ్యాయులు కె.సోమరాజు, ఎం.విజయలక్ష్మి పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్కూల్లో ఉచిత వైద్య శిబిరం

పెదవేగి : పెదవేగి మండలం భోగాపురం విజ్ఞాన్ గ్లోబల్ జెన్‌స్కూల్‌లో శనివారం ఉచిత వైద్యశిబిరం జరిగింది. ఏలూరు హేలాపురి వైభవ్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏలూరు ఆంధ్రాహాస్పటల్ సహకారంతో ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో భోగాపురంతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన సుమారు 400మందికి వివిధ వ్యాధులకు సంబంధించి, వైద్య పరీక్షలు చేశారు. గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, చక్కెరవ్యాధి, బీపీ, దంత వ్యాధులకు వైద్యపరీక్షలతోపాటు చిన్నపిల్లలకు వైద్యసేవలు అందించారు. ఈ వైద్యశిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ ఎంఎల్వీ ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా అనారోగ్య సమస్య వస్తే తక్షణం వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపాల్ బీఎన్ఎస్.మణి, మేనేజర్ బి.అప్పారావుల సహకారంతో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో ఆంధ్రాహాస్పటల్ వైద్యులు డాక్టర్ సతీష్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ శార్వాణి, డాక్టర్ ఆల్బర్ట్, డాక్టర్ మస్తాన్ షేక్, డాక్టర్ హరీష్‌లు వైద్య పరీక్షలు చేశారు. ఏలూరు హేలాపురి వైభవ్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అమరశ్రీ, కార్యదర్శి ఐజెక్, సభ్యులు పాల్గొన్నారు.



దెందులూరులో ఇళ్ళ స్థలాలపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్న అధికారులు

ఇళ్ళ స్థలాల అర్హుల జాబితా పరిశీలన

దెందులూరు : ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలు లేని పేదలను గుర్తించి వారికి స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని దెందులూరు తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వేణుగోపాల్ అన్నారు. మండలంలోని దెందులూరు, తదితర గ్రామాల్లో ఆఖరిరోజు ఇళ్ళస్థలాలపై క్షేత్రస్థాయిలో పరిశీలనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాసాధికారిత సర్వేలో ఇళ్ళు, ఇళ్ళస్థలాలు లేని లబ్ధిదారులను ఎంపిక చేసిన నేపథ్యంలో నిజమైన లబ్ధిదారులో కాదో తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో గ్రామసభలు నిర్వహించామని అన్నారు.



సోమవరప్పాడులో వినతులు స్వీకరిస్తున్న న్యాయసేవా కేంద్రం సభ్యులు

న్యాయసేవా కేంద్రంలో వినతుల స్వీకరణ

దెందులూరు : గ్రామీణ ప్రాంతాల్లో సైతం న్యాయసేవలు అందించడమే లక్ష్యంగా న్యాయశాఖ న్యాయసేవాకేంద్రాలను ఏర్పాటు చేసిందని న్యాయకేంద్రం సభ్యురాలు చల్లపల్లి గిరిజాదేవి అన్నారు. శనివారం మండలంలోని సోమవరప్పాడులో ఉన్న న్యాయసేవాకేంద్రంలో సీనియర్ న్యాయవాది శర్మ, సభ్యుడు వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. న్యాయసేవా కేంద్రాలను వినియోగించుకోవాలని సభ్యులు పిలుపునిచ్చారు.

ముమ్మరంగా వ్యవసాయ పనులు

దెందులూరు : దెందులూరు మండలంలో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే మండలంలో దాదాపు వరి ఊడ్పులు పూర్తయ్యాయి. ముందుగా ఊడ్చిన వరిపొలాల్లో కలుపులు తీయడం, ఎరువులు చల్లడం వంటి పనులతో రైతులు బిజీగా ఉన్నారు. వర్షాలు అనుకూలంగా ఉండటంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

చిన్నారులకు వ్యాక్సిన్లు

పెదవేగి : వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలంలో పలుగ్రామాల్లో ఐదేళ్ళలోపు చిన్నారులకు శనివారం వ్యాక్సిన్లు వేశారు. గర్భవతులకు ధనుర్వాతం రాకుండా టీటీ ఇంజక్షన్లు చేశారు. లక్ష్మీపురంలో జరిగిన కార్యక్రమాన్ని పరిశీలించిన సర్పంచ్ మేకా రంగారావు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య సంరక్షణ తల్లిదండ్రులపై ఉందన్నారు. సకాలంలో వ్యాధి నిరోధక టీకాలను వేయించడంలో తల్లిదండ్రులు అశ్రద్ధ చేయకూడదన్నారు. మహిళ, శిశు సంరక్షణకు ప్రభుత్వం విశేషకృషి చేస్తోందని ఆయన వివరించారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

దెందులూరు : 9912392539
పెదపాడు : 9491555163
పెదవేగి : 9440614633

ఉపాధి రుణాలను యువత సద్వినియోగం చేసుకోవాలి...

దెందులూరు : ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను నిరుద్యోగులు, కులవృత్తులవారు సద్వినియోగం చేసుకోవాలని దెందులూరు ఎంపీడీవో వేణుగోపాల్ అన్నారు. శనివా రం దెందులూరు మండలం కొవ్వలి, పోతునూరు, కేదవరం గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపులకు సంబంధించిన యువతకు ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు జరిగాయి. బయోమెట్రిక్ విధానం ద్వారానే ఇంటర్వ్యూకు హాజరైనవారి నుంచి వేలిముద్రలు తీసుకుని ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. పోతునూరు, కొవ్వలి, దోసపాడుకు చెందిన లబ్ధిదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పెదపాడులో చురుగ్గా ఇంటర్వ్యూలు

పెదపాడు : 2017-18 ఆర్థిక సంవత్సరంలో నిరుద్యోగ యువతకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు రాయితీ పై రుణాలను అందించే స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలను



దెందులూరులో నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు

పెదపాడు ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు. మూడు రోజులుగా జరుగుతున్న ఇంటర్వ్యూలలో శనివారం 19న అలహాబాద్ బ్యాంకు ఏలూరు పరిధిలో వట్లూరు, సత్యవోలు గ్రామాలు, ఎస్‌బీఐ వట్లూరు పరిధిలో వట్లూరు, అప్పనవీడు, కలపర్రు, కొక్కిరపాడు, గోగుంట, ఐవోబీ ఏలూరు పరిధిలో కొత్తూరు గ్రామాల యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహిం చారు. ఈ ఇంటర్వ్యూలలో ఆయా బ్యాంకుల అధికారులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొని అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. శనివారం నిర్వహించిన ఇంట ర్వ్యూలలో సుమారు 150 అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజర య్యారని ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ వి శ్వనాధ్ తెలిపారు.

21వ తేదీన ఇంటర్వ్యూలు జరిగే గ్రామాలు

21వ తేదీ సోమవారం ఇండియన్‌బ్యాంకు పెదపాడు పరిధిలో నాయుడుగూడెం, పెదపాడు, సత్యవోలు, వడ్డిగూడెం, తాళ్లగూడెం, వీరమ్మకుంట, గుడిపాడు, కొత్తూరు, సకలకొత్తపల్లి, పునుకొల్లు గ్రామాల అభ్యర్థులకు ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూలు జరుగుతాయి.

సూక్తి

మనిషి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు హృదయం

- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియనం ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162..
భాషలు 5

బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.



తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను


అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?

రంగులద్దండి



జవాబులు

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

బొమ్మ గీయండి



దోమలు చంపేస్తున్నాయ్!!

(1వ పేజీ తరువాయి)

ఏలూరు నగరపాలక సంస్థతోపాటు, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపురం, కొవ్వూరు, నిడదవోలు, జంగారెడ్డిగూడెం పురపాలక సంఘాల్లో దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటూనే ఉన్నాయి. మునిసిపాలిటీ ఆర్థిక స్తోమత, జన సాంద్రతను బట్టి మునిసిపల్ బడ్జెట్‌లో కేటాయింపు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఫాగింగ్, మందుల పిచికారీ వంటి చర్యలు తీసుకుంటున్నారు. అయినా సరే దోమల నియంత్రణ కష్టతరమవుతోంది. దానికి ప్రధాన కారణం ఖాళీ స్థలాలే. పట్టణాల్లో ఇబ్బడిముబ్బడిగా ఉన్న ఖాళీస్థలాలు వర్షాలు పడితే మురికి కూపాలుగా మారిపోతున్నాయి. వాటిలో దోమలు ఉత్పత్తి అధికమవుతోంది. ప్రతీ పట్టణంలోను ఖాళీ స్థలాలు ప్రధాన సమస్యగా మారిపోయింది. మునిసిపల్ స్థలాలు కూడా వాటికి తోడవుతున్నాయి. ఇప్పుడిప్పుడే మునిసిపల్ స్థలాలను చదునుచేసుకోవడం వంటి చర్యలు చేపడుతున్నారు. ఖాళీ స్థలాల విషయానికి వచ్చేసరికి మునిసిపాలిటీలు దిక్కులు చూసే పరిస్థితి నెలకొంటుంది.

నోటీసుల జారీ - లెక్కచేయని యజమానులు

ప్రతీ పట్టణంలోను లెక్కకు మిక్కిలి ఖాళీ స్థలాలు ఉంటున్నాయి. మునిసిపల్ స్థలాల విషయానికి వచ్చే సరికి కనిష్టంగా 75నుంచి గరిష్టంగా 150వరకు రిజర్వ్‌డ్ స్థలాలు ఉన్నాయి. ప్రైవేటు స్థలాలకు లెక్కే లేదు. ఒక్కోచోట ఎకరం విస్తీర్ణంలో ఖాళీ స్థలం ఉంటుంది. ఇవన్నీ వర్షం కురిస్తే చెరువులుగా మారిపోతున్నాయి.మరోవైపు ఖాళీ స్థలాలు ఉంటే చెత్త వేస్తేస్తున్నారు. ఇవన్నీ దోమలు ఉధృతికి కారణమవుతున్నాయి.దీనిపై మునిసిపాలిటీల్లో చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేకుండా పోతుంది. ఖాళీ స్థలాలను గుర్తించి బోర్డులు పెడుతున్నారు. అయినా యజమానులు స్పందించడం లేదు. దాంతో స్థల యజమానులను గుర్తించి నోటీసులు జారీచేస్తున్నారు. వాటిని కూడా లెక్కచేయడం లేదు. కొందరికి నోటీసులు జారీచేద్దామన్నా స్థల యజమానులు స్థానికంగా లేరు. ఇతర ప్రాంతాల్లో ఉంటున్నారు. ఫలితంగా మునిసిపల్ అధికారులు ఏమి చేయలేని పరిస్థితి నెలకొంటుంది. ప్రభుత్వం కూడా ప్రైవేటు ఖాళీ స్థలాలపై చర్యలు తీసుకోవాలంటూ దిశానిర్దేశం చేసింది. దీనిపై సీరియస్‌గా మునిసిపాలిటీలో చర్యలు తీసుకునే ప్రక్రియను ప్రారంభించారు. మునిసిపాలిటీయే ప్రైవేటు స్థలాలను శుభ్రపరిచి యజమానుల నుంచి జరిమానా వసూలు చేసే చర్యలకు ఉపక్రమించారు. అయితే అది పూర్తిస్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదు. దాంతో ప్రైవేటు స్థలాల యజమానులు పట్టించుకోకపోవడంతో వర్షపునీరు చేరి మురికికూపాలుగా మారుతున్నాయి.

ఆ.. మూడునెలలే ముఖ్యం

వర్షాకాలంలో దోమల ఉధృతి కాస్త తక్కువగానే ఉంటుంది.మురికికాలువల్లో నీటిపారుదల ఉండ డంతో దోమల ఉత్పత్తి తక్కువవుతుంది. నీరు నిల్వ ఉండేటప్పుడు వారం రోజుల వ్యవధిలో వేలకొద్ది దోమలు విజృంభిస్తుంటాయి. ప్రస్తుతం ఖాళీస్థలాల్లో నీరు చేరుకుంటుంది.ఇది నవంబర్‌కి వచ్చేసరికి మురికి కూపాలుగా తయారవుతున్నాయి.నవంబర్ నుంచి ఫిబ్రవరి నెలల వరకు ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉంటుంది. దోమల ఉత్పత్తికి ఇది దారితీస్తోంది. ఆ మూడు నెలలు దోమలు విజృంభన తీవ్రంగా ఉంటుంది.

నెట్‌లకు సెలవ్

మునిసిపాలిటీలో దోమల పెరుగుదలకు మరో కారణం ఇళ్ళల్లో ఉండే సెప్టిక్‌ట్యాంక్‌ల వెంట్‌పైపుల నుంచి దోమలు నేరుగా ట్యాంక్‌ల్లోకి చేరిపోతుంటాయి. గుడ్లు పొదిగి దోమలు ఉత్పత్తి చేస్తాయి. పట్టణాల్లో దోమల పెరుగుదలకు ఇది కూడా ప్రధానకారణం. లక్షలాది దోమలు సెప్టిక్‌ట్యాంకుల నుంచి ఉత్పత్తి అవుతుంటాయని అధికారులు చెబుతున్నారు. గతంలో వెంట్‌పైపులకు నెట్‌లు కట్టేవారు. మునిసిపాలిటీలే ఆ దిశగా అవగాహన కల్పించి చర్యలు తీసుకునేవి. అవసరమైతే నెట్‌లను మునిసిపాలిటీ భరించేది. కేవలం రూ.20లు విలువచేసే నెట్‌లను వెంట్‌పైపులకు కట్టుకుంటే దోమల ఉధృతి తగ్గిపోనుంది. ఆ దిశగా మునిసిపాలిటీల్లో చర్యలు తీసుకోవడం లేదు. ప్రజల్లో అవగాహన కల్పించడం లేదు. ఇది కూడా దోమల పెరుగుదలకు ఊతమిస్తోంది. మొత్తానికి పట్టణాలంటే దోమల నిలయాలుగా మారిపోతున్నాయి.

నిండు..వాన

(1వ పేజీ తరువాయి)

రహదారులు చిత్తడిచిత్తడిగా తయారయ్యాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వల్ల గ్రామాల్లో చెరువులు నిండుతున్నాయి, వర్షాల కారణంగా సార్వా సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే డెల్టా ప్రాంతంలోని పాలకొల్లు సమీపంలో వర్షపు నీటితో నిండిన చేలను వ్యవసాయ శాఖాధికారులు పరిశీలించారు. వర్షాధార భూముల్లో సాగు చేస్తున్న పంటలకు ఈ వర్షాలు అనుకూలిస్తాయని రైతులు చెబుతున్నారు.డెల్టా ప్రాంతాల్లోని పల్లపు ప్రాంతాల్లో పంటచేలల్లో వర్షపు నీరు ఎక్కువగా చేరడంతో వరిపంట ముంపునకు గురవుతోందని పలువురు పేర్కొన్నారు. మెట్ట ప్రాంతాల్లో మాత్రం ఈ వర్షాలు పూర్తిగా అనుకూలిస్తాయని చెబుతున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో కూరగాయల సాగు, కొన్ని చోట్ల అపరాల సాగు కూడా జరుగుతోంది. వర్షాల రాకతో చింతలపూడి మండలంలో వరి సాగు ముమ్మరంగా సాగుతోంది. గడచిన 24 గంటల్లో జిల్లాలోని ఏలూరు, భీమవరం, నిడదవోలు, చాగ ల్లు, జంగారెడ్డిగూడెం, పెనుమంట్ర, పెనుగొండ, ఆచంట, పాలకొల్లు, యలమంచిలి,అత్తిలి, ఇరగవరం, గణపవరం, పెంటపాడు, దేవరపల్లి, చింతలపూడి, తాళ్ళపూడి, జీలుగుమిల్లి ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది.

వర్షాలతో పట్టణాల్లో ఫుట్‌పాత్ వ్యాపారం పూర్తిగా దెబ్బతింది. అదే విధంగా వినాయకచవితి పండుగకు ఇంకొద్ది రోజులు మాత్రమే సమయం ఉండటంతో వినాయకవిగ్రహ తయారీ దారులు వినాయకవిగ్రహాలను జిల్లాలోని చాలా ప్రాంతాల్లో తయారు చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పుడు మట్టి విగ్రహాలను ఎక్కువగా తయారు చేస్తున్నారు. అయితే వర్షాల వల్ల వినాయక విగ్రహాలకు ఆర్డర్లు అంతంత మాత్రంగానే వస్తున్నాయని, మట్టి విగ్రహాల తయారీకి వర్షాలు అడ్డంకిగా తయారయ్యాయని ఆ వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వల్ల చవితి పందిళ్ళ వద్దే మట్టి విగ్రహాల తయారీకి ఆటంకం ఏర్పడుతోంది. మరో ఐదురోజులు మాత్రమే వినాయక చవితి పండుగకు సమయం ఉండడంతో పండుగ సమయానికి పెద్దపెద్ద విగ్రహాల తయారీ పూర్తికావడానికి తయారీదారులు కష్టపడాల్సి వస్తోంది.

జిల్లాలో వర్షపాతం 26.8 మి.మీ

జిల్లాలో గడిచిన 24 గంటల్లో సరాసరి వర్షపాతం 26.8 మిల్లీమీటర్లు నమోదైందని జిల్లా ప్రణాళికాశాఖాధికారులు చెబుతున్నారు. జిల్లాలో అత్యధికంగా వేలేరుపాడు మండలంలో 65.4 మిల్లీమీటర్లు, దేవరపల్లిలో 47.2, చింతలపూడిలో 45.2, తాళ్ళపూడిలో 41.8, జీలుగుమిల్లిలో 40.4, నిడదవోలులో 38.6, పాలకొల్లులో 38, యలమంచిలిలో 37.4, ఏలూరులో 37, లింగపాలెంలో 36.2, పోలవరంలో 32.4, బుట్టాయిగూడెంలో 31.8, పెంటపాడులో 31, అత్తిలిలో 35.4, ఇరగవరంలో 33.2, పోడూరులో 32.6, తాడేపల్లిగూడెంలో 29.4, చాగల్లులో 29.2, టి.నరసాపురంలో 29.4, ఆచంటలో 28.4, కుక్కునూరులో 26, పెనుమంట్రలో 27.6, నిడమర్రులో 27.2, గోపాలపురంలో 26.4, కొయ్యలగూడెంలో 22.4, కొవ్వూరులో 22.2, దెందులూరులో 24.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మిగిలిన ప్రాంతాల్లో 20 మిల్లీమీటర్లకన్నా తక్కువగానే వర్షపాతం నమోదైంది.

నిధులున్నా.. వేగం లేదు!!

(1వ పేజీ తరువాయి)

సంబంధించి ఉపాధి నిధులను భవన నిర్మాణానికి కేటాయించారు. అధికారుల నివేదిక ప్రకారం జిల్లాలో 271 అంగన్‌వాడీ భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. జిల్లాలో అత్యధికంగా పాలకొల్లు, పెదవేగి మండలాల్లో ఒక్కొక్కచోట 26 అంగన్‌వాడీ భవనాలు నిర్మించడానికి అనుమతులు మంజూరు చేశారు. మిగిలిన ప్రాంతాల్లో పరిశీలిస్తే ఈ ఏడాది ఆచంట మండలంలో 8, ఆకివీడులో 4, అత్తిలిలో 3, భీమవరంలో 5, భీమడోలులో 7, బుట్టాయిగూడెంలో 7, చింతలపూడి, జీలుగుమిల్లి, పాలకోడేరు, పెనుగొండ మండలాల్లో ఒక్కొక్క మండలంలో మూడు, దెందులూరు మండలంలో 4, దేవరపల్లి మండలంలో 2, ద్వారకాతిరుమల మండలంలో 6, ఏలూరు మండలంలో 11, గణపవరం మండలంలో 8, గోపాలపురం మండలంలో 7, ఇరగవరం మండలంలో 10, జంగారెడ్డిగూడెం మండలంలో 8, కాళ్ళ మండలంలో 10, కామవరపుకోట మండలంలో 6, కొవ్వూరు మండలంలో 1, కొయ్యలగూడెం మండలంలో 12, లింగపాలెం మండలంలో 1, మొగల్తూరు, నల్లజర్ల మండలాల్లో ఒక్కొక్క మండలంలో 6, నరసాపురం మండలంలో 6, నిడదవోలు మండలంలో 2, నిడమర్రు మండలంలో 7, పెదపాడు మండలంలో 17, పెంటపాడు మండలంలో 14, పెనుమంట్ర మండలంలో 4, పెరవలి మండలంలో 7, పోడూరు మండలంలో 16, పోలవరం మండలంలో 12, టి.నరసాపురం మండలంలో 4, తాడేపల్లిగూడెం మండలంలో 12, తణుకు మండలంలో 7,తాళ్ళపూడి మండలంలో 13, ఉండి మండలంలో 9, ఉండ్రాజవరం మండలంలో 13, ఉంగుటూరు మండలంలో 16, వీరవాసరం మండలంలో 9, యలమంచిలి మండలంలో 19 అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు నిధులను మంజూరు చేశారు.

భవన నిర్మాణానికి ఉపాధి నిధులు

అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు ఉపాధి హామీ నిధులు కేటాయించారు. ఒకొక్క అంగన్‌వాడీ భవన నిర్మాణానికి 7లక్షల 50వేల రూపాయిలు ఖర్చు అవుతుండగా ఇందులో 5లక్షల రూపాయలు ఉపాధి హామీ నిధులు కేటాయించగా, మిగిలిన 2లక్షల 50వేలు రూపాయలు మహిళా శిశుసంక్షేమ శాఖ నిధులు కేటాయిస్తోంది. ఈ భవన నిర్మాణాలు పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. భవననిర్మాణాల వల్ల ఉపాధి కూలీలకు వేతనం కింద భవన నిర్మాణానికి అయ్యే ఖర్చులో 6శాతం నిధులను కేటాయిస్తారు.

అద్దె భవనాల్లో అవస్థలు

భవన నిర్మాణాలు పూర్తిస్థాయిలో పూర్తికాకపోవడంతో జిల్లాలో పలు ప్రాంతాల్లో కనీస వసతులులేని పరిస్థితుల్లో అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. అరకొర వసతులు కారణంగా ఈ కేంద్రాల నిర్వహణ కష్టతరంగా తయారైంది. ఈ పరిస్థితులను గమనించే జిల్లాలో పెద్దఎత్తున అంగన్‌వాడీ భవనాలను నిర్మించాలని జిల్లా యత్రాంగం నిర్ణయించింది. ఈ అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్న అమృతహస్తం కార్యక్రమం నిర్వహించేందుకు కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలకు భోజనాలు పెట్టేందుకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయనే ఆరోపణలు సర్వత్రా వినవస్తున్నాయి. ఇప్పటికైనా భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉంది.



తెనెటీగల పెంపకంపై బ్రోచర్ విడుదల చేస్తున్న ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి, తదితరులు

టౌన్‌షిప్‌ల గడువు పెంపు

ఆగస్టు 31వ తేదీ వరకు డీడీలు చెల్లించేందుకు అవకాశం

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో తొలి విడత నిర్మిస్తున్న ప్రధానమంత్రి ఆవాస్‌యోజన - ఎన్‌టీఆర్ టౌన్‌షిప్‌లో ఎంపికైన లబ్ధిదారులు డిడిలు చెల్లించేందుకు గడువును పెంచారు. ఆగస్టు 31వ తేదీ వరకు డీడీలు చెల్లించుకునే అవకాశం కల్పించారు. లబ్ధిదారుల నుంచి ఆశించినస్థాయిలో స్పందన లేకపోవడంతో గడువు పెంచుతూ వస్తున్నారు. వాస్తవానికి జిల్లాలో తాడేపల్లిగూడెం, భీమవరం, పాలకొల్లు మునిసిపాలిటీల్లో ఎన్‌టీఆర్ నగర్‌లను నిర్మిస్తున్నారు. ఎల్‌అండ్‌టీ కంపెనీ నిర్మాణ పనులు చేపడుతోంది. ఏపీటిడ్‌కో ఆధ్వర్యంలో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. మూడు పట్టణాల్లో 22,035 ఇళ్ళను కేటాయించారు. భీమవరంలో 9500, పాలకొల్లులో 7159, తాడేపల్లిగూడెంలో 5376 ఇళ్ళను కేటాయించారు. అయితే ఇప్పటి వరకూ 50 శాతం వరకే డీడీలు దాఖలు చేశారు.ఫలితంగా ఆగస్టు 31వ తేదీ వరకు గడువు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అప్పటిలోగా ఎన్‌టీఆర్ లబ్ధిదారులు డీడీలు సమర్పించాలి. ఎన్‌టిఆర్‌నగర్‌లో మూడు కేటగిరీల్లో ఇళ్ళను నిర్మిస్తున్నారు. 300, 365, 430 చదరపుఅడుగుల కేటగిరిలో నిర్మాణాలు చేపడుతున్నారు. తమకు నచ్చిన కేటగిరిలో లబ్ధిదారులు డీడీలు చెల్లించేందుకు అవకాశం ఉంది. 300 కేటగిరి అయితే రూ.500లు చెల్లిస్తే సరిపోతుంది. 365 కేటగిరికి రూ.50 వేలు చెల్లించాలి. తొలుత రూ.12,500లు డీడీరూపంలో చెల్లించాలి.అదే 430 కేటగిరి విషయానికి వచ్చేసరికి రూ.లక్ష లబ్ధిదారుడు చెల్లించాలి. తొలి విడతలో రూ.25వేల డీడీని అందజేయాలి. లబ్ధిదారులకు ఆగస్టు 31 వరకు గడువు పెంచారు. ఆలోగా డీడీలు సమర్పించాలి.

‘శ్రీశైలం’ అభివృద్ధికి చర్యలు : మంత్రి



తాడేపల్లిగూడెం టౌన్ : శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా మరింతగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తెలిపారు. తాడేపల్లిగూడెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. రూ.47 కోట్లతో శ్రీశైలంలో స్వామి ప్రసాదం పథకాన్ని కేంద్రం అమలు చేస్తుందన్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలో సెంట్రల్ ఐటీఐ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ఏడాది నుంచే తరగతులు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామన్నారు.తాడేపల్లిగూడెం విమానాశ్రయ భూములను రెగ్యులరైజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని పట్టణంలోని నివాసితులు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీలు కలిసి పోటీ చేస్తున్నాయని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ కన్వీనర్లను నియమిస్తున్నట్టు పేర్కొన్నారు. గూడెం నియోజకవర్గానికి సంబంధించి పట్టణ కన్వీనర్‌గా నరిసే సోమేశ్వరరావును నియమించామన్నారు.సమావేశంలో యెగ్గినవాగబాబు, నరిసే సోమేశ్వరరావు, పోతుల అన్నవరం, బీజేపీ పట్టణ కార్యదర్శి ఐనం బాలకృష్ణ, రూరల్ మండల అధ్యక్షులు అంగిన సత్తిబాబు, గమినిసుబ్బారావు, టీబీఆర్ భోగేశ్వరరావు పాల్గొన్నారు.

మిశ్రమ పద్ధతులు అనుసరించాలి

ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి

తాడేపల్లిగూడెం - ఆంధ్రజ్యోతి : రైతులు మిశ్రమ వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక లాభాలు పొందాలని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్శిటీ ఉపకులపతి,ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి అన్నారు. ఉద్యాన వర్శిటీ కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రపంచ తెనెటీగల దినోత్సవంలో భాగంగా “ఉద్యాన పంటల్లో పరపరాగ సంపర్కంలో తెనెటీగల ప్రాముఖ్యత” అనే అంశంపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తేనెటీగల ద్వారా ఉద్యాన పంటల్లో ఉత్పత్తి పెరుగుదలతో పాటు నాణ్యత కూడా మెరుగవుతుందని తెలిపారు. విస్తరణ సంచాలకులు డాక్టర్ వీఎస్‌కె రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు 220 మంది గిరిజన గ్రామీణ రైతులకు తేనెటీగలపై శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. 8 గ్రామాలకు చెందిన 100 మంది గిరిజనులకు 30 తేనెటీగల కాలనీని ఏర్పాటుచేసి వారికి మార్కెట్ సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. కృషి విజ్ఞానాలయం రిజిస్ట్రార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యాన పంటల్లో సిఫారసు మేరకు పురుగుమందులు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.దిలీప్‌బాబు, డాక్టర్ జె.శ్రీహరి, డాక్టర్ కెజె పాల్, డాక్టర్ సుజాత, ఎస్టేట్‌ఆఫీసర్ వేణుగోపాల్, డాక్టర్ కె.ఉమాజ్యోతి, డాక్టర్ బి.వెంకటస్వామి, రమాదేవి, కరుణ శ్రీలు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలల

అండర్-19 జిల్లా జట్ల ఎంపిక

తాడేపల్లిగూడెం రూరల్ : పశ్చిమ గోదావరి జిల్లా అంతర గురుకుల కళాశాలల అండర్-19 జట్ల ఎంపిక పోటీలను ఆరుగొలను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించారు. కబడ్డీ, హ్యాండ్‌బాల్, సాఫ్ట్‌బాల్, త్రోబాల్, చెస్ విభాగాల్లో ఈ జట్లను ఎంపిక చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సాగిన ఈ పోటీల్లో జిల్లా జట్టులో స్థానం కోసం పోటీ పడ్డారు. కబడ్డీ పోటీలు ఆసక్తికరంగా జరిగాయి. పోటీల్లో పాల్గొన్న జట్లు నువ్వా నేనా అన్నట్టుగా పాల్గొన్నాయి. ఈ క్రీడలను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి.ఇజ్రాయిల్, జిల్లా కార్యదర్శి జాన్, ఆదిరెడ్డి సత్యానారాయణ, కె.జయరాజు, పీడీ కుమార్, రాజా, నాగమణి, బాపూజి, కనకారావు పర్యవేక్షించారు.



కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు...(ఇన్‌సెట్‌లో) ఎంపికైన హ్యాండ్‌బాల్ జిల్లా జట్టు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన చిన్నారులు

యోగా నిత్య జీవితంలో ఓ భాగం కావాలి

నిడదవోలులో జిల్లాస్థాయి యోగా పోటీలు

ప్రారంభించిన చాగల్లు తహసీల్దార్ మెరికమ్మ

రాష్ట్రస్థాయి పోటీలకు 28మంది ఎంపిక

నిడదవోలు : యోగా నిత్య జీవితంలో ఒక భాగం కావాలని చాగల్లు తహసీల్దార్ ఎం.మెరికమ్మ అన్నారు. శనివారం నిడదవోలులోని రంగా సుబ్బారావు సత్యవతి కాపు కల్యాణ మండపంలో యోగా హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా యోగా ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మెరికమ్మ మాట్లాడుతు యోగా ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని ప్రతి ఒక్కరూ యోగాకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. యోగా హెల్త్ క్లబ్ జిల్లాస్థాయి యోగా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. యోగా హెల్త్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నిప్పులేటి వెంకటరమణ, శింగంశెట్టి సత్యసాయిరామ్ మాట్లాడుతూ 8నుంచి 21 ఎళ్ల బాల బాలికలకు, యువతీ యువకులను నాలుగు విభాగాలుగాను, 30 ఎళ్ళు పైబడిన వారికి మరిన్ని విభాగాలుగాను పోటీలు నిర్వహించామన్నారు. 124మంది పోటీల్లో పాల్గొనగా 7విభాగాల్లో జరిగిన పోటీల్లో 28మంది ఎంపికయ్యారని నిర్వాహకులు తెలిపారు. వీరంతా చిత్తూరు సెప్టెంబరు 9నుంచి మూడు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారన్నారు.

అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో ప్రముఖ వ్యాపారవేత్త సత్తి వేణుమాధవరెడ్డి, సిహెచ్.ఆర్కే వర్మ, పొడుగు నరేష్, ఆరుగొల్లు వెంకటేశ్వర్లు, అధిక సంఖ్యలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లను ఆదుకుంటాం

మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

ఏలూరు రూరల్ : ప్రభుత్వపరంగా ఫొటోగ్రాఫర్లను ఆదుకుంటామని, వారికి ముద్రా రుణాలు అందించి సాయమందిస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ది ఫొటో ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ నగర శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక భర్తియా చాంబర్ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి మాణిక్యాలరావు ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతిప్రజ్వలన చేశారు. ఫొటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగూరే, ఫాక్సిటాల్బట్, నెట్సే చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాత జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చేవి ఫొటోలేనన్నారు. మధుర జ్ఞాపకాలు ఫొటోల వల్ల గుర్తుకు వస్తాయన్నారు. ఆదాయం కన్నా ఇష్టపడి పని చేసే ఫొటోగ్రాఫర్లు ఎక్కువగా ఉన్నారని, వారంతా సాంకేతికతను అందిపుచ్చుకుని ఆధునిక పరిజ్ఞానంతో అభివృద్ధి చెందాలన్నారు. ఫొటోగ్రఫీలో మహిళలు కూడా రావడం అభినందనీయమన్నారు. అంతకుముందు నరసింహారావుపేటలోని ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న డాగూరే విగ్రహానికి మంత్రి పూలమాలలు వేశారు. అనంతరం ఫొటోగ్రాఫర్లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం భర్తియా కళ్యాణ మండపం చేరుకుని ఛాయా చిత్ర ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫొటోగ్రాఫర్లు పి.రాఘవరావు, మధ్యాహ్నపు కృష్ణార్జునరావు, సి.హెచ్.వీరభద్రవర్మలను సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి బుజ్జి, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, కో-ఆప్షన్ సభ్యుడు పెదబాబు, ఎఫ్‌డీసీ చైర్మన్ అంబికాకృష్ణ, హస్తకళల చైర్మన్ పాలి ప్రసాద్, ఉప్పాల జగదీష్‌బాబు, జిల్లెళ్ళమూడి నరసింహారావు, బీజేపీ నగర అధ్యక్షుడు నాగం శివ, అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు స్వామిబాబు, యు.శ్యాంకుమార్, నగర అధ్యక్షుడు అమీర్ బాషా, కార్యదర్శి మెగా దుర్గారావు, ఎస్ఎన్‌డి ప్రసాద్, తెంటు ప్రసాద్ పాల్గొన్నారు.



సీనియర్ ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న మంత్రి మాణిక్యాలరావు



మందేశ్వరస్వామి వారికి పూజలు చేస్తున్న అర్చకులు

శని త్రయోదశి పూజలు

పెంటపాడు : జిల్లాలోనే ఏకైక శనీశ్వరస్వామి దేవాలయమైన మండలంలోని వల్లూరుపల్లి శ్రీబాలత్రిపురసుందరి సమేత మందేశ్వర స్వామి దేవాలయంలో శనివారం శని త్రయోదశి పూజలు నిర్వహించారు. అమావాస్య ముందు వచ్చిన శనిత్రయోదశి కావడంతో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తమ శని దోష నివారణ కోసం స్వామికి తైలాభిషేకాలు చేయించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే యాలి నాని స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం సభ్యులు నేరుగా భక్తులే స్వామివారికి తైలాభిషేకాలు చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఈవో తల్లాప్రగడ విశ్వేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ దాసరి అప్పన్న, సర్పంచ్ అచ్యుత వెంకటలక్ష్మి పాల్గొన్నారు.





అబ్బురపరిచిన బైక్ షో

యూరోపియన్ రేసింగ్ లెజెండ్ కేటీఎం బైక్‌తో కేటీఎం స్టంట్ రైడర్స్ షో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఏలూరు క్రాంతి కల్యాణ వేదిక ఈ స్టంట్‌షోను ప్రొఫెషనల్ స్టంట్ రైడర్ల బృందం నిర్వహించింది. వీరు చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా ప్రోబైకింగ్ బజాజ్ ఆటో లిమిటెడ్ అధ్యక్షుడు అమిత్‌నంది మాట్లాడుతూ వినియోగదారులు ఉత్తేజకరమైన సాహసానుభూతులను సొంతం చేసుకోవాలని కోరుకుంటారని, అందుకే కేటీఎం బైక్‌లను అందిస్తూ ప్రతీ ప్రధాన పట్టణంలో దేశ వ్యాప్తంగా ప్రొఫెషనల్ స్టంట్స్‌ను నిర్వహిస్తున్నామన్నారు. రైడర్స్ చేసిన విన్యాసాలు ప్రేక్షకుల ఒళ్ళు గగుర్పొడిచేలా సాగాయి.

- ఏలూరు రూరల్

నేడు కోడేరులో జలదీక్ష, వంటా వార్పు

ఆచంట : ఎన్నికల్లో టీడీపీ కాపులకు ఇచ్చిన హామీల ప్రకారం బీసీల్లో చేర్చాలని, ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆదివారం కోడేరు గోదావరిలో సుమారు వెయ్యి మంది కాపు సోదరులతో పెద ఎత్తున జలదీక్ష చేస్తున్నామని కాపు సంఘం నాయకులు గణేశుల నాగేశ్వరరావు, తోలేటి రాంబాబు, గణేసుల సత్తిబాబు తెలిపారు. జలదీక్ష అనంతరం పెనుమంచిలిలో వంటావార్పు కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కాపు సంఘ అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు, నల్లా విష్ణు, కల్వకొలను తాతాజీ, ముచ్చర్ల శ్రీరామ్, వంగా నరసింహారావు, మాకా శ్రీనివాస్ తదితరులు విచ్చేస్తారని ఆయన తెలిపారు.

అధ్వానంగా ఇందిరమ్మ కాలనీ రోడ్లు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



బురమయంగా పెనుమదం ఇందిరమ్మ కాలనీ రోడ్డు

పోడూరు : పెనుమదం గ్రామంలో ఉన్న పెదపేట ఇందిరమ్మ కాలనీలో వర్షాకాలం వస్తే రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. దీంతో కాలనీవాసులు రోడ్ల దుస్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసినపుడు రోడ్ల మీద మోకాలు లోతు వరకు నీళ్లు ఉండిపోతున్నాయి. డ్రెయిన్‌లు లేకపోవడంతో నీళ్లు నిల్వ ఉండిపోయి విపరీ తంగా దోమలు, ఈగలు పెరిగిపోవడంతో ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇక్కడ ఇందిరమ్మ కాలనీ ఏర్పాటు చేసి 122 మంది పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చారు. మొదట్లో ఎర్ర కంకరతో రోడ్లు వేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రోడ్లు వేసిన దాఖలాలు లేవు. అంతేకాకుండా కాలనీలో ఎలాంటి మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదు. డ్రెయిన్‌లు నిర్మాణం, సిమెంట్ రోడ్లు నిర్మాణం ఏమీ చేపట్టకపోవడంతో కాలనీలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చం దంగా తయారయింది. కాలనీలో రోడ్లు గోతులు గొప్పులుతో అధ్వానంగా ఉన్నాయని, వర్షాకాలంలో నీళ్ల నిల్వ ఉండిపోయి నానా అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు అనేక పర్యాయాలు పాలకులకు, అధికారులకు మొర పెట్టుకున్నా స్పందించిన దాఖలాలు లేవు. వర్షాకాలంలో రోడ్లపై నీళ్ల నిల్వ ఉండిపోయి వస్తున్న దుర్వాసన భరించలేకపోతున్నామని, దోమలు, ఈగలు పెరిగిపోయి వ్యాధుల బారిన పడుతున్నామని కాలనీ ప్రజలు వాపోతున్నారు. పాలకులు, అధికారులు స్పందించి కాలనీలో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్‌లు నిర్మించి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



వర్షం నీటితో బురదమయంగా ఉన్న రోడ్డు

నేరము-శిక్ష



హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపితే రూ.100 జరిమానా

ఏజీఎస్ మూర్తి, ఎస్సై, ఆచంట

హెల్మెట్ ధరించకుండా వాహనాన్ని నడిపితే పోలీసు సెక్షన్ 129/177 ప్రకారం కనీసం రూ.100 అపరాధ రుసుము విధిస్తాం. వాహనదారుడు ప్రవర్తన, వేగం పరి గణలోకి తీసుకుని రూ.100 నుంచి రూ.500 వరకు అపరాధ రుసుము విధించవచ్చు. ఈ మొత్తాన్ని మీసేవా కేంద్రాలు ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించాలి. వాహనదారుడు దురుసుగా ప్రవర్తించినా, పోలీసులు వాహనాన్ని ఆపినపుడు ఆగకుండా వెళ్లినా కేసు నమోదు చేసి కోర్టుకు పంపించే అధికారం ఉంది. వాహనాన్ని నడిపే ప్రతీ ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.

● ఆచంట

59 మంది ఎంపిక

పెనుగొండ : స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూల్లో 59 మందిని ఎంపిక చేసినట్లు ఎంపీడీవో డీవీఎస్ పద్మిని తెలిపారు. పెనుగొండ మండలం పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ఎస్సీ కార్పొరేషన్‌కు 17 మంది, బీసీ కార్పొరేషన్‌కు 18 మంది, కాపు కార్పొరేషన్‌కు 23 మంది, ఎస్టీ కార్పొరేషన్‌కు ముగ్గురిని ఎంపిక చేశారు.

రేపు ఇంటర్వ్యూలు

పెనుమంట్ర : స్వయం ఉపాధి సోపానంలో 2017-18 సంవత్సరానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ కాపు, ముస్లిం కార్పొరేషన్‌లు మంజూరు చేసే రుణాలకు మల్లిపూడి బ్యాంకు ఆఫ్ బరోడా పరిధిలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల 21న ఉదయం పది గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహి స్తామని ఎంపీడీవో బొలిశెట్టి రాంప్రసాద్ తెలిపారు.

సినిమా గైడ్

ఆచంట :
కళ్యాణ చక్రవర్తి — **లై**
వల్లూరు :
విజయకృష్ణ — **జయ జానకి నాయక**
పెనుగొండ :
వినర్వా — **డీజే**

చంద్రన్న బీమాతో ధీమా

పెనుగొండ : ఆపదలో ఉన్న ప్రతీ కుటుంబాన్ని ఆదుకుని చేయూత నివ్వడానికే చంద్రన్న బీమాను ప్రవేశ పెట్టి ఎన్నో పేద కుటుంబాలకు ఆసరాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిలిచారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. తామరాడకు చెందిన కానూరి భద్రమ్మకు చంద్రన్న బీమా ద్వారా మంజూరైన 5 లక్షల రూపా యల నగదును ఆయన అందజేశారు. ఎన్‌ఎఫ్‌బీఎస్ ద్వారా చిక్కాల రుక్మిణికి వచ్చిన సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుబ్బల కృష్ణవేణి, ఎంపీటీసీ కట్టా దుర్గాభవాని, యువత అధ్యక్షుడు కట్టా గణేష్, టీడీపీ అధ్యక్షుడు మామాజీ, గుబ్బల వెంకటేశ్వరరావు, మామిడిశెట్టి సత్యనారాయణ, రాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా చెక్కును అందజేస్తున్న మంత్రి పితాని

వాయిదా పడిన ఎలుకల నిర్మూలన కార్యక్రమం

పోడూరు : రెండు రోజులు నుంచి కురుస్తున్న వర్షాలకు పోడూరు, మినిమించిలిపాడు, పండితవిల్లూరు తదితర గ్రామాల్లో ముంపునకు గురైన వరి పొలాలను పాలకొల్లు వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు ఎల్‌బివి.సత్యనారాయణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో వరి దుబ్బులు ఏపుగా పెరిగినందున ఎలుకలు ఆవరించే అవకాశం ఉందని, 18, 19 తేదీల్లో సామూహిక ఎలుకలు నివారణ చేపట్టాల్సి ఉండగా వర్షాలు కారణంగా కార్యక్రమాన్ని వాయిదా వేశామని అన్నారు. పొలాల్లో వరి దుబ్బులు వర్షాలు కారణంగా నీటితో నిండి పోయాయన్నారు. వరి పొలాల్లో నీటిని బయటకు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఏడీఏ సత్యనారాయణ ఆదేశించారు. సామూహిక ఎలుకల నివారణతోనే పంట దిగు బడులు సాధించవచ్చని పర్యటనలో ఆయన రైతులకు వివరించారు. వర్షాలు తగ్గిన వెం టనే సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. కార్యక్రమం ఎప్పుడు చేపడతామన్నది గ్రామాల్లో టాం టాం ద్వారా రైతులకు తెలియపరుస్తామని ఏడీఏ సత్యనారాయణ తెలిపారు. ముంపునకు గురైన వరి పొలాలను ఆయన పరిశీలించి రైతులకు సలహాలు, సూచ నలు చేశారు. ఆయన వెంట మండల వ్యవసాయశాఖాధికారి టి.సత్యానందం, విస్తరణాధికారి డి.శేషు కుమార్ ఉన్నారు.



వరిపొలాలను పరిశీలిస్తున్న
పాలకొల్లు వ్యవసాయశాఖ ఏడీఏ సత్యనారాయణ

పండితవిల్లూరులో తాటాకిళ్లు దగ్ధం

పోడూరు : మండలంలోని పండితవిల్లూరు శివారు అశోక్‌నగర్‌లో శనివారం సాయంత్రం సంభవించిన అగ్ని ప్రమాదంలో మూడు పోర్షన్‌ల తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమైంది. విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమై ఇళ్లల్లో ఉన్న సామగ్రి అంతా అగ్నికి ఆహుతైంది. తాటాకింట్లో నివాసం ఉంటున్న కేదాశి సూర్యకాంతం, కేదాసి శామ్యూల్, కేదాశి విద్యాసాగర్ కుటుంబాలు కట్టు బట్టలుతో మిగిలాయి. పాలకొల్లు ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో రూ.2 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని ఫైర్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు. గ్రామ సర్పంచ్ కొరిపల్లి రామచంద్రరావు(రాము) సంఘటనా స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. బాధితులకు అన్ని విధాలా న్యాయం చేస్తామని సర్పంచ్ రాము అన్నారు. ఆర్ఐ అన్నపూర్ణ, వీఆర్వో బొమ్మన శ్రీనివాసరావులు బాధితులు నుంచి వివరాలు సేకరించారు. అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు సర్పంచ్ కొరిపల్లి రామచంద్రరావు బియ్యం పంపిణీ చేశారు.



అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన తాటాకిళ్లు

నేటి సమాచారం..

నేడు మంత్రి పితానిచే వనం-మనం

ఆచంట: వనం-మనం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని పెదమల్లం గ్రామంలో మొక్కలు నాటాతామని, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పితాని సత్యనారాయణ వస్తున్నారని ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు.

నేడు ఉచిత కేన్సర్ వైద్య శిబిరం

పెనుగొండ : కమ్యూనిస్ట్ యోధుడు స్వర్గీయ వాసంశెట్టి వీరన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడ నాగార్జున కేన్సర్ ఆస్పత్రి సౌజన్యంతో పెనుగొండలో ఆదివారం ఉచిత కేన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ వాసంశెట్టి చంద్రశేఖర అజాద్ తెలిపారు. రెడ్డి కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. శిబిరాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు, డాక్టర్ బీవీఎస్ సూర్యనారాయణరాజు ప్రారంభిస్తారని తెలిపారు. కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్ కోట, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ బి.శారదాంబ, జనరల్ వైద్యనిపుణులు డాక్టర్ వైఎస్ఎన్ ప్రసాద్‌లు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

రేపు ఫుడ్ కమిటీ సమావేశం

పెనుగొండ : పెనుగొండ మండల ఆహార సలహా మండల సంఘ సమావేశం ఈనెల 21న నిర్వహిస్తున్నామని తహసీల్దార్ బొడ్డు శ్రీనివాసరావు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు ఆర్డీవో బి.శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తారన్నారు.



విద్యార్థునులకు యూనిఫాం అందజేస్తున్న దృశ్యం

విద్యార్థునులకు యూనిఫాం అందజేత

పెనుగొండ : సమాజం విద్యతోనే అభివృద్ధి సాధిస్తుందని వడలి సర్పంచ్ పీతల మంజుల అన్నారు. వడలి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు శనివారం యూనిఫాంలను సర్పంచ్ మంజుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పెనుగొండ భాస్కరరావు, ఎస్ఎంసీ చైర్మన్ మడ్డు వెంకటనాగశ్రీ, ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావు, వేండ్ర శ్రీహరి, మిడతాని రామలింగేశ్వరరావు, కుమారస్వామి, ఎన్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





సారె సమర్పిస్తున్న దృశ్యం

మావుళ్లమ్మకు సారె అందజేత

భీమవరంటౌన్ : శ్రావణమాసం సందర్భంగా మావుళ్లమ్మ అమ్మవారికి శనివారం గన్నాబత్తుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పసుపు, కుంకుమ, గాజులు, చీర, వివిధ రకాల స్వీట్లు, పండ్లతో సారెను అందజేశారు. ఆలయానికి వచ్చిన వారికి దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. దాతలు ముందుగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేయించుకోగా శ్రీనివాస్ కుటుంబసభ్యుల పేరిట ఆలయ అర్చకులు పూజలు చేసి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం సారెను అమ్మవారికి సమర్పించారు.

22వ వార్డు భక్తులు

మావుళ్లమ్మ అమ్మవారికి 22వ వార్డు భక్తులు శ్రావణమాస సారెను అందజేశారు. ఆలయ అర్చకుడు ప్రత్యేక పూజలు నిర్వహించి సారెను అమ్మవారికి సమర్పించారు. దేవస్థానం తరుపున భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కారుమూరి సత్యనారాయణమూర్తి, ధర్మకర్తలు శిరిగినీడి చంద్రశేఖర్, అడ్డాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి నామాన్ని అందజేస్తున్న దేవస్థానం చైర్మన్ వేగేశ్న రంగరాజు

అన్నపూర్ణదేవికి బంగారు నామం బహూకరణ

భీమవరంటౌన్ : పంచారామక్షేత్రమైన గునుపూడిలోని సోమేశ్వర జనార్ధనస్వామి వారి ఆలయంలో ఉన్న అన్నపూర్ణదేవికి దేవస్థానం చైర్మన్ వేగేశ్న రంగరాజు బంగారు నామాన్ని తయారు చేయించారు. కాసు బంగారంతో తయారు చేయించిన నామాన్ని శనివారం అమ్మవారికి సమర్పించారు. ఆలయ అర్చకులు కందుకూరి సోంబాబు, చెరుకూరి రామకృష్ణలు సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సినిమా గైడ్

అన్నపూర్ణ	జయ జానకి నాయక
పద్మాలయ కాంప్లెక్స్ :	ఆనందో బ్రహ్మ, లై
నటరాజ్	నేనే రాజు నేనే మంత్రి
కిషోర్ హబ్	ఫిదా, నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి కాంప్లెక్స్ :	జయ జానకి నాయక, లై
గీతా మల్టీప్లెక్స్ :	నేనే రాజు నేనే మంత్రి, లై, జయ జానకి నాయక, ఆనంతోబ్రహ్మ

రూ.22 లక్షలతో దోమల నివారణ

భీమవరంటౌన్ : భీమవరం మునిసిపాలిటీలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఫాగింగ్, ఆలయిల్ బాల్స్ వంటి చర్యలకు రూ.22 లక్షలు వెచ్చిస్తున్నారు. ఇప్పటికే ఇందులో సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు చేశారు. కొనుగోలు చేసిన సామగ్రితో నివారణ చర్యలు చేపట్టారు. గుడ్డ దశలోనే దోమల నివారణకు ఆయిల్ స్ప్రేయింగ్ చేస్తున్నారు. పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాలను పూడ్చాలని ఇప్పటికే యజమానులకు నోటీసులు జారీ చేశారు. కొన్ని స్థలాలను మునిసిపల్ అధికారులు పూడుస్తుండగా మరికొన్ని స్థలాలను యజమానులు పూడ్చుకునే విధంగా చర్యలు తీసుకున్నారు. ఇంత చేస్తున్నా దోమల భాధ పట్టణవాసులకు తప్పటం లేదు. ప్రతీ శనివారం



ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి దోమల నివారణపై మురికివాడలల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

చరిత్ర వైభవానికి చిహ్నాలు ఛాయా చిత్రాలు

భీమవరంఅర్బన్ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో భీమవరం ఏరియా ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ చవ్వాకుల ప్రసాద్ మాట్లాడుతూ చరిత్ర వైభవానికి చిహ్నాలు ఛాయా చిత్రాలని, ఫొటోగ్రాఫర్స్‌కు ప్రభుత్వపరంగా సహకారం అందిస్తామన్నారు. మునిసిపల్ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు మాట్లాడుతూ ప్రతీ రంగానికి ఫొటోగ్రాఫర్స్ అవసరం ఎంతైనా ఉందని, ఫొటోగ్రాఫర్స్‌కు కూడా మునిసిపల్ పరిధిలో బ్యాంకు రుణాలు కూడా ఇవ్వడానికి కృషి చేస్తామని తెలిపారు. 22 సంవత్సరాలుగా ఫొటోగ్రాఫర్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్న సంఘ సేవకుడు చెరుకువాడ రంగసాయి అభినందనీయులన్నారు. భీమవరం ఏరియా ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి వీరాబాబీ మాట్లాడుతూ 86 ఏళ్ల ఫొటోగ్రఫీ చరిత్రకు భీమవరం పట్టణంలో పునాది వేసిన గంటా శ్రీరామమూర్తి సోదరులను మరిచిపోలేమని, మా అసోసియేషన్‌కు మునిసిపాలిటీ పరిధిలో స్థలం కేటాయించాని కోరారు. అనంతరం సర్ సీవీ రామన్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు రామాయణం శివ, గంటా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ప్రపంచ ఫొటోగ్రఫీ డే నిర్వహిస్తున్న దృశ్యం

నిత్యాన్నదానానికి విరాళం

భీమవరంటౌన్ : మావుళ్లమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి పట్టణానికి చెందిన పెన్మెత్స సత్యవెంకట సుబ్రహ్మణ్యం, సోనికా దంపతులు రూ.25వేలు విరాళంగా అందజేశారు. ఆలయానికి వచ్చిన దాతలు అమ్మవారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు కుటుంబసభ్యుల పేరిట పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. దాతలకు దేవస్థానం తరుపున శేషవస్త్రాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం విరాళాన్ని దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కారుమూరి సత్యనారాయణమూర్తికి దాతలు అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు శిరిగినీడి చంద్రశేఖర్, అడ్డాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నగదును అందజేస్తున్న దాతలు

ప్రయాణికుడికి పర్సు అందజేసిన కండక్టర్

భీమవరంటౌన్ : ఆర్టీసీ బస్సులో నగదుతో ఉన్న పర్సును పోగొట్టుకున్న వ్యక్తికి శనివారం డిపోలో అందచేశారు. దీనికి సంబంధించి ఆర్టీసీ సీఐ ఎన్‌వీ ప్రసాద్‌బాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామానికి చెందిన విల్లూరి యాకోబు ఈనెల 15వ తేదీన వీరవాసరంలో పాలకొల్లు నుంచి భీమవరం వస్తున్న బస్సు ఎక్కాడు. జేబులో పర్సు పడిపోవడాన్ని చూసుకోకుండా బస్సు దిగి వెళ్లిపోయాడు. ఆర్టీసీ కండక్టర్ కోలాతి కరుణాకర్‌కు పర్సు దొరకడంతో దాన్ని నిజాయితీతో ఆర్టీసీ అధికారులకు అప్పగించాడు. పర్సులో ఉన్న చిరునామా ఆధారంగా అధికారులు యాకోబుకు ఫోన్ చేశారు. శనివారం కార్యాలయానికి వచ్చిన యాకోబు పర్సును తీసుకున్నాడు. పర్సులో రూ.10,675లతో పాటు ఏటీఎం కార్డులు, పాన్‌కార్డులు ఉన్నాయని అన్నారు. నిజాయితీతో పర్సును అప్పగించిన కండక్టర్ కరుణాకర్‌ను పలువురు అధికారులు, సహచర సిబ్బంది అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఏడీసీ ఏటీ రాజు, వైవీరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రయాణికుడికి పర్సును అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు



ఛాన్సలర్ జోసఫ్ పాలంకి నుంచి గౌరవ డాక్టరేట్ స్వీకరిస్తున్న పిల్లా విక్టర్ దేవరాజ్ (ఎడమ వైపు నల్లకోటు)

విక్టర్ దేవరాజ్‌కు గౌరవ డాక్టరేట్

భీమవరం : రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి, సంఘ సేవకుడు, మదర్ థెరిస్సా ఇంటర్నేషనల్ ఎలియన్స్‌క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ పిల్లా విక్టర్ దేవరాజ్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఆగష్టు 15వ తేదీన హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ది న్యూ లైఫ్ థియోలాజికల్ కాలేజ్ నుంచి డాక్టరేట్ పొందారు. ఛాన్సలర్ డాక్టర్ జోసఫ్ పాలంకి, ప్రిన్సిపాల్ అండ్ రిజిస్ట్రార్ డాక్టర్ బి.సాల్మన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. పిల్లా విక్టర్ దేవరాజ్ ఇప్పటికే పలు సేవా కార్యక్రమాల్లో అవార్డులు అందుకున్నారు. తాజాగా అమెరికాలోని న్యూయార్క్ యూనివర్శిటీ ఆఫ్ సెమినరీ ఆధ్వర్యంలో డాక్టరేట్ పొందడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని దేవరాజ్ తెలిపారు. ఆయనకు అవార్డు ఇవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీలు గోకరాజు గంగరాజు, తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే రామాంజనేయులు, చైర్మన్ చినబాబు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

విష్ణు ఫార్మసీలో ముగిసిన వర్క్‌షాపు

భీమవరంఎడ్యుకేషన్ : విష్ణు కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో హ్యాండ్లింగ్ ఆఫ్ అనలిటికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ అండ్ గ్రీన్ కెమికల్ టెక్నిక్స్ అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాపు ముగింపు సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టూడెంట్ టెక్నికల్ కో-ఆర్డినేటర్ రామాంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకుని ఉద్యోగాకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. ప్రతీ పరికరం ఏ విధంగా పని చేస్తుందన్న నైపుణ్యాన్ని విద్యార్థులు తప్పనిసరిగా అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు ముందుగా క్రమశిక్షణ, సమయపాలన ఏర్పర్చుకున్నప్పుడే చదువులో అత్యధిక మార్కులు సాధించగలరని అన్నారు. ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించాలంటే సబ్జెక్టుపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం పేపర్ ప్రజంటేషన్ తదితర వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ బసవరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాలు పంపిణీ

భీమవరంఅర్బన్ : పేద్రజలకు, ఆదపలో ఉన్న వారిని ఆదుకోవడం మానవ ధర్మమని, ప్రతీ ఒక్కరూ తమ వంతు పేదలకు సహాయం అందించాలని దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గంటా సుందరకుమార్ అన్నారు. పాల్ జీఎన్ మూర్తి, బిషప్ గంటా జాన్ బెంటన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం 13వ వార్డులో 60 మంది పేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

వక్ఫ్ భూమి వేలం హక్కుల వాయిదా

వీరవాసరం : నందమూరుగరువు పంచాయతీ పరిధిలో ఉన్న వక్ఫ్ బోర్డు వ్యవసాయ భూమి కౌలు హక్కుల వేలం వాయిదా పడింది. ఈనెల 23న తిరిగి వేలం ద్వారా కౌలు హక్కులు నిర్ణయించనున్నారు. శనివారం 2.68 ఎకరాల సాగుభూమి కౌలు హక్కుల వేలం వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ షేక్ నూర్ సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వక్ఫ్ భూమి చుట్టూ ఉన్న పంట భూములలో వరి నాట్లు పూర్తి కావడంతో వక్ఫ్ భూమి కౌలు వేలం హక్కులు కోసం రైతులు ముందుకు రాలేదు. ఈ పంటకు సంబంధించి సాగు జాప్యమైందని తెలియజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ డి.రాజు, డీటీ వివిఎల్‌దేవర, ఆర్ఐ సుధీర్, వీఆర్వోలు హాజరయ్యారు.


ఉపాధ్యాయులకు సత్కరించిన గ్రామస్థులు

ఉపాధ్యాయులకు సన్మానం

రాయకుదురు(వీరవాసరం) : ప్రభుత్వ ఉద్యోగులకు విధి నిర్వహణలో బదిలీలు తప్పనిసరని సర్పంచ్ విప్పర్తి సౌదామణి అన్నారు. రాయకుదురు ప్రాథమిక పాఠశాల-1లో హెచ్ఎంగా పని చేసి బదిలీ అయిన కుసుమే ఆనందరావు, టీచరు మెట్టు జయలలితను శనివారం ఆయా ప్రాంతవాసులు సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ సౌదామణి ప్రసంగించారు.

ప్రశంసా పత్రాలు అందజేత

భీమవరం : తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని టీడీపీ గ్రామ, మండలం, వార్డు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులకు తణుకు శివారు తేతలిలో ఏర్పాటు చేసిన పార్టీ నాయకత్వ శిక్షణా శిబిరం 12వ బ్యాచ్‌లో పట్టణ టీడీపీ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఇందుకు గాను శిబిరం ముగింపులో వారికి గుర్తింపు పత్రాలను అందజేశారు. శిక్షణ శిబిరానికి హాజరైన వారిలో పట్టణానికి చెందిన టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు తోట భోగయ్య, ఉప్పులూరి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు సతివాడ హరిబాబు, ప్రచార కార్యదర్శి రావూరి వెంకటకృష్ణఅప్పారావు, తదితరులు ఉన్నారు. మొదటి బ్యాచ్‌గా శిక్షణ పొందిన వారికి ప్రశంసా పత్రాలను డీసీసీబీ ఛైర్మన్ ముత్యాల వెంకటరత్నం అందజేశారు.

టీడీపీ మండల సమావేశం

వీరవాసరం : ప్రజల ముందు ధైర్యంగా వెళ్లగలిగేది టీడీపీ మాత్రమేనని టీడీపీ వీరవాసరం మండల అధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ(దాసు)అన్నారు. శనివారం వీరవాసరంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మండల సమావేశం నిర్వహించారు. మండలంలో బూత్ కమిటీలను నియమించాలని నిర్ణయించారు. గ్రామ స్థాయిలో టీడీపీ సమావేశాలను ప్రతి నెలా నిర్వహించాలని నివేదికను మండల, జిల్లాస్థాయి కమిటీలకు తెలియజేయాలని తెలియజేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆదిరెడ్డి శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్లు నూకల అప్పాజీ, గొలగాని సత్యనారాయణ, దంపనబోయిన అప్పారావు, సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షుడు యరకరాజు వెంకట సుబ్రహ్మణ్యంరాజు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ :

వీరవాసరం :
వీరహనుమాన్ — లై
రామకృష్ణ (కొణితివాడ) — జయజానకీ నాయక

రియల్ చలనం..!

అమ్మకాలు, కొనుగోలు లేకపోయినా..
లే అవుట్... రహదారుల పనులు వేగం

రియల్ ఎస్టేట్ భూముల్లో కదలిక వచ్చింది. పెద్ద నోట్ల రద్దు తరువాత భూముల కొనుగోలు, అమ్మకాలు లేక స్తబ్ధతగా ఉన్న రియల్ రంగంలో చలనం కనబడుతోంది. గడచిన తొమ్మిది నెలలుగా రియల్ వ్యాపారులు క్రయ, విక్రయాలు జరిపింది వేళ్ళ మీద లెక్కించవచ్చు. దీనికి తోడు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువ పెంచింది. దీంతో పట్టణాలు, గ్రామీణ ప్రాంత భూములకు సంబంధించి 20శాతం రిజిస్ట్రేషన్ విలువ పెరిగింది. పెరిగిన భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు ఆగస్టు ఒకటి నుంచే అమలులోకి వచ్చాయి. ఒకటికి ముందు విలువ పెరుగుతుందని హడావిడిగా రిజిస్ట్రేషన్లు కొనసాగించినా వాటిలో లే అవుట్లు, రియల్ భూముల రిజిస్ట్రేషన్లు అంతంత మాత్రమే.

అనుమతులు ఎక్కడ..!

ప్రధాన రహదారులను చేర్చి రియల్‌కు అనుకూలంగా ఉన్న భూములను ఎక్కడికక్కడే కొనుగోలు చేశారు. లే అవుట్‌కు అనుకూలంగా మార్చుకునేలా భూబదలాయింపు ఫీజులను చెల్లించి వేసవిలో మట్టి పూడికలను పూర్తి చేశారు. నిబంధనల మేరకు లే అవుట్ చేయాలని సన్నాహాలు చేశారు. అయితే అనుమతులతో నిమిత్తం లేకుండానే భూములను లే అవుట్ చేస్తున్నారు. భూమి ధరలను బట్టి, అనుమతుల పరిశీలన లేకుండానే క్రయ విక్రయాలకు సిద్ధమవుతున్నారు.

విక్రయాలకు స్థలాలు సిద్ధం...

ఈ వేసవిలో మట్టి పూడికలు చేసిన భూములను లే అవుట్‌గా నిర్మించి స్థలాలను విక్రయాలకు సిద్ధం చేస్తున్నారు. భూములను సుందరీకరణ చేసే దిశగా పనులు ప్రారంభించారు. కాలువ గట్లను చేర్చి ఉన్న భూమి, స్థలాలకు వెళ్ళేందుకు వంతెనల నిర్మాణాలు చేపట్టారు. లే అవుట్ స్థలాలకు రహదారుల నిర్మాణం, గార్డెనింగ్ పనులు సాగిస్తున్నారు.

- వీరవాసరం


నవుడూరులో రహదారులు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం పై అవగాహన

భీమవరం క్రైం : నివాసాలకు తాళాలు వేసి ఎవరైనా ఊరు వెళితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించేందుకు కొత్తగా లాక్డ్‌హౌస్ మోనిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్ఎంఎస్)అందుబాటులోకి తీసుకువచ్చామని భీమవరం వన్ టౌన్ సీఐ డి.వెంకటేశ్వరరావు అన్నారు. లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టంపై శనివారం వెంకయ్యనాయుడు వీధిలోని గంధం అపార్ట్‌మెంట్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దొంగతనాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఎల్‌హెచ్ఎంఎస్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌ను మొబైల్‌లో ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. డౌన్‌లోడ్ అయిన వెంటనే ఇంటి యజమాని పేరు, అడ్రస్‌ను, ఫోన్ నెంబరును అందులో పొందుపరిచి ఎప్పుడైనా ఊరు వెళ్ళే సమయంలో దాన్ని పంపించాలన్నారు. చేయాలన్నారు. దాని ద్వారా అది సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందుతుందన్నారు. ఆ సమాచారాన్ని బట్టి పోలీసులు ఇంటికి వచ్చి అధునాతనమైన టెక్నాలజీతో ఉన్న కెమెరాలను ఇంట్లో అమరుస్తారని చెప్పారు. ఎవరైనా దొంగలు చొరబడి దొంగతనాలకు పాల్పడితే అది కాల్ సెంటర్‌కు సమాచారం వెళుతుందని చెప్పారు. దీంతో సంబంధిత స్టేషన్ అధికారులకు కాల్ సెంటర్ నుంచి సమాచారం వస్తుందని, దీంతో అక్కడి వారు వెంటనే ఆ ఇంటికి వెళ్ళి దొంగలను పట్టుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ యాప్‌ను ప్రతీ ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని సీఐ కోరారు.


ఆర్టీవో రమేష్‌కుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఆర్టీవో రమేష్‌కుమార్‌కు సన్మానం

భీమవరం క్రైం : జిల్లాలో ఉత్తమ ఆర్టీవోగా అవార్డు సాధించిన భీమవరం ఆర్టీవో జె.రమేష్‌కుమార్‌ను శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయంలో సన్మానించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజిలెన్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు(ఏలూరు) మాట్లాడుతూ నిర్దిష్ట భావాలతో వృత్తిధర్మాన్ని పాటిస్తూ పని చేస్తున్న రమేష్ కుమార్‌కు అవార్డు రావడం విశేషమన్నారు. వాకర్స్ అసోసియేషన్ నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు(పెన్నాడ శ్రీను) రమేష్ సేవలను కొనియాడారు. రంగసాయి మాట్లాడుతూ ఆర్టీవో రమేష్ వృత్తి రీత్యా రవాణా శాఖలో వున్న ప్రవృత్తి సామాజిక సేవకే అంకితమయ్యారన్నారు. కార్యక్రమంలో కెపిఎస్ఎన్ రాజు, సత్తిబాబు, శ్రీనివాసా ఫైనాన్స్ రాము, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

వీరవాసరం : సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఏపీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వీరవాసరం అంబేద్కర్ కమ్యూనిటీహాల్ నందు మిలియన్ మార్చ్‌పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో సెప్టెంబరు 1న విజయవాడలో జరిగే మిలియన్ మార్చ్ కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించారు. విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ దీపచంద్, చిత్రంలో ఎమ్మెల్యే అంజిబాబు, తదితరులు

ఆక్వాకు ఎస్‌బీఐ చేయూత

ఎస్‌బీఐ రీజనల్ ఆపరేషన్ అండ్ ఫైనాన్స్ మేనేజర్ దీప్‌చంద్

భీమవరం : భారతీయ స్టేట్‌బ్యాంకు వ్యవసాయం, పరిశ్రమల రంగానికి ఎంతో చేయూతనిస్తుందని ఆ బ్యాంకు రీజనల్ ఆపరేషన్ అండ్ ఫైనాన్స్ మేనేజర్ దీప్‌చంద్ అన్నారు. భీమవరం రూరల్ మండలం దిరుసుమర్రులో ఇంటర్నేషనల్ ఆక్వా ఎక్స్‌పోర్టు కంపెనీ సూర్యమిత్ర ఆవరణలో కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన ఏటీఎంను దీప్‌చంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ భీమవరం ప్రాంతీయ శాఖ పరిధిలో రుణాల రికవరీ బాగున్నందున మరిన్ని రుణాలు ఇస్తామన్నారు. ఆక్వా రంగానికి ప్రోత్సాహం అందిస్తామన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ సూర్యమిత్ర 15ఏళ్లలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి ఇప్పుడు కార్మికుల కోసం చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. సూర్యమిత్ర ఛైర్మన్ డాక్టర్ యిర్రింకి సూర్యారావు, కంపెనీ ప్రెసిడెంట్ యిర్రింకి గంగారామ్, ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్టేట్‌బ్యాంకు ఏటీఎంను రీజనల్ మేనేజర్ దీప్‌చంద్, ఎమ్మెల్యే రామాంజనేయులు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం భీమవరం రూరల్ మండలం దిరుసుమర్రులో సూర్యమిత్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

● వర్షాలతో నిలిచిన ఎలుకల మందు పంపిణీ

భీమవరం రూరల్ : సామూహిక ఎలుకల నిర్మూలనలో భాగంగా గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ఎలుకల మందు పంపిణీ వర్షం కారణంగా తాత్కాలికంగా నిలిపివేశామని మండల వ్యవసాయాధికారి నారాయణరావు తెలిపారు. వర్షాలు తగ్గిన తరువాత ఎలుకల మందు పంపిణీ చేస్తామని తెలిపారు.

● మహిళ మృతికి కారణమైన ఒకరి అరెస్టు

భీమవరం క్రైం : పురుగుల మందు సేవించి ఈనెల 10న ఆత్మహత్యకు పాల్పడిన రౌతు మణి అనే మహిళ చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మృతి చెందింది. దీనిపై ఆమె కుమార్తె యోహాను అనే వ్యక్తి పై వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన సీఐ డి.వెంకటేశ్వరరావు దర్యాప్తు అనంతరం కారి యోహానును శనివారం అరెస్టు చేశారు.

● 'డీఎన్ఆర్'లో ఫ్రెషర్స్ డే

భీమవరం ఎడ్యుకేషన్ : చదువులో ప్రతిభ కనబరిచినప్పుడే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోగలరని డీఎన్ఆర్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు వెంకటనరసింహరాజు, గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు) అన్నారు. డీఎన్ఆర్ ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ రంగరాజు మాట్లాడుతూ పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారికి బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులతో సమానంగా ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వర్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

● సర్వోదయ పోటీల్లో సివి.రామన్ విద్యార్థి ప్రతిభ

భీమవరం ఎడ్యుకేషన్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయిలో సర్వోదయ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో సర్ సివి రామన్ స్కూల్ విద్యార్థి ఎంఎస్ఎస్ సాయిరాం గెలుపొందినట్టు సర్ సివి రామన్ స్కూల్ డైరెక్టర్లు రమణం రాంబాబు, వరసా రాజా అన్నారు. శనివారం స్కూల్‌లో విద్యార్థిని అభినందించారు.

● ఎన్‌సీసీ ఆఫీసర్ వీరయ్య కెప్టెన్‌గా పదోన్నతి

భీమవరం ఎడ్యుకేషన్ : డీఎన్ఆర్ కళాశాల సీనియర్ డివిజన్ ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ ఏ వీరయ్యకు లెఫ్ట్‌నెంట్ ర్యాంక్ నుంచి కెప్టెన్‌గా పదోన్నతి లభించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ పి.రామకృష్ణంరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వీరయ్య పదేళ్ళ నుంచి ఎన్‌సీసీ ఆఫీసర్‌గా కళాశాలలో పని చేస్తూ, ఎందరో ఎన్‌సీసీ కాడెట్లకు శిక్షణనిస్తూ జాతీయ స్థాయికి కళాశాల కాడెట్లను పంపిస్తున్నారన్నారు.

● పారిశుధ్య పనుల తీరుపై అసంతృప్తి

భీమవరం టౌన్ : పారిశుధ్యపనులు పూర్తిస్థాయిలో అమలు చెయ్యకపోవడంపై మునిసిపల్ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం గునుపూడి ప్రాంతంలో పారిశుధ్యపనులను ఆయన పరిశీలించారు. రోడ్డు పక్కన చెత్తకుప్పలు కనిపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇటువంటి పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

నియోజకవర్గ కన్వీనర్‌గా అప్పారావు

దేవరపల్లి : బీజేపీ నియోజకవర్గ కన్వీనర్‌గా కైరం అప్పారావు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ నియామక పత్రాలను శనివారం అప్పారావుకు అందజేశారు. తరుణంలో తన సమర్థతను గుర్తించి నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించిన జిల్లా అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్టతకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.


అప్పారావును అభినందిస్తున్న కావూరు

బలహీన వర్గాల సంక్షేమానికే టీటీడీ ఆవిర్భావం

అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో బాపిరాజు


ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రారంభించిన బాపిరాజు

గోపాలపురం : బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసమే ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు అన్నారు. శనివారం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. జగన్నాథపురంలో జడ్పీ హైస్కూల్లో అల్లూరి రంగరాజు విగ్రహావిష్కరణ అనంతరం గ్రామానికి చెందిన కోడూరి వరన్న అర్జునుడు, భీమరాజు జ్ఞాపకార్థం మనమడు కోడూరి నాగార్జున ప్రయాణికుల కోసం నిర్మించిన విశ్రాంతి భవనాన్ని, దానిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ముళ్లపూడి బాపిరాజు ఆవిష్కరించారు. అలాగే గోపాలపురంలో రాష్ట్ర రహదారి పక్కన మద్దిపాటి గంగరాజు జ్ఞాపకార్థం నిర్మించనున్న టీడీపీ కార్యాలయానికి భూమిపూజ, జడ్పీ హైస్కూల్లో అదనపు తరగతి గదుల ప్రారంభం, చెరుకుమిల్లిలో అంగన్‌వాడీ భవనం, పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో భాగంగా జగన్నాథపురంలో బీసీలకు రూ.8 లక్షలతో కమ్యూనిటీ భవన నిర్మాణానికి జడ్పీ చైర్మన్ హామీ ఇచ్చారు. అదే విధంగా టీడీపీ కార్యాలయ నిర్మాణానికి తన వంతుగా రూ.లక్ష, విరాళం మండలాధ్యక్షుడు మేర్ని సుధాకర్, రూ.లక్ష, చదలవాడ ప్రసాద్ రూ.10లక్షల విలువైన స్థలాన్ని, ఏఎంసీ చైర్మన్ ముళ్లపూడి వెంకట్రావు రూ.50 వేలు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు రూ.50 వేలు తమవంతు విరాళంగా కార్యాలయ నిర్మాణానికి ప్రకటించారు.కార్యక్రమంలో ఎంపీపీ గద్దే అరుణ కుమారి, జడ్పీటీసీ ఈలి మోహిని పద్మజా రాణి, జడ్పీ వైస్ చైర్మన్ చింతల వెంకట రమణ, ఏఎంసీ చైర్మన్ ముళ్లపూడి వెంకట్రావు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మద్దిపాటి రమేష్, సీనియర్ నాయకులు కొర్లపాటి రాము, ఈలి శరత్ బాబు, నందమూరి సత్యనారాయణ, ఆలపాటి రాజయోగం, కాకర్ల హరే రామకృష్ణ, వైస్ ఎంపీపీ మేర్ని రత్నాజీ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యేష్ఠ శ్రీనివాసరావు టీడీపీ జిల్లా కార్యదర్శి వడ్లమూడి రమేష్, సొసైటీ డైరెక్టర్ దుగ్గిరాల రాంబాబు, జ్యేష్ఠ శ్రీధర్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

దేవరపల్లి : ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం మండలంలోని గాంధీ నగరం గ్రామానికి చెందిన పిట్టిబత్తుల రామలక్ష్మికి సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన రూ.3 లక్షల చెక్కును అందజేశారు. బలహీనవర్గాల వారు దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉంటే వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. ప్రజలు ఉపయోగించుకోవచ్చని ఆయన కోరారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తాము బడుగు, బలహీనవర్గాలను ఆదుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో గాంధీ నగరం ఉప సర్పంచ్ సూరిబాబు పాల్గొన్నారు.

పారదర్శకంగా సోపానం ఇంటర్వ్యూలు

ద్వారకా తిరుమల : స్వయం ఉపాధి సోపానం దరఖాస్తుదారులకు పారదర్శకంగా ఇంటర్వ్యూలు నిర్వహించామని ఎంపీడీవో కె.వాణి తెలిపారు. మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపులకు సంబంధించి ఆన్‌లైన్ ద్వారా 2 వేల 70 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. శనివారం ఆయా బ్యాంకులకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నవారికి ఎంపీడీవో కార్యాలయంలో బ్యాంకు మేనేజర్లతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీలకు 243, కాపులకు 100, బీసీలకు 89, మైనార్టీలకు 4, ఎస్టీలకు 5 యూనిట్లకు సంబంధించిన రుణాలు మంజూరు చేయాల్సి ఉందని తెలిపారు.

నేరము శిక్ష



ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదు

వి.చంద్రశేఖర్, ఎస్ఐ, అనంతపల్లి

"విద్యార్థుల పట్ల ర్యాగింగ్‌కు పాల్పడిన, సహకరించిన వారిపై ర్యాగింగ్ నిరోధక చట్టం 1997 ప్రకారం జీవిత ఖైదీ, 10 ఏళ్ల జైలు, రూ.50వేలు జరిమానా విధిస్తారు.ఒక స్టూడెంట్‌ను వేధించిన, ఇబ్బంది పెట్టినా ఆరు నెలలు జైలు శిక్ష, రూ. వెయ్యి జరిమానా విధిస్తారు. స్టూడెంట్‌పై దౌర్జన్యం చేసినా.. నిర్బంధించినా రెండేళ్ల జైలు, రూ.5వేల జరిమానా, స్టూడెంట్‌ను కిడ్నాప్ చేస్తే ఐదేళ్ల జైలు, 10వేలు జరిమానా విధిస్తారు. ఇటువంటి చర్యలకు పాల్పడకుండా సక్రమంగా విద్యనభ్యసించాలి."

● నల్లజర్ల

నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	11.00	17.00
50 కేజీల బస్తా..		
	550	850

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

త్రినాథ్	నేనే రాజు నేనే మంత్రి
రామనాథ్	జయ జానకీ నాయకా

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	లై

అనంతపల్లి :

అన్నపూర్ణ	లై


ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

తపాలా ఉద్యోగుల ఆందోళన

ద్వారకా తిరుమల : అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగులు తమకు పెంచిన జీతాలను విడుదల చేయాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు ద్వారకా తిరుమల తపాలా కార్యాలయం వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. దేశవ్యాప్తంగా ఈ నెల 16 నుంచి అఖిలభారత గ్రామీణ తపాలా ఉద్యోగులు నిర్వధిక సమ్మె నిర్వహించారు. మహేష్‌చంద్ర కమిటీ ఏడాది క్రితం ఇచ్చిన రిపోర్టు ప్రకారం విడుదల చేయాలని తెలిపారు. అలాగే గ్రామీణ తపాలా ఉద్యోగులకు 8 గంటలు పని కల్పించాలని, హైకోర్టుల తీర్పులను అనుసరించి టార్గెట్ పేరుతో వేధింపులు మానుకోవాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డివిజన్ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు, జంగారెడ్డిగూడెం బ్రాంచి కార్యదర్శి వీరాస్వామి, ద్వారకా తిరుమల బ్రాంచి తపాలా ఉద్యోగి మేడిశెట్టి శంకర్‌రావు, కెవిఎస్ఎన్ మూర్తి, తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.


విద్యార్థినికి సాయం అందజేస్తున్న గోపాలపరాజు

విద్యార్థినికి విశ్రాంత ఉపాధ్యాయుడి సాయం

నల్లజర్ల : ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థిని ముత్యాల భారతీకి తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు చింతలపాటి గోపాలరాజు తల్లిదండ్రులు చింతపాటి సూరపరాజు, పుల్లమ్మ జ్ఞాపకార్థం రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. శనివారం నల్లజర్ల హైస్కూల్లో విద్యార్థినికి నగదు అందించారు. కార్యక్రమంలో నల్లజర్ల మండల మానవత సమన్వయ కమిటీ చైర్మన్ కండెపు వెంకట సూర్య నారాయణ, మానవత జిల్లా కోశాధికారి తాడేపల్లి మోహన్ రావు, అధ్యక్షుడు కె.వెంకట దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు టీడీపీ నియోజకవర్గ సమావేశం

గోపాలపురం : టీడీపీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్టు మండల తేదేపా అధ్యక్ష, కార్యదర్శులు మేణ్ణి సుధాకర్, ముప్పిడి అశోక్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక ఏఎంసీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరవుతున్నారన్నారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

నల్లజర్ల : దూబచర్ల సంఘమిత్ర విద్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించనున్నట్టు స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎన్.పి.స్వామి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో నేత్ర పరీక్ష, షుగర్, బీపీ, గుండె బరువు, ఆయాసం, ఛాతి నొప్పి, గుండె దడ, స్కానింగ్ గుండె పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. అవసరమైన వారికి మందులు, ఉచితంగా అపరేషన్‌లు చేయిస్తామన్నారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి రాజులపాటి ఆదినారాయణ, కోశాధికారి గులివిందుల మోహన్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ అంబటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్యాస్ పైపులైన్లు వేయడానికి అనుమతి

ద్వారకా తిరుమల : గెయిల్ గ్యాస్ పైపులైన్లు వేయడానికి గతంలో ఎం.నాగులపల్లి గ్రామానికి చెందిన రైతు శేషగిరిరావు అంగీకరించక కోర్టును ఆశ్రయించారని తహసీల్దార్ సుజాత తెలిపారు. ఈ నేపథ్యంలో కోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో గెయిల్ కాంపిటెంట్ అథార్టీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్.సుగుణకుమారి, ద్వారకా తిరుమల తహసీల్దార్ సుజాత, ఎస్ఐ ఐ.వీర్రాజు సమక్షంలో ఆ భూమిలో శనివారం పైపులైన్లు అమర్చారు. ఆదివారం పైపులైన్ల జాయింట్లను కలుపుతామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ జీడీసీసీఎం శివప్రసాద్, గెయిల్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ద్వారకా తిరుమల : వేంకటేశ్వరస్వామి అన్నదాన ట్రస్టుకు తణుకు మండలం సజ్జాపురం గ్రామానికి చెందిన కరుటూరి వెంకట్రావు, శ్రీలక్ష్మీపేరున లక్షా 116 రూపాయలను విరాళంగా అందజేసినట్టు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు తెలిపారు. దాతలకు శ్రీస్వామివారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదాలను అందజేశారు.

ఫొటో గ్రాఫర్ల వల్లే మహానుభావుల స్మృతి చిహ్నాలు పదిలం

టీడీపీ జిల్లా నాయకుడు సుంకర దుర్గారావు

దేవరపల్లి : ఫొటో గ్రాఫర్లు లేకపోతే ఎందరో మహానుభావుల స్మృతి చిహ్నాలు మనకు లభించేవి కావని టీడీపీ జిల్లా నాయకుడు సుంకర దుర్గారావు పేర్కొన్నారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని దేవరపల్లి మండల ఫొటో గ్రాఫర్ల ఆధ్వర్యంలో గొల్లగూడెంలోని భారతి వికలాంగ సేవాశ్రమం వద్ద దివ్యాంగులకు భోజనాలు ఏర్పాటు చేశారు.అనంతరం దుర్గారావు, ఎస్ఐ పి.వాసులకు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ఎన్నో అందమైన ఫొటోలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయన్నారు. ఫొటో గ్రాఫర్లు మారుతున్న సాంకేతికతను ఆదర్శంగా తీసుకుని భావితరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. అవకాశాన్ని బట్టి దేవరపల్లిలో ఫొటోగ్రాఫర్లకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తారన్నారు. ఎస్ఐ వాసు మాట్లాడుతూ మండలంలోని ఫొటో గ్రాఫర్లకు గుర్తింపు కార్డులిచ్చామన్నారు. ఫొటో గ్రాఫర్లు బీమా పథకాలను ఉపయోగించుకోవాలన్నారు. చంద్రన్న బీమా వంటి పథకాలను మూకుమ్మడిగా కట్టడం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. అనంతరం అతిథులు ఇరువురు కేక్ కట్ చేసి దివ్యాంగులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికలాంగ ఆశ్రమ నిర్వాహకుడు కాగిత భాస్కరరావు పాల్గొన్నారు.


ఫొటో గ్రాఫర్లను సన్మానిస్తున్న దృశ్యం

భక్తులతో శ్రీవారి ఆలయం కిటకిట

ద్వారకా తిరుమల : వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ అధికంగా ఉంది. శ్రీవారి తలనీలాలు తీర్చుకునే కల్యాణ కట్టల వద్ద క్యూలైన్లు, ప్రసాద విక్రయకేంద్రాలు కిటకిటలాడాయి. భక్తులు శ్రీవారిని త్వరితగతిన దర్శించుకునే వీలుగా అంతరాలయ దర్శనం నిలుపుదలచేసి లఘుదర్శనం ఏర్పాటు చేశారు.స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాదం అందజేరు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు పర్యవేక్షించారు.


కిటకిటలాడుతున్న ఆలయ ప్రాంగణం


ఎక్సైజ్ పోలీసుల అవగాహన ర్యాలీ

బెల్టు షాపుల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

జంగారెడ్డిగూడెం టౌన్ : పేరంపేట గ్రామంలో బెల్టు షాపుల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించినట్టు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీనివాసరావు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ వైబీ భాస్కర్ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సారా తాగడం వల్ల వచ్చే అనర్థాలపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ సత్యవతి, సిబ్బంది పాల్గొన్నారు.

దోమల బీభత్సం

- పట్టణంలో విజృంభిస్తోన్న దోమలు
- నివారణ చర్యలు శూన్యం

జంగారెడ్డిగూడెం టౌన్ : పట్టణంలో దోమలు బీభత్సం సృష్టిస్తున్నాయని బాధితులు వాపోతున్నారు. డ్రైనేజీల నిర్వహణ, దోమల నివారణ చర్యలను అధికారులు పూర్తిగా గాలికి వదిలేశారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారానికి ఒక్కసారి కూడా పలు వార్డుల్లో డ్రైనేజీల పూడికతీత పూర్తిస్థాయిలో తీయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దోమల వల్ల అనేక రకాల అనారోగ్యాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలో సగానికి పైగా డ్రైనేజీ నిర్వహణ సరిగ్గా లేదని స్థానికులు వాపోతున్నారు. నూతనంగా నిర్మాణం చేపట్టిన డ్రైనేజీలు సైతం నాసిరకం నిర్మాణాలు, నీరు పారకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు. పాత డ్రైనేజీల నిర్వహణపై అధికారులు శ్రద్ధ చూపకపోవడం వల్ల చెత్త, చెదారం పేరుకుపోయి దోమలు పెరిగిపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీల నిర్వహణ, దోమల నివారణ చర్యలను పూర్తిస్థాయిలో చేపట్టాలని కోరుతున్నారు.

దోమల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నాం..

దోమల నిర్మూలనకు ముందస్తుగా మలాథియన్‌తో పాటు, ఫాగింగ్ మిషన్‌తో నివారణ చర్యలు చేపడుతున్నాం. సుమారు 750 లీటర్లతో మలాథియన్ స్ప్రేయింగ్ పనులు జరుగుతున్నాయి. ప్రతీ రోజూ ఒక్కో వార్డుకు 2 లీటర్ల చొప్పున రెండు వార్డుల్లో స్ప్రేయింగ్ పనులు జరుగుతున్నాయి.

– సీహెచ్ వెంకటేశ్వరరావు, కమిషనర్


అధ్వానంగా ఉన్న డ్రైనేజీ

ఈవో విశ్వనాథరాజు సేవలు ఆదర్శనీయం

'బెస్ట్ ఎండోమెంట్ ఆఫీసర్ అవార్డు' ప్రదానం

జంగారెడ్డిగూడెం : మద్ది ఆంజనేయస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పెన్మెత్స విశ్వనాథరాజు సేవలు ఆదర్శనీయమని ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, 'జర్నలిస్టు' మ్యాగజైన్ సంపాదకుడు వీవీఆర్ కృష్ణంరాజు అన్నారు. శనివారం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో ఈవో విశ్వనాథరాజుకు బెస్ట్ ఎండోమెంట్ ఆఫీసర్ అవార్డును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ ఈవో నిర్వహణలో దేవాలయాలన్నీ ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు తన వ్యక్తిగత పరిచయాలతో నిధులు సేకరించి దేవాలయాలను అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జుత్తిగ సోమేశ్వరస్వామి దేవస్థానం, దువ్వ దానేశ్వరమ్మ దేవస్థానం, గోకుల తిరుమల పారిజాత గిరి దేవస్థానాల్లో ఆయన సేవలు ప్రశంసనీయమన్నారు.


ఈవో విశ్వనాథరాజుకు అవార్డును అందజేస్తున్న ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణంరాజు, తదితరులు

కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు వేదాంతం వెంకటాచార్యులు, జర్నలిస్ట్ మ్యాగజైన్ జిల్లా బ్యూరో డీవీఎల్ఎన్ స్వామి, క్షత్రియ సేవా సమితి కన్వీనర్ బసవరాజు, సలాది వెంకటనారాయణ, సీహెచ్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మద్ది సన్నిధిలో ఎంపీ గంగరాజు పూజలు


ఎంపీ గోకరాజు గంగరాజును సత్కరిస్తున్న ఈవో విశ్వనాథరాజు

జంగారెడ్డిగూడెం : గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామిని నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు శనివారం స్వామిని దర్శించుకుని తమలపాకుల పూజ చేశారు. వీరికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి వారి ప్రసాదాలను అందజేసినట్టు ఈవో పెన్మెత్స విశ్వనాథరాజు తెలిపారు.

- మంత్రి పైడికొండల మాణిక్యాలరావు సతీమణి పైడికొండల సూర్యకుమారి, కుమార్తె సింధు మద్ది స్వామిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు.

నేరము–శిక్ష



మద్యం తాగి వాహనాలు నడపొద్దు

బి. మధు వెంకట రాజా, ఎస్ఐ, వేలేరుపాడు

మద్యం తాగవడం వల్ల అనేక అనర్థాలు ఎదుర్కోవలసి వస్తుంది. ముఖ్యంగా యువకులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అదుపు తప్పి అనేక ప్రమాదాలకు కారణమవుతున్నారు. తమ ప్రాణాల తోనే కాకుండా ఇతరుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడితే 185 సెక్షన్ ప్రకారం రూ. 2 వేల జరిమానా లేదా ఆరు నెలల జైలుశిక్ష విధిస్తాం.

వేలేరుపాడు


మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ శివలక్ష్మి

పర్యావరణాన్ని పరిరక్షించాలి

జంగారెడ్డిగూడెం టౌన్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి అన్నారు. డివైడర్ల వద్ద మొక్కలు నాటే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కమిషనర్ చోడగం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలోని గ్రీన్ కార్పొరేషన్, నగర పంచాయతీ ఆధ్వర్యంలో రూ.21 లక్షలతో సెంట్రల్ డివైడర్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. వార్డు మెంబర్లు కొంచాడ పార్వతి, కోలా కామేశ్వరి, లొట్టి రాజేశ్వరి, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, టి. వెంకట నాగలక్ష్మి, రామచంద్రరాజు, వెంకటేశ్వరరావు, దుర్గారావు, ఎం.వెంకట శివమాధవి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


కమిషనర్ వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న క్లబ్ సభ్యులు

కమిషనర్ వెంకటేశ్వరరావుకు సన్మానం

జంగారెడ్డిగూడెం : ఉత్తమ సేవా రత్న ప్రశంసాపత్రాన్ని అందుకున్న జంగారెడ్డిగూడెం నగర పంచాయతీ కమిషనర్ చోడగం వెంకటేశ్వరరావును వాసవీ క్లబ్, వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్‌సభ్యులు మాట్లాడుతూ కమిషనర్ పనితీరును కొనియాడారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ప్రెసిడెంట్ కాటేపల్లి శ్రీనివాసరావు, సెక్రటరీ కంచర్ల జితేంద్ర, ట్రెజరర్ సొలాస శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ కొల్లేపర ఆనంద్, వాసవీ వనిత ప్రెసిడెంట్ కర్పూరం శేషారత్నం, సెక్రటరీ కొత్త సురేఖ, ట్రెజరర్ జయవరపు దుర్గారాణి, దివ్య, ఉప్పల రూప తదితరులు పాల్గొన్నారు.

మైసన్నగూడెంలో 'హ్యాపీ స్కూల్'

జంగారెడ్డిగూడెం టౌన్ : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనలో రోటరీ క్లబ్ తోడ్పాటును ఇస్తుందని అసిస్టెంట్ గవర్నర్ కేవీఎన్ ధనకుమార్ తెలిపారు. మైసన్నగూడెం ఎంపీపీ యూపీ పాఠశాలలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో 'హ్యాపీ స్కూల్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధనకుమార్ మాట్లాడుతూ పట్టణంలోని కిడ్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ కోరా రేవతిరాణి రూ.7200 విలువ చేసే లైబ్రరీ పుస్తకాలను విద్యార్థులకు అందించారు. ఎంపీటీసీ మద్దు గిరిజారాణి, కుర్రు అప్పారావు, ఉప సర్పంచ్ పులపాకుల సత్యనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ జుత్తిగ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ మహా పాదయాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం టౌన్ : బీసీ మహా పాదయాత్ర గోడ పత్రికను శనివారం జిల్లా నాయకుడు రాజాన సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 6వ తేదీ నుంచి 17 వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. మొగల్తూరులో ప్రారంభమై ద్వారకాతిరుమలలో ముగింపు సభతో పూర్తవుతుందన్నారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో 7 స్థానాలకు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాలకొల్లు బీసీ నాయకులు ముద్దాడ గణేష్, సూర్యనారాయణ, గిరీష్, తూటిగుంట్ల దుర్గారావు, పోసిబాబు, సత్యనారాయణ, తాతాజీ, త్రిమూర్తులు, నాగేశ్వరరావు, రాంబాబు, నూకరాజు, అప్పలనాయుడు, నూకరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు


గోడ పత్రికను ఆవిష్కరించిన బీసీ నాయకులు

కుక్కునూరు ..

ఉపాధి ఇంటర్వ్యూలకు హాజరు కావాలి

కుక్కునూరు : ఉపాధి సోపానం పథకం కింద 2017-18 ఏడాదికిగాను రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఎంపీడీవో దుర్గాప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 22న కుక్కునూరు, ఉప్పేరు ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్ పరిధిలో దరఖాస్తు చేసుకున్నవారు. 30న కుక్కునూరు ఆంధ్రాబ్యాంకు పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారు ఎంపీడీవో కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు.

బెల్టు షాపులు నిర్మూలించాలంటూ ప్రదర్శన

కుక్కునూరు : మండలంలో బెల్టు షాపులు నిర్మూలించాలంటూ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం కుక్కునూరులో ప్రదర్శన జరిపారు. మద్యం తాగడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మండలంలో ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ ఎస్ఐ సత్యనారాయణ తెలియజేశారు. మండలంలో పలు చోట్ల దాడులు చేసి బెల్టు షాపులు నిర్వహిస్తున్న ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.



పారని మురుగు.. వదలని దోమలు..!





కోర్టు ప్రాంగణంలో నిలిచిన వర్షపు నీరు

పట్టణంలో మురుగు నీరు పోయే ఔట్‌లెట్ డ్రెయిన్‌ల నిర్మాణం పూర్తిస్థాయిలో జరగకపోవడంతో దోమలకు నిలయంగా మారింది. ఈ దోమల నివారణకు పురపాలక సంఘం 2017-18 సంవత్సరానికి గాను రూ.15లక్షలతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి దోమలపై దండయాత్ర ప్రారంభించింది. సుమారు రూ.10లక్షలతో పట్టణంలోని మేజర్ డ్రెయిన్‌లను పూడిక తీయించే కార్యక్రమాలు చేపట్టింది. దీంతో పాటు మైనర్ డ్రెయిన్‌లలో మునిసిపల్ సిబ్బందితో పూడిక తొలగించే కార్యక్రమాలు చేపడుతున్నారు. రూ.2.5 లక్షలతో కల్వర్టుల క్రింద ప్రధాన రహదారి, వార్డుల్లో ఫాగింగ్ చేపట్టారు. మలేరియా శాఖ నుంచి దోమల నివారణకు ఉచితంగా మందులు తీసుకువచ్చి డ్రెయిన్‌లలో స్ప్రే చేయిస్తున్నారు. ఆయిల్స్ బాల్స్ వేసి డ్రెయిన్‌లలో దోమల ఉత్పత్తి పెరగకుండా నిరోధిస్తున్నారు. దీనిపై మునిసిపల్ కమిషనర్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ పట్టణంలో దోమల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నాం. ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్ చొరవతో పట్టణంలోని ఔట్‌లెట్ డ్రెయిన్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. వర్షాకాలంలో ఎక్కడా మురుగునీరు నిలిచిపోకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు సిబ్బందితోపాటు ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. డ్రెయిన్‌లో పూడిక తీసి మురుగు పోయేలా చర్యలు చేపడుతున్నామన్నారు. **- కొవ్వూరు**

నేరము-శిక్ష



నిర్లక్ష్యంగా వాహనాలు
నడిపితే జైలు శిక్ష తప్పదు

కోడి శ్రీనివాసరావు, న్యాయవాది, చాగల్లు

అతి వేగం లేదా నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే చట్ట ప్రకారం శిక్షార్హులు. వాహన ప్రమాదాలు జరిగి గాయాలు ఏర్పడినా ఐపీసీ 337, 338, ప్రకారం ఒకటి నుంచి రెండేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ప్రమాదంలో మరణిస్తే వాహనం నడిపిన వారికి ఐపీసీ 304 (ఏ) ప్రకారం 2 నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం కలదు. వాహనాలను చాలా జాగ్రత్తగా బాధ్యతతో నడపాలి. వాహన ప్రమాదాల వల్లఅనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. నిర్లక్ష్యం వీడి ప్రమాదాలు జరగకుండే రోడ్లపై ప్రయాణించే వారికి రక్షణ ఉండేలా వాహనదారులు వాహనాలు నడపడం మనందరికి మంచిది.

● చాగల్లు



ఆర్టీసీ సమాచారం..

- ●ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్ఛాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
- ●రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
- ●ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
- ●ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
- ●ఉదయం 9-15, రాత్రి 9-15కు కొవ్వూరు నుంచి రాజమండ్రి, గుంటూరు మీదుగా మాచర్ల
- ●ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :	
గాయత్రి	జయ జానకి నాయక
అనన్య	లై, నేనే రాజు.. నేనే మంత్రి
చాగల్లు :	
వెంకటకృష్ణ	జయ జానకి నాయక
వెంకట్రామా	లై

ఫొటోగ్రాఫర్‌లను
ప్రభుత్వం ఆదుకోవాలి

కొవ్వూరు : స్వయం ఉపాధితో పని చేసుకుంటూ అటు రాజకీయంగానూ, ఇటు సామాజికంగానూ సేవలందిస్తున్న ఫొటోగ్రాఫర్‌లను ప్రభుత్వం ఆదుకోవాలని కొవ్వూరు పట్టణ, మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సలది సందీప్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక జూనియర్ కళాశాల సమీపంలోని దుర్గా స్టూడియో వద్ద ఫొటోగ్రాఫర్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాగూరే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా ప్రభుత్వాసుపత్రికి తరలి వెళ్లి రోగులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సందీప్‌కుమార్ మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్‌లంతా ఐకమత్యంతో మారుతున్న సాంకేతిక మార్పులను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వపరంగా లభించే అభివృద్ధి సంక్షేమపథకాలను అర్హత గల ఫొటోగ్రాపర్‌లు సద్వినియోగించుకుని వృత్తిపరమైన నైపుణ్యం పెంచుకోవాలన్నారు. గెల్లా రాజబాబు మాట్లాడుతూ నిరుపేదలైన ఫొటో, వీడియోగ్రాఫర్‌లకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీరంగం శ్రీనివాస్, జెడ్ఏ.బేగ్, ఎన్.భాస్కర్, ఎస్‌కె కాజా, పోకల రవి, తదితరులు పాల్గొన్నారు.



డాగూరే చిత్రపటానికి పూల మాలలు వేస్తున్న పొటో గ్రాఫర్లు

మొక్కలు నాటుదాం

కొవ్వూరు : పట్టణ సుందరీకరణకు కృషి చేస్తున్నట్లు మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అన్నారు. శనివారం స్థానిక 6వ వార్డులోని కోడూరి భాస్కరరావు నివాసం వద్ద భాస్కరరావు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేస్తున్న పార్కు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాధారాణి మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ 6వ వార్డులో ఖాళీగా ఉన్న మునిసిపల్ స్థలంలో పోడూరి భాస్కరరావు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అందించిన లక్షా 70 వేలు ఆర్థిక సహకారంతో పార్కును అభివృద్ధి చేస్తామన్నారు. కమిషనర్ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ పురపాలక సంఘ ఖాళీ స్థలాల్లో పార్కులను అభివృద్ధి చేయడానికి దాతలు ముందుకు వచ్చినట్టయితే అవకాశం కల్పిస్తామన్నారు. పార్కుల్లో పచ్చదనం పెంపొందించడంతోపాటు విద్యుదీకరణ పనులు చేపట్టి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు మురుకొండ రమేష్, రవి పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న చైర్‌పర్సన్ రాధారాణి

9 మంది జూదరుల అరెస్టు

చాగల్లు : పేకాట శిబిరాలపై పోలీసులు శనివారం దాడి చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని చిక్కాల గ్రామంలోని పొలాల్లో పేకాడుతున్నారంటూ సమాచారం రావడంతో సిబ్బందితో దాడి చేశామని ఎస్ఐ ఎం.జయబాబు తెలిపారు. ఈ దాడిలో 9 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.40,150 నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు.

రేపు అడ్వయిజరీ కమిటీ సమావేశం

కొవ్వూరు : కొవ్వూరు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం 4గంటలకు ఫుడ్ అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ విజయకుమార్ తెలిపారు.ఆర్డీవో అధ్యక్షతన జరిగే సమావేశంలో అధికారులు, కమిటీ సభ్యులు హాజరుకావాలన్నారు.

144మందికి సోపానం ఇంటర్వ్యూలు

కొవ్వూరు : నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కార్పొరేషన్‌ల ద్వారా అందజేస్తున్న సబ్సిడీ రుణాలు సద్వినియోగించుకుని మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అన్నారు. శనివారం మునిసిపల్ చైర్‌పర్సన్ చాంబర్‌లో సిండికేట్ బ్యాంక్‌కు సంబంధించి 2017-18కు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 103 మంది దరఖాస్తు చేసుకోగా 52మంది హాజరయ్యారు. కార్యక్రమంలో సిండికేట్ బ్యాంక్ మేనేజర్ సత్యసాయికుమార్, కమిషనర్ నాగేంద్రకుమార్, కమిటీ సభ్యులు మురుకొండ రమేష్, కౌన్సిలర్ వోలేటి ముఖేష్ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం తోగుమ్మికి సంబంధించి 92మంది లబ్ధిదారులకు ఎంపీడీవో ఎ.రాము అధ్యక్షతన కొవ్వూరు ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ కొడాలి శివాజీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ మద్దిపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

● కంప్యూటర్ బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

కొవ్వూరు : స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కంప్యూటర్ సబ్జెక్టు బోధనకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపాల్ వై.సత్యనారాయణ తెలిపారు. డిజిటల్ కంప్యూటర్స్, ఎంసీఏ, ఎంఎస్సీ కంప్యూటర్స్ పూర్తి చేసిన అభ్యర్థులు ఈనెల 22 లోపు కళాశాలలో దరఖాస్తులు అందించాలన్నారు. 23 వ తేదీ ఉదయం10.30గంటల నుంచి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. రిటైర్డ్ అయిన అభ్యర్థులకు ప్రాధాన్యం కల్పిస్తామన్నారు.

● రేపు వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు

కొవ్వూరు : కొవ్వూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగుతులు నిర్వహిస్తున్నట్టు క్లబ్ అధ్యక్షుడు గ్రంధి ప్రవీణ్ తెలిపారు. పరిమి రాఘనాయుడు, రత్తమ్మ కల్యాణ మండపంలో ప్రముఖ ట్రైనర్ తిరువీధి వేణుగోపాల్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు. డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగించుకోవాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు 99496 28018 నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

● సమస్యల పరిష్కారం కోసం 22న చలో విజయవాడ

కొవ్వూరు : మునిసిపల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఆగస్టు 22న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఏపీ మునిసిపల్ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సోమయ్య తెలిపారు. శనివారం మునిసిపల్ కార్యాలయంలో సమావేశం రాజాన అప్పారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 120 మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌లో పని చేసే ఉద్యోగులు, కార్మికులు పాఠశాల స్వీపర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో తక్కువ వేతనాలతో సేవలందిస్తున్న కార్మికులకు జీవో 279 తీసుకువచ్చి తొలగించే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఈఎస్ఐ,పింఛన్ వంటి సౌకార్యలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో పి.ప్రసాద్, భూపతి రవీంద్రరావు, చిన్నప్ప శ్రీను, మీసాల కి షోర్, ఎస్.వెంకటరమణ, ఎం.శివజ్యోతి, కె.వాణిపూర్ణ, ఎస్.రమణ, వి.సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

● బకాయిలు వెంటనే చెల్లించాలి

కొవ్వూరు : చాగల్లు జైపూర్ సుగర్స్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయి ఉన్న పది నెలల జీతం వెంటనే చెల్లించాలని సీఐటీయూ కొవ్వూరు డివిజన్ అధ్యక్షుడు ఎంఎం.సుందరబాబు తెలిపారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని దీక్ష చేపట్టిన కార్మికులకు సీఐటీయూ మద్దతు తెలియజేసింది. 2016 నవంబర్ నుంచి నేటి వరకు కార్మికులకు అందించాల్సిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2017 జనవరి నుంచి ఫ్యాక్టరీని మూసి వేశామని 8 నెలలుగా ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం సుమారు 700మంది కార్మికుల గోడును పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జొన్నకూటి శేఖర్, దగ్గు రాధాకృష్ణ, బీరా రవి, వి.నర్శింహమూర్తి, పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

చాగల్లు : స్థానిక పాటమ్మపేట రామాలయం వద్ద చాగల్లు, నెలటూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు క్లబ్ కార్యదర్శి కోడి సూర్య ప్రకాశరావు తెలిపారు. ఉదయం 8గంటలకు ప్రారంభమయ్యే ఈ శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని ఈ శిబిరాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



నాల్గవ రోజు రిలే దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

నాలుగో రోజుకు కార్మికుల రిలే దీక్షలు

చాగల్లు : స్థానిక జైపూర్ సుగర్ కంపెనీ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షలు శనివారం నాలుగో రోజుకు చేరాయి. తొమ్మిది మంది కార్మికులు దీక్షల్లో కూర్చున్నారు. మిగిలిన కార్మికులు వారికి సంఘీభావంగా ఫ్యాక్టరీకి ఎదురుగా ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం అధ్యక్షుడు ఎన్‌వీ.కృష్ణారావు మాట్లాడుతూ యాజమన్యం నిర్లక్షంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం తమకు సంబంధం లేదన్నట్టు వ్యవహరించడం దారుణమన్నారు. తమకు రావలసిన వేతనాలు వెంటనే ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎం శ్రీనివాసరావు, కే.సోమరాజు, కే.శ్రీనివాసరావు, పి.అగస్థేశ్వరరావు పాల్గొన్నారు.



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

సామూహిక సీమంతాలు

చాగల్లు : తల్లులు ఆరోగ్యంతో ఆనందంగా ఉన్నప్పుడే పిల్లలు ఆరోగ్యంగా పుడతారని పంచాయతీ సభ్యురాలు కే.రత్నకుమారి అన్నారు. శనివారం 68వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలు గుడ్డు, ఆకు కూరలు వంటి పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త బి మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సోపానం ఇంటర్వ్యూలకు 185మంది

తాళ్ళపూడి : స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన శనివారం జరిగాయి. అన్నదేవరపేట పరిధిలో దరఖాస్తుదారులకు అన్నదేవరపేట బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజరు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీలకు 22 యూనిట్లు, బీసీలకు 5 యూనిట్లు, కాపులకు 15యూనిట్లు, ముస్లిం మైనార్టీలకు 1 యూనిట్‌కు గాను మొత్తం 185మంది అభ్యర్థులు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారని ఎంపీడీవో తెలిపారు. సోమవారం పెద్దేవం గ్రామానికి చెందిన అభ్యర్థులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎస్‌బీఐ పెద్దేవం బ్రాంచ్ మేనేజరు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఎంపీడీవో తెలిపారు.

మోర్తలో కృష్ణాష్టమి

ఉండ్రాజవరం : మోర్తలో కృష్ణాష్టమి వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణుడి విగ్రహాన్ని పురవీధులలో బ్యాండ్ మేళాలతో ఊరేగింపు నిర్వహించారు. తొలుత పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఖననానికీ తప్పని అవస్థలు..!



తిరుగుడుమెట్టలో మృతదేహాన్ని ఖననం చేయడానికి పాట్లు పడుతున్న బీసీలు

వర్షాలకు జలమయమవుతున్న శ్మశానం..

తిరుగుడుమెట్టలో బీసీ కులస్థుల పాట్లు

తిరుగుడుమెట్ట(తాళ్ళపూడి) : వర్షాకాలంలో ఆ గ్రామంలో ఎవరైనా మృతి చెందారో మృత దేహాన్ని ఖననం చేయడానికి నానా పాట్లు పడాల్సిందే.. బీసీ కులస్తులకు చెందిన శ్మశాన వాటిక లోతట్టు ప్రాంతం కావడంతో వర్షాకాలంలో నీట మునిగి చెరువును తలపిస్తుంది. మరో పక్క రహదారి బురదమయం కావడంతో పాడిని ఎలా అక్కడకు చేర్చాలో అంతుపట్టక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని తిరుగుడుమెట్టలో బీసీలకు కేటాయించిన శ్మశాన వాటిక వర్షాకాలంలో నీటమునిగిపోతుంది. శుక్రవారం గ్రామంలో బీసీ వర్గానికి చెందిన వ్యక్తి మృతి చెందడంతో ఖననం చేయడానికి నానాపాట్లు పడ్డారు. మోకాలు లోతు బురద నీటిలో పయనించి శ్మశాన వాటికకు చేరుకున్నారు. అందుకు అవసరమైన సామగ్రిని మోసుకెళ్ళారు. ఎట్టకేలకు మృతదేహాన్ని వర్షంలోనే ఖననం చేశారు. ఇదే గ్రామంలో ఎస్సీలకు చెందిన శ్మశాన వాటిక భూమిని ఇటీవల మెరక చేయడంతో సమస్య తీరింది. అలాగే తమను పట్టి పీడిస్తున్న శ్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని ఆ ప్రాంత బీసీ సామాజిక వర్గీయులు కోరుతున్నారు.

వృత్తిలో నైపుణ్యంతో ముందుకుసాగాలి

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

తాళ్ళపూడి : విద్యతో పని లేకుండా యావత్ ప్రపంచ దేశాలకు ఉపాధి చూపించిన ఘనత లూయిస్ జె.ఎం డాగూరే కు దక్కుతుందని మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఆవాల రుక్మాంగద(ఆర్‌కే) అన్నారు. మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ కన్వీనర్ పసలపూడి ఆశీర్వాదం ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌కే స్టూడియో వద్ద ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మండల ఫొటోగ్రాఫర్స్ ఘనంగా నిర్వహించారు. డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఫొటోగ్రాఫర్లందరూ ధరలతో కాకుండా వృత్తిలో నైపుణ్యత ప్రదర్శించి ముందుకు సాగాలన్నారు. స్థానిక గాంధీబొమ్మ సెంటరు నుంచి మార్కెట్‌లో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఫొటోగ్రఫీ వృత్తిగా చేసుకుని లక్షలాది మంది బతకడానికి అవకాశం కల్పించిన డాగూరే రుణం తీర్చుకోవడానికి ఫొటోగ్రాఫర్లంతా కృషి చేయాలన్నారు.



డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

అనంతరం సీనియర్ ఫొటోగ్రాఫర్ ఆర్కేను సత్కరించారు. కార్యక్రమంలో పసలపూడి ఆశీర్వాదం, అడదాల నాగేశ్వరరావు, జన్నిపల్లి శ్రీను, జడ్డు వీరరాజు, ఆవాల మధుకర్, దున్నా ఆశి, కే.అవినాష్, ఎంఎస్ఎన్ స్వామి, పీ.రంగారావు, పీ గిరీష్, ఆర్ శ్రీను, బీ.భీమరాజు, జే.జగదీష్ పాల్గొన్నారు.

కానూరులో పోలీసుల పల్లె నిద్ర

పెరవలి : కానూరు పంచాయతీ కార్యాలయంలో శనివారం పెరవలి ఎస్ఐ పేరూరి నాగరాజు స్థానికులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. గ్రామాల్లో అపరిచితులు ఎవరైనా తారస పడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గల్ఫ్ మోసాలు ఎక్కువవుతున్న తరుణంలో అపరిచితులను నమ్మకూడదని, కానూరులో రోడ్డు ఇరుకుగా ఉన్నందున వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు లక్ష్మీబ్రహ్మయ్య, రాము పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ నాగరాజు



తాళ్ళపూడిలో భారీ వర్షానికి నేలకొరిగిన చెట్టు

భారీ వర్షం..!

చెరువులను తలపించిన రోడ్లు..విరిగిన చెట్లు

తాళ్ళపూడి : మండలంలో ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. అక్కడక్కడా చెట్లు నేలకొరిగాయి. శనివారం ఉదయం నుంచి ఓ మోస్తరు వర్షం కురుస్తూ మధ్యాహ్నానికి భారీ వర్షంగా మారింది, కుండపోతగా కురిసిన వర్షానికి రహదారులు నీటమునిగాయి. పల్లపు చేలు నీటమునిగాయి. మరో పక్క వృక్షాలు నేలకొరిగాయి. మధ్యాహ్నం నుంచి రాకపోకలు స్తంభించాయి. చెట్లు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. రహదారికి అడ్డంగా చెట్టు నేలకొరగడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇది ఇలా ఉంటే భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. మెయిన్ రోడ్డులో నిలిచిపోయిన వర్షపు నీరు బయటకు పోయే మార్గం లేక చెరువును తలపిస్తుంది. పెద్దేవం, ప్రక్కిలంక, తిరుగుడుమెట్ట, తాళ్ళపూడి గ్రామాల ఎస్సీ ఏరియాలలో చేరిన వర్షం నీరు ఇళ్ళల్లోకి ప్రవేశిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

న్యాయం కోసం వృద్ధురాలి ఫిర్యాదు

ఉండ్రాజవరం : వృద్ధాప్యంలో తన కుమారులు పట్టించుకోవడం లేదని తణుకు మండలం వీరభద్రపురం గ్రామానికి చెందిన గుడాల చిట్టెమ్మ న్యాయ సలహా కేంద్రం వద్ద వాపోయింది. శనివారం ఉండ్రాజవరంలోని న్యాయ విజ్ఞాన కేంద్రంలో పలువురు న్యాయవాది మునిస్వామి నుంచి సలహాలు పొందారు. ఒక వృద్ధురాలు తన కుమారుడు నాగేశ్వరరావు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేయడంతో మునిస్వామి స్పందించారు. సమస్యను పరిష్కరించడంతో చిట్టెమ్మ ఆనందం వ్యక్తం చేసింది. మోర్త, తాడిపర్రు, చివటం, పాలంగి గ్రామాల నుంచి ప్రజలు వచ్చి న్యాయ సలహాలను పొందారు.

ఉపాధి హామీ రికార్డులు సక్రమంగా ఉండాలి

ఉండ్రాజవరం : ఉపాధి హామీ పథకంలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తణుకు క్లస్టర్ ఏపీడీ సత్యనారాయణ పేర్కొన్నారు. ఉండ్రాజవరం ఉపాధి హామీ పథకం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన సీనియర్ మేట్‌లకు, కంప్యూటర్ ఆపరేటర్, టెక్నికల్ అసిస్టెంట్‌లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-18లో జరుగుతున్న పనులకు పూర్తి స్థాయిలో రికార్డులు ఉండాలన్నారు. ప్రతీ పనికి ఒక ఫైల్ నిర్వహించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఏడు రకాల రిజిస్టర్‌లు నిర్వహించాలని ఆయన సూచనలు చేశారు. పనితీరుపై రికార్డులను పరిశీలించారు.

ఎలుకల నివారణ వాయిదా

ఉండ్రాజవరం : మండలంలో శనివారం జరగాల్సిన సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం వర్షాల కారణంగా వాయిదా వేసినట్టు ఏవో మేరీకిరణ్ తెలిపారు. వర్షాలు తగ్గిన వెంటనే ఈ కార్యక్రమం ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామన్నారు.

22న ఛలో కిర్లంపూడి

పెరవలి : ఈ నెల 22న ఛలో కిర్లంపూడి కార్యక్రమానికి మండలంలోని కాపు నాయకులంతా హాజరు కావాలని మండల కాపు నాయకులు కార్చెర్ల సీతారామప్రసాద్ అన్నారు. జిల్లా కాపు నాయకుల ఆదేశాల మేరకు రోజుకో నియోజకవర్గం నుంచి కిర్లంపూడి వెళ్లి ముద్రగడ పద్మనాభానికి మద్దతు తెలుపుతున్నారని అన్నారు.



నేరము శిక్ష



ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదు

పేరూరి నాగరాజు, ఎస్ఐ, పెరవలి

విద్యార్థినుల పట్ల ర్యాగింగ్‌కు పాల్పడిన, సహకరించిన వారిపై ర్యాగింగ్ నిరోధక చట్టం 1997 ప్రకారం జీవిత ఖైదీ, 10 ఏళ్ల జైలు, రూ.50వేలు జరిమానా విధిస్తారు. ఒక స్టూడెంట్‌ను వేధించిన, ఇబ్బంది పెట్టినా ఆరు నెలలు జైలు శిక్ష, రూ. వెయ్యి జరిమానా విధిస్తారు. స్టూడెంట్‌పై దౌర్జన్యం చేసినా.. నిర్బంధించినా రెండేళ్ల జైలు, రూ.5వేల జరిమానా, స్టూడెంట్‌ను కిడ్నాప్ చేస్తే ఐదేళ్ల జైలు, 10వేలు జరిమానా విధిస్తారు. ఇటువంటి చర్యలకు పాల్పడకుండా సక్రమంగా విద్యనభ్యసించాలి.

● పెరవలి



ఆరుబయటే ఉన్న సైకిళ్లు

సైకిల్ షెడ్డు నిర్మించాలి

పెరవలి : ముక్కామల హైస్కూల్లో సైకిల్ షెడ్డు లేకపోవడం వల్ల విద్యార్థులు సైకిళ్లు పెట్టుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. వానకు తడుస్తూ సైకిళ్లు పాడైపోతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సైకిల్ షెడ్డును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

'శుభ్రమైన నీరు తాగాలి'

నిడదవోలు : నిడదవోలులో కురుస్తున్న వర్షాలకు టైఫాయిడ్ వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు పరిశుభ్రమైన ఆహార పదార్థాలు, కాచి వడగట్టిన నీటినే తాగాలని మునిసిపల్ కమిషనర్ జి. కృష్ణమోహన్ కోరారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలను దరిచేరకుండా చేసుకోవచ్చని అన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 9493448995
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	ఆనందోబ్రహ్మ
గణపతి	నేనేరాజు నేనే మంత్రి
రాధాకృష్ణ	జయజానకీ నాయక



బయోమెట్రిక్ హాజరు తీసుకుంటున్న అధికారులు



పత్రాలు అందజేస్తున్న దరఖాస్తుదారులు

బయోమెట్రిక్ పాట్లు - అధికారుల ఫీట్లు

ఉపాధి సోపానం ఇంటర్వ్యూల్లో ఇబ్బందులు
మధ్యాహ్నం 12గంటలకు ఇద్దరికి మాత్రమే మోక్షం
ఎట్టకేలకు లిఖితపూర్వక ఇంటర్వ్యూలతో సరి..

సమిశ్రగూడెం(నిడదవోలు రూరల్) : సార్ బయోమెట్రిక్ పనిచేయడంలేదు.లిఖిత పూర్వక హాజరుతో ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు చేయమంటారా! అంటూ ఒక మండల అధికారి.. లేదు.. బయోమెట్రిక్ పనిచేస్తుంది వేచి ఉండండి అంటూ జిల్లా అధికారి సెల్‌ఫోన్ సంభాషణ. ఇలా పలుమార్లు అధికారుల మధ్య మధ్యాహ్నం 12గంటల వరకు సెల్‌ఫోన్‌లో సంభాషణలు జరుగుతూనే ఉన్నాయి.ఒక పక్క జోరున వర్షం, మరో పక్క రుణ దరఖాస్తుదారులతో కిటకిటలాడిన కార్యాలయం..వర్షంలో తడిసి ముద్దయిన దుస్తులతోనే పలువురు లబ్ధిదారులు.ఇది శనివారం సమిశ్రగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కనిపించిన దృశ్యం.. పలుమార్లు ప్రయత్నించగా మధ్యాహ్నం 12గంటలకు కేవలం ఇద్దరికి మాత్రమే బయోమెట్రిక్ హాజరు వేయగలిగారంటే యాప్ సాంకేతిక లోపాన్ని అర్థం చేసుకోవచ్చు. రోజు మాదిరిగానే ఉదయం 10 గంటలకే రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఆశావాహులకు శనివారం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్,రెండు గంటలకు కరూర్ వైశ్యా బ్యాంక్ అధికారులచే ఇంటర్వ్యూలు నిర్వహించాల్సి ఉంది. అయితే యాప్ పనిచేయకపోవడంతో ట్యాబ్‌లతో అధికారులు పడిన పాట్లు దరఖాస్తుదారులను ఇబ్బందులపాలు చేసింది. తొమ్మిది గంటలకే పలువురు దరఖాస్తుదారులు ఇంటర్వ్యూల కోసం కార్యాలయానికి చేరుకున్నా యాప్ పనిచేయకపోవడంతో వేచి చూడాల్సి వచ్చింది. పలుమార్లు ఉన్నతాధికారుల చర్చల అనంతరం ఎట్టకేలకు లిఖితపూర్వక హాజరుతో ఎస్సీ, బీసీ, ఎస్టీ, ఓసీ, కాపు, మైనార్టీ, కార్పొరేషన్లకు రుణాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు ప్రారంభించారు. 40 యూనిట్లకు గాను 160 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా 120మంది శనివారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు.

రేపు ఇంటర్వ్యూలు : స్వయం ఉపాధి సోపానం రుణాల కోసం సమిశ్రగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిడదవోలు బ్రాంచ్ అధికారులచే ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని మండల ప్రజాపరిషత్ అధికారి అబ్బిరి ఆంజనేయులు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులు రెండు ఖాతాలు ప్రారంభించేందుకు అవసరమైన డేటాతో హాజరుకావాలని ఆంజనేయులు తెలిపారు.

ఫొటోలే తీపి జ్ఞాపకాలు

నిడదవోలు : అమూల్యమైన ప్రతి కార్యక్రమానికి జ్ఞాపకాలుగా మిగిలేది ఒక్క ఫొటోలే అని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం స్థానిక విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో నిడదవోలు ఏరియా ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ ఫొటోగ్రాఫర్లు కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, నిర్మల్ కుమార్, శంకర్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నిడదవోలు సమిశ్రగూడెం సబ్ ఇన్‌స్పెక్టర్లు జి.సతీష్, కె.నరేంద్ర, ప్రముఖ వ్యాపారవేత్త సత్తి వేణుమాధవరెడ్డి పాల్గొని ప్రసంగించారు. అనంతరం నిడదవోలులో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు నిప్పులేటి వెంకటరమణ, అధ్యక్షుడు కట్టా సుధాకర్, ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, కార్యదర్శి దేవరాజ్, సహాయ కార్యదర్శి వెంకటేష్, ట్రెజరర్ వెంకటేశ్వరరావు, పీఆర్వో ప్రసాద్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



సీనియర్ ఫొటోగ్రాఫర్ కోటేశ్వరరావును సత్కరిస్తున్న అసోసియేషన్



కమిటీ సభ్యులను అభినందిస్తున్న నాయకులు

వైసీపీ 28వ వార్డు కమిటీ ఎన్నిక

నిడదవోలు : నిడదవోలులోని 28వ వార్డు వైసీపీ కమిటీ గౌరవాధ్యక్షుడిగా విల్లూరి ప్రసాద్, అధ్యక్షుడిగా ఎం.డి.షరీఫ్, కార్యదర్శిగా పడాల సతీష్, కోశాధికారిగా లొల్ల రామచంద్రరావును నియమించినట్లు పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మద్దిపాటి పణీంద్ర, గాజుల రంగారావు తెలిపారు. కార్యక్రమంలో గోపిరెడ్డి శ్రీనివాస్, కొనగళ్ల వెంకటేశ్వరరావు, కొత్తూరి శ్రీనివాస్, గంగుమళ్ల సూర్యనారాయణ, షేక్ బాషా, షేక్ వల్లి, షేక్ రహీమ్ పాల్గొన్నారు.



గోతులమయంగా ఉన్న రోడ్డు

రహదారులు అధ్వానం

పెరవలి : నరసాపురం - నిడదవోలు ఆర్అండ్‌బీ రహదారి ఉసులుమర్రు, కానూరు మధ్య భాగంలో కొంత వరకు రోడ్డు పాడవడంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ సమయంలో అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేయించడం తప్ప పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించడం లేదన్నారు. ఈ రోడ్డుకు ఇరువైపులా సాగునీరందించడం కోసం ఏర్పాటు చేసిన పంట బోదెల వల్ల రోడ్డు దిగిపోతుందని వాహనదారులు అంటున్నారు. అధికారులు ఈ పరిస్థితిని గమనించి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసేలా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న కమిషనర్

అర్హులకే కార్పొరేషన్ రుణాలు

నిడదవోలు : ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న వారికే కార్పొరేషన్ రుణాలకు ఎంపిక చేస్తున్నామని మునిసిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ అన్నారు. శనివారం నిడదవోలులోని మునిసిపల్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఆంధ్రా బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 85 దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 22 మందిని ఎంపిక చేసినట్టు మునిసిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ తెలిపారు. పట్టణంలోని 28 వార్డులలోని ఆంధ్రాబ్యాంక్ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అలాగే 21న బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకుకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఉదయం 9 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని మునిసిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ తెలిపారు.



అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఆర్జేడీ ప్రమీల

'క్రమ శిక్షణతో విద్యనభ్యసించాలి'

నిడదవోలు : అధ్యాపకులు ప్రభుత్వ కళాశాల అభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి కృషి చేయాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఎం.ప్రమీల అన్నారు. శనివారం నిడదవోలులోని వెలగపూడి దుర్గాంబ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులతోను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితోను సమావేశం నిర్వహించారు. విద్యార్థినులంతా క్రమశిక్షణతో విద్యనభ్యసించి కళాశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. కళాశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ఉన్నారు.



నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్న లయన్స్ సభ్యులు

ఉచిత నేత్ర వైద్య పరీక్షలు

నిడదవోలు : లయన్స్‌క్లబ్ ఆఫ్ తిమ్మరాజుపాలెం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ తిమ్మరాజుపాలెం అధ్యక్షురాలు చర్ల మృదులకుమారి అన్నారు. శనివారం నిడదవోలు పట్టణంలోని సెయింట్ ఆంబ్రోస్ హైస్కూల్లో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ తిమ్మరాజుపాలెం అధ్యక్షురాలు చర్ల మృదులకుమారి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే దృష్టి లోపాలను గుర్తిస్తే నివారణ సులువు అవుతుందన్నారు. సుమారు నాలుగు వందల మంది విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టి లోపాలను గుర్తించిన 24మందికి కళ్ల జోళ్లను అందజేశారు.కార్యక్రమంలో కార్యదర్శి ఎమ్.మాధురి పాల్గొన్నారు.



నేరము-శిక్ష



వాహనదారులకు
డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

ఎం.సుబ్బారావు.
సీఐ, నరసాపురం సర్కిల్

"వాహనం నడిపే ప్రతీ ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. నెంబరు ప్లేటు నిబంధనల ప్రకారం లేకపోతే కేసు నమోదు చేసి రూ.100 జరిమానా విధిస్తాం. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం నేరం. ఈ నేరం కింద రూ.135 జరిమానా విధిస్తాం. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు (మైనర్లు) బైక్ ఇస్తే వారిపై కేసు నమోదు చేస్తాం. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉన్న తమ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు. గ్రామాల్లో అపరిచితుల సంచారం గుర్తిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందివ్వాలని సూచిస్తున్నాం."

● మొగల్తూరు



నరసాపురం నుంచి రైళ్ల వివరాలు

నెంబర్	రైలు పేరు	సమయం
77265	నిడదవోలు	ఉ. 4.20
57382	గుంటూరు (ఫాస్ట్ ప్యాసింజర్)	ఉ. 6.05
77203	గుడివాడ	ఉ. 7.45
17241	విశాఖ (సింహాద్రి ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.00
17213	నాగర్‌సోల్ (ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.25
57316	గుంటూరు ప్యాసింజర్	మ. 12.40
77025	భీమవరం	మ. 3.55
17404	తిరుపతి ఎక్స్‌ప్రెస్	సా. 5.15
17255	హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్	రా. 6.55
77241	రాజమండ్రి	రా. 7.45
57264	విశాఖ పాస్ట్‌ప్యాసింజర్	రా. 11.05

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	జయ జానకీ నాయక
శ్రీదేవి జానకి మినీ	నేనే రాజు నేనే మంత్రి

విజృంభిస్తోన్న దోమలు

గత ఏడాది నిధులతోనే తూతూమంత్రంగా అధికారుల చర్యలు

పారిశుధ్యం అధ్వానం

నరసాపురం : పట్టణంలో దోమలు బెడద రోజు రోజుకు పెరిగిపోతోంది. చీకటి పడితే చాలు.. దోమల మోతే. ఇంట, బయట కూర్చోలేని పరిస్థితి. అన్ని వార్డుల్లోనే ఇదే దుస్థితి. ఇక సుఖంగా నిద్రపోవాలంటే దోమల మందు పెట్టుకోవాల్సిందే. ఈ దుస్థితి పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ నెలకొంది. దీనికి కారణం డ్రెయిన్లు సక్రమంగా శుభ్రం చేయకపోవడం, శానిటేషన్ అధ్వానంగా ఉండడమేనన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏటా శానిటేషన్ పురపాలక సంఘం లక్షలు రూపాయలు వెచ్చిస్తోంది. ఇక డ్రెయిన్లు పొంగిపొర్లడం వల్ల కొన్ని వార్డుల్లో మురుగునీరు రోడ్డుపైకి వచ్చి చేరుతోంది. ఈ కారణంగా దోమలు విజృంభిస్తున్నాయి. గతంలో వారానికి రెండు సార్లు ఫాగింగ్ చేసేవారు. అయితే ప్రస్తుతం వారానికి ఒకసారి కూడా జరగడం లేదు. ఈ ఏడాది ఎంఎల్ ఆయిల్, బ్లీచింగ్ కొనుగోలుకు రూ. 18 లక్షలు కేటాయించారు. అయితే ఇంత వరకు టెండర్లు పిలవలేదు. గత ఏడాది నిల్వ ఉన్న ఆయిల్‌నే వినియోగిస్తున్నారు. అది కూడా సక్రమంగా డ్రెయిన్లలో చల్లడం లేదు. ఈ కారణంగా చాలా మంది ప్రజలు దోమ కాటుకు గురై అనారోగ్యాలబారిన పడుతున్నారు. ప్రతీ నెల దోమల



బ్యాంకు రోడ్‌లో పేరుకుపోయిన చెత్త

మందుకు కొంత బడ్జెట్‌ను కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మధుర జ్ఞాపకాలను గుర్తు చేసేవి ఫొటోలే

ఎమ్మెల్యే మాధవనాయుడు

నరసాపురం టౌన్ : ఫొటోల ద్వారా మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నామంటే.. దానికి కారణం లూయిస్ డాగూరే అని ఎమ్మెల్యే మాధవనాయుడు అన్నారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని తీర ప్రాంత ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. శివాలయం సెంటర్‌లోని లూయిస్ డాగూరే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెళ్లిళ్లు, ఇతర శుభకార్యక్రమాలు, ఎందరో మహానుభావుల ఫొటోలు భావితరాలు చూసే అవకాశాన్ని కల్పించిన మహోన్నత వ్యక్తి డాగూరేనన్నారు. అనంతరం అసోసియేషన్ తరపున ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రమాదంలో గాయపడిన కొప్పర్రు ఫొటోగ్రాఫర్‌కు అసోసియేషన్ తరపున ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పోతిరెడ్డి రామారావు, సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు కేపిటల్ రాజు, జి. శ్రీరామ్, సభ్యులు జెమిని రాము, మోహన్, నారాయణ, సందీప్, రాజారామేష్, మున్నా, బద్రీ, పోతిరెడ్డి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మాధవనాయుడును సన్మానిస్తున్న ఫొటోగ్రాఫర్లు

అంగన్‌వాడీ సెంటర్ ప్రారంభం

పట్టణంలోని అంకానివారిపాలెంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ క్లస్టర్ భవనాన్ని ఎమ్మెల్యే మాధవనాయుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ రత్నమాలతో కలసి ప్రారంభించారు. నియోజకవర్గంలోని అద్దె భవనంలో ఉంటున్న అంగన్‌వాడీ భవనాలకు సొంత భవనాలను నిర్మిస్తామన్నారు. సీడీపీవో ఇందిర, కో-ఆర్డినేటర్ హరిత, కౌన్సిలర్లు అబిదా సుల్తానా, పెదసింగ్‌మణి, టీడీపీ నాయకులు కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మా, కొల్లు పెద్దిరాజు, పతివాడ మార్కండేయులు, అంబటి ప్రకాష్, భూపతి నాయుడు, మల్లాడి మూర్తి పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా అదనపు న్యాయమూర్తి నర్సింహమూర్తి

జాతీయ లోక్ అదాలత్‌లో
ఎక్కువ కేసులు పరిష్కరించాలి

నరసాపురం : జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా అన్ని శాఖల అధికారులు, న్యాయవాదులు కృషి చేయాలని జిల్లా అదనపు న్యాయమూర్తి ఎ. నర్సింహమూర్తి అన్నారు. శనివారం కోర్టు హాల్‌లో న్యాయమూర్తులతో కలసి జాతీయ అదాలత్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 9వ తేదీన నిర్వహించే అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంతాలు, పట్టింపులకు పోకుండా కేసులు రాజీ చేసుకునేలా కక్షిదారులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. న్యాయమూర్తులు కె. అరుణ, వై.నాగేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి సూరిబాబు, ఫణికర్, ఏజీపీ వెంకటకృష్ణారావు, కమిషనర్ రమణ, సీఐ సుబ్బారావు, ఎస్ఐ చంద్రశేఖర్, ఎక్సైజ్ ఎస్ఐ ఆనందకుమార్, రెవెన్యూ అధికారి శేఖర్ పాల్గొన్నారు.

నేడు 'చలో కిర్లంపూడి'

నరసాపురం టౌన్ : కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం దీక్షకు మద్దతుగా ఆదివారం కాపు సంఘం నాయకులు 'చలో కిర్లంపూడి' కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. నియోజవర్గంలోని కాపు సోదరులంతా తరలిరావాలని సంఘ నాయకులు కోటిపల్లి సురేష్, తమ్మిశెట్టి బాబ్జి సూచించారు.



శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ రత్నమాల

కొండాలమ్మ ఆర్చి పనులకు శంకుస్థాపన

నరసాపురం టౌన్ : పట్టణంలోని కొండాలమ్మ గుడి సమీపంలో రూ. 3 లక్షలతో చేపట్టే ఆర్చి నిర్మాణ పనులకు శనివారం చైర్‌పర్సన్ రత్నమాల శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణంలోని కొండాలమ్మ ఆలయానికి ఎంతో విశిష్టత ఉందన్నారు. చాలా మంది ప్రజలు అమ్మవారిని దర్శించుకునేందుకు ఇక్కడకు వస్తుంటారన్నారు. ఇక్కడ డ్రెయిన్‌ను అభివృద్ధిపరుస్తామన్నారు. కమిషనర్ రమణ, వీసీ పొన్నాల నాగబాబు, కౌన్సిలర్లు పెదసింగ్ మణి, అధికారి అనంతరామారావు, టీడీపీ నాయకులు కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మా, లక్ష్మీనారాయణ, కొల్లు పెద్దిరాజు, డీఈ శ్రీకాంత్, ఏఈ సురేష్‌బాబు పాల్గొన్నారు.

22న 'చలో విజయవాడ'

నరసాపురం టౌన్ : మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ఈనెల 22న చేపట్టే 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ సూచించింది. శనివారం స్థానిక మీరా గ్రంథాలయంలో సంబంధించిన పోస్టర్‌ను సంఘ నాయకులు ఆవిష్కరించారు. కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సంఘం నాయకులు తెలగంశెట్టి సత్యనారాయణ, పొగాకు నారాయణ, ఎన్.థామస్, పి నాగబాబు, జాకోబ్, పి.నాగభూషణం పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

రైతుమిత్ర గ్రూపులకు రూ. 2 కోట్ల రుణాలు

నరసాపురం టౌన్ : మండలంలోని జేఎల్‌జీ, రైతుమిత్ర గ్రూపులకు రూ. 2 కోట్లు మేర రుణాలను అందించినట్లు ఏవో డాక్టర్ రహీమ్ తెలిపారు. ఖరీఫ్ సాగు చేసే సుమారు 800 మందికి బ్యాంకుల నుంచి రుణాలను అందించామన్నారు. కొత్తగా గ్రూపులుగా ఏర్పడి, ఏ బ్యాంకులో రుణం పొందని రైతులు ఈనెల 22వ తేదీ లోపు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు మెగా అభిమానుల రక్తదాన శిబిరం

నరసాపురం : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని మల్లిపూడి ప్లాజాలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు సంఘ పట్టణ అధ్యక్షుడు యాదంరెడ్డి సుబ్బారావు, కార్యదర్శి బోయిడి శ్రీనివాస్ తెలిపారు. సుమారు 150 మంది అభిమానులు రక్తదానం చేస్తారన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు.

ఘనంగా చిరు జన్మదిన వేడుకలు

నరసాపురం టౌన్ : పట్టణంలోని వలంధర్‌రేవు మున్సిపల్ స్కూల్లో శనివారం మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవనాయుడు విచ్చేసి కేక్ కట్ చేశారు. విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెగాస్టార్ ఆశయాలకు అనుగుణంగా అభిమానులు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యులు డాక్టర్ రాజ్యలక్ష్మి, కౌన్సిలర్ పెదసింగ్ మణి, అభిమాన సంఘం నాయకులు కోపల్లి శ్రీనివాస్, దివి సత్యన్, యాదంరెడ్డి సుబ్బారావు, కొండేటి నాగు, చెన్నంశెట్టి నాగు, బళ్ళ సత్తిబాబు, అడ్డాల రమేష్, పులపర్తి ప్రతాప్, పోలిశెట్టి సాంబ, దివి వెంకటేశ్వరావు, పప్పుల తాతాజీ, కొణిదల శ్రీను పాల్గొన్నారు.



చిన్నారులతో మాట్లాడుతున్న వైద్యాధికారులు

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీపై పరిశీలన

మొగల్తూరు: చిన్నారులకు అందించే ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీపై జిల్లా వైద్యాధికారులు పరిశీలన చేశారు. మండలంలోని కొత్తోట సబ్ సెంటర్ పరిధిలో ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ వేశారా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులు తమ చిన్నారులకు వ్యాక్సిన్ వేశామని తెలియజేయడంతో వారు సిబ్బందిని అభినందించారు. జిల్లా వైద్యాధికారులు డి.మోహన్‌కృష్ణ, కె.పద్మజారాణి, కె.వి రామకృష్ణ, వై.ఏసుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



పగలూ.. రాత్రి కుట్టి చంపేస్తున్నాయి...



పాలకొల్లు: ప్రతి ఇంటా దోమల నివారణ కోసం ప్రతి నెలా ఎంతో కొంత సొమ్ము తీసి పక్కన పెట్టాల్సిందే. లేకుంటే సాయంత్రమైతే దోమల దాడి నుంచి రక్షించుకోవడం కష్టం. ఫాగింగ్ చేసిన దాఖలాలు లేవు. ఎక్కడ ఏ వార్డులో ఏ వీధిలో చూసినా మురుగు డ్రెయిన్లలో దోమలు విస్తారంగా పెరిగిపోతున్నాయి. దోమల నియంత్రణకు పురపాలక సంఘ అధికారులు ఏం చర్యలు తీసుకున్నది అంతుపట్టని ప్రశ్న. మరి నిధులన్నీ ఏమవుతున్నాయో ఆ దేవుడికే తెలియాలి.

అధికారుల లెక్కలు ఇలా...

పట్టణంలో దోమల నివారణకు పురపాలక సంఘం సుమారు రూ. 7 లక్షల 25వేలు నిధులు ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించింది. అయితే వెచ్చించింది మాత్రం ఇప్పటి వరకు సుమారు రూ. 4 లక్షలు మాత్రమే. ఈ నాలుగు లక్షలతో దోమల నివారణ మందు మలాథియాన్ 100 లీటర్లు, బ్లీచింగ్ 200 కిలోలు, ఫినాయిల్ 350 లీటర్లు, నువాన్ మందు 50 లీటర్లు, రాతి ముగ్గు 100 టన్నులు కొనుగోలు చేసినట్లు అధికారులు లెక్కలు చెబుతున్నారు. అయితే ఈ నిధులతో ఆయా మందులు ఎక్కడ ఏ విధంగా వినియోగించారో సంబంధిత అధికారులకే తెలియాలి. ఇకపోతే పట్టణంలో గత 6 మాసాలుగా ఎక్కడా ఫాగింగ్ చేసిన దాఖలాలు లేవు.

దోమల వీర విజృంభణ
ఫాగింగ్ ఊసే లేదు
నిధులు ఏమవుతున్నాయో మరి..

నేరము శిక్ష



బాధిత ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉచిత న్యాయ సేవ

పూరెళ్ళ శ్రీనివాస్,
న్యాయవాది, పాలకొల్లు

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన మహిళలకు ఏ అన్యాయం జరిగినా న్యాయ విజ్ఞాన సేవా సంస్థ ఆ మహిళలకు ఉచితంగా న్యాయసేవలు అందిస్తుంది. ఆ మహిళలపై అత్యాచారానికి పాల్పడినా, మానసిక వేధింపులకు గురిచేసినా, ర్యాగింగ్ చేసినా కేసులు పెట్టవచ్చు. బాధితుల తరపున న్యాయ సేవా సంస్థ వారికి అండగా ఉంటుంది. నేరం రుజువు అయితే రెండేళ్ళ పాటు జైలుశిక్ష, జరిమానా కూడా విధించవచ్చు. అత్యాచారానికి గురైన మహిళలకు ప్రభుత్వం నుంచి పరిహారం కూడా అందుతుంది. పెండింగ్ లేకుండా మహిళలకు న్యాయం అందించడమే న్యాయవిజ్ఞాన సేవా సంస్థ లక్ష్యం.

● పాలకొల్లు రూరల్

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



ఫొటోగ్రాఫర్ రామును సత్కరిస్తున్న దృశ్యం

పాలకొల్లు: ఫొటోగ్రఫీ వల్ల పాత తరాలకు చెందిన ఎందరో మహనీయుల చిత్రాలు నేటి తరానికి అందుతున్నాయని బీసీ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు బిహెచ్ వెంకటేష్ వడయార్ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ గణపతి రావు నివాసంలో జరిగిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ జి రాఘవేంద్ర రావు (రాము)ను ఘనంగా సత్కరించారు. సన్మా న గ్రహీత రాము మాట్లాడుతూ 40 ఏళ్ళుగా తాను ఫొటోగ్రఫీ వృత్తిలో జీవిస్తున్నానని, జీవనానికి లోటు లేదని అన్నారు. తనను గుర్తించి సత్కరించి బీసీ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కోరుకొండ సుబ్బారావు, అంగర సత్యనారాయణ, జీఎస్ఎన్ రవి, వరదా శేషు, జీవీ సుబ్బారావు, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి శ్యాము, కార్యదర్శి జవ్వాది సారధి, కోశాధికారి రవికుమార్ సభ్యులు సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, కె భాస్కరరావు, కె వెంకటేశ్వరరావు, కె సూరిపండు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారికి కృష్ణుని అలంకారం



పాలకొల్లు అర్బన్: స్థానిక కెనాల్ రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా శనివారం స్వామి వారిని శ్రీకృష్ణునిగా ప్రత్యేకంగా అలం కరించారు. స్వామి వారికి తులసి మాల వేసి విష్ణుసహస్ర నామ పారాయణం గావించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గ్రంధి మురళీకృష్ణ, ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త కటికిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా డైలీ మార్కెట్‌లోనూ, శంభన్న అగ్రహారంలోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.

శనీశ్వరునికి తైలాభిషేకాలు

శని త్రయోదశి సందర్భంగా స్థానిక క్షీరా రామలింగేశ్వరస్వామివారి ఆలయంలో ఉన్న శనీశ్వరస్వామి ఉపాలయంలో శనిదేవుడికి భక్తులు తైలాభిషేకాలు చేశారు. శని ప్రభావంతో అనేక ఇబ్బందులు పడే వారు శనీశ్వరునికి ఈ విధంగా చేయడం వల్ల శని గ్రహం వల్ల వచ్చే అనేక ఇబ్బందులు తొలగిపోతాయని ఆలయ అర్చకులు కోట నాగబాబు తెలిపారు. సుమారు 250 మంది తైలాభిషేకాలు చేశారు.

ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం



విద్యార్థులకు డిక్షనరీలు అందిస్తున్న దృశ్యం

పాలకొల్లు రూరల్: ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి అన్నారు. మండలంలోని జడ్పీ పాఠశాలల్లో గత ఏడాది ప్రతిభ కనబరచిన విద్యార్థులకు లంకల కోడేరుకు చెందిన వి. చిరంజీవి అందించిన డిక్షనరీలను విజయలక్ష్మి అందించారు. లంకలకోడేరు జడ్పీ హైస్కూల్లో శనివారం ఎంఈవో ముదునూరి రంగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతిభ ఉన్న విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలో కూడా రాణిస్తారన్నారు. విద్యార్థులు రాణించడానికి మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని సూచించారు. లంకల కోడేరు, దిగమర్రు, చింతపర్రు, అరట్లకట్ట, శివదేవుని చిక్కాల, అగర్తిపాలెం, పూలపల్లి జడ్పీ హైస్కూల్స్‌లో ఈఏడాది 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులందరికీ డిక్షనరీలు అందించారు. మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షు రాలు తాళ్లూరి ధనలక్ష్మి, ఎంపీటీసీలు కర్ని జోగయ్య, మర్రె సామ్యూల్, విద్యాకమిటీ చైర్మన్ రాంబాబు, హెచ్‌ఎం ఐఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



విలేకరి నరేష్‌ను పరామర్శిస్తున్న విప్ అంగర తదితరులు

విలేకరి నరేష్‌కు విప్ అంగర పరామర్శ

పాలకొల్లు అర్బన్: విలేకరి పోకల నరేష్‌ను ప్రభుత్వ విప్ అంగర రామమోహన్ శనివారం పరామర్శించారు. నరేష్ భార్య సూర్యకుమారి ఇటీవల మరణించడంతో విప్ అంగర తన సానుభూతిని తెలిపారు. కాగిత సూర్యనారాయణ, నరసింహారావు తదితరులు ఉన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు : 99854 11548
పాలకొల్లు అర్బన్ : 97053 46813
పాలకొల్లు టౌన్ : 9966374187
పాలకొల్లు రూరల్ : 92485 25459
యలమంచిలి : 94915 55894

బిడ్డకు టీకా తప్పనిసరి

డాక్టర్ జి సుగుణరాజు

యలమంచిలి: పుట్టిన బిడ్డకు తప్పని సరిగా టీకాలు వేయించాలని డాక్టర్ జి సుగుణరాజు అన్నారు. దొడ్డిపట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మామిడితోటలో శనివారం ఏర్పాటుచేసిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సిబ్బంది పనితీరును ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గర్భిణులకు ఆయన తగు సూచనలు ఇచ్చారు. గర్భిణుల దశలో బరువులు మోయరాదని, విశ్రాంతి తీసుకోవాలని పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యమైన బిడ్డ పుడతాడని ప్రతి నెలా డాక్టరుతో చెకప్ చేయించుకోవాలన్నారు. హెచ్‌వి గంటా రత్నకుమారి, ఏఎన్ఎం వసంత, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాల్గో రోజుకు చేరిన సమ్మె

పాలకొల్లు అర్బన్: అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ పిలుపు మేరకు స్థానిక హెడ్ పోస్టాఫీసు వద్ద నిర్వహిస్తున్న డాక్ సేవకుల సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా స్థానిక సంఘ డివిజినల్ కార్యదర్శి పి. జయంతి రావు మాట్లాడుతూ డాక్ సేవక్‌ల డిమాండ్‌లు నెరవేర్చాలని కోరారు. క్లాస్ 3 బ్రాంచ్ కార్యదర్శి సిహెచ్ నారాయణ మూర్తి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. సమ్మెలో సంఘ నాయకులు సిహెచ్. దుర్గాప్రసాద్, రామచంద్రమూర్తి మాట్లాడారు. సిహెచ్ సత్యనారాయణ, ప్రసాదరావు, రామారావు, నరసింహమూర్తి, ఎస్. ఏసుబాబు, టీవీ రెడ్డి, కేసీహెచ్ ప్రసాద్, యలమంచిలి మూర్తి, వైడీకే ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	ఏజెంట్ భైరవ
శ్రీనివాస మినీ	గ్రీన్ కార్డు
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	ఆనందో బ్రహ్మ
దాసరి మినీ	దువ్వాడ జగన్నాథం
మారుతి	నిన్ను కోరి

తీరంలో విస్తారంగా వర్షాలు

• పొలాల్లో నిలిచిన నీరు • పొంగిపొర్లుతున్న డ్రెయిన్లు • ఆక్వా రైతుల్లో ఆందోళన

నరసాపురం : అల్పపీడన ద్రోణి ప్రభావంతో తీర ప్రాంతంలో రెండు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉదయం, సాయంత్రం సమయాల్లో ఒక మోస్తరు నుంచి భారీగా వర్షాలు పడుతున్నాయి. మరోవైపు రెండు రోజులుగా మేఘావృతం కావడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోయింది. ఈ అల్పపీడన ప్రభావం మరో 24 గంటలు కొనసాగవచ్చని వాతావరణ కేంద్రం హెచ్చరించడంతో తీర ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వర్షాలకు పల్లపు ప్రాంతాల్లోని పంట పొలాల్లో నీరు నిలిచిపోయింది. పలుచోట్ల డ్రెయిన్లు పొంగిపొర్లుతున్నాయి. ఇటు భారీ వర్షం కురిసినప్పుడల్లా మెయిన్ రోడ్, స్టేషన్ రోడ్, స్టీమర్ రోడ్‌లో మోకాలు లోతు నీరు నిలుస్తోంది. మరోవైపు వాతావరణం ప్రభావంతో ఆక్వా రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మరో రెండు మూడు రోజులు ఇదే విధంగా వర్షాలు కురిస్తే పంటకు నష్టం వాటిల్లుతుందనే భయం రైతుల్లో నెలకొంది.


నీట మునిగిన మెయిన్ రోడ్డు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నరసాపురం రూరల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే మాధవనాయుడు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఎల్‌బిచర్లలో ఆయన వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని గణేశ్వరవారి పుంతో మొక్కలు నాటారు. మొక్కలు నాటడం వల్ల భవితరాలకు జీవితానిచ్చినవారు అవుతామన్నారు. కావున రోడ్లు, ఇంటి, ఖాళీ ప్రదేశాల్లో వీలైనంత ఎక్కువ మొక్కలు నాటాలన్నారు. పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


అభ్యర్థిని ఇంటర్వ్యూ చేస్తున్న అధికారులు

ఇంటర్వ్యూలకు 148 మంది హాజరు

మొగల్తూరు: మొగల్తూరు ఆంధ్రా బ్యాంకు పరిధిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్వయం ఉపాధి సోపానం పథకంలో ఓసీ (కాపు కార్పొరేషన్) 45, ఎస్సీ 16, బీసీలు 20 మందికి రుణాలందించాల్సి ఉండగా ఓసీలు 110 మంది, బీసీలు 25 మంది, ఎస్సీలు 13 మంది హాజరయ్యారని ఎంపీడీవో పి.రమాదేవి తెలిపారు. బ్రాంచ్ మేనేజర్ బి.గౌతమ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ అందే ఆనంద్‌లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు, జడ్పీటీసీ గుబ్బల నాగరాజు, జన్మభూమి కమిటీ సభ్యులు కలిదిండి కుమార్ బాబు, డొల్లా రత్నంరాజు, పాలా రాంబాబులు పాల్గొన్నారు.


తపాలా కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

డాక్ సేవక్‌ల ఆందోళన

మొగల్తూరు: దీర్ఘకాలికంగా తపాలా శాఖలో సేవలందిస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు శనివారం మొగల్తూరు తపాలా కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ భీమవరం డివిజన్ అధ్యక్షుడు వి.వి నాగేశ్వరరావు, కోశాధికారి జి.ఎస్.ఆర్ నాగరాజు మాట్లాడుతూ జీడీఎస్ కమిటీ రిపోర్టులను తక్షణమే అమలు చేయాలని, రోజుకు 8 గంటలు పని కల్పించి రెగ్యులర్ చేయాలని, కోర్టు తీర్పు ప్రకారం పింఛన్ సదుపాయాన్ని వర్తింప చేసి టార్గెట్‌ల పేరుతో తమపై వేధింపులు లేకుండా చేయాలని కోరారు. ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ పిలుపు మేరకు ఈ నెల 16 నుండి నిరవధిక సమ్మెలో పాల్గొని ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఆందోళనలో గ్రామీణ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

వివేకానందుని బోధనలు ఆచరణీయం


బోధిస్తున్న స్వామి పరిజ్ఞేయానంద

నరసాపురం రూరల్: అంతర్గత శక్తులను ఆవిష్కరించుకోవడం వల్ల మనలో ఉన్న వ్యక్తిత్వ వికాస ప్రాముఖ్యత తెలుస్తుందని రామకృష్ణ ప్రభ సంపాదకులు స్వామిపరిజ్ఞేయానంద మహరాజ్ అన్నారు. శనివారం మండలంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భారత్‌లో తయారీ అనే నినాదం ఎలా ఉందో అదే విధంగా యువతలో వ్యక్తిత్వం నిర్మించుకోవాలన్నారు. స్వామి వివేకానంద పుస్తకాలు చదివితే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. యువతకు మంచి నడవడిక అలవడుతుందన్నారు. తద్వారా లక్ష్యాల వైపు పరుగులు తీస్తారన్నారు. మరో అతిథి స్వామి యోగిషానంద మహరాజ్ మాట్లాడుతూ బుద్ధిని అదుపులో ఉంచుకుంటే ప్రపంచంలో ఏదైనా సాధించవచ్చున్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. వాటి వాడకం పరిమితంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెండ్ డాక్టర్ ఎస్ రమేష్‌బాబు, పాలకవర్గ సభ్యులు అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాళ్ళు డాక్టర్ మధు, డాక్టర్ శ్రీనువాస కుమార్, అధ్యాపకులు డాక్టర్ వీవీఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

సేవలకు గుర్తింపు ఉంటుంది

యలమంచిలి: చేసిన సేవలకు తగిన గుర్తింపు లభిస్తుందని ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎం. సీతారామయ్య అన్నారు. మండలంలోని దొడ్డిపట్ల జిల్లా ఉన్నత పాఠశాలలో సేవలందించిన పలువురు ఉపాధ్యాయుల బదిలీలుపై వేరే పాఠశాలలకు వెళ్ళారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో ఇన్‌చార్జి హెచ్‌ఎం సీతారామయ్య అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేసిన ఎం బాల నాగమణి, పీడీ డి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎం వెంకటేశ్వరరావు, విఎంఎస్ కుమారి, పి రామమూర్తినాయుడు, పివి సత్యనారాయణ, జి కనకప్రసాద్, ఎం సుభద్ర, కెబివిజె సత్యనారాయణ, యం సూర్యలక్ష్మి కె శ్రీనివాసరావు, కెవివి సత్యనారాయణ, ఎం పెద్దిరాజు, టి స్వర్ణలత, బి లక్ష్మీపళని, ఆర్‌ఆర్ సంతోష్‌కుమార్‌లను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులను స్వాగతించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్ళి హెచ్‌ఎం నాగమణి మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి సత్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తాము 8 సంవత్సరాలు సిబ్బంది సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేశామన్నారు. కార్యక్రమంలో యు బంగారుబాబు, జి ఈశ్వరరావు, కె సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


దుప్పట్లు, ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

చక్రా చారిటబుల్ ట్రస్ట్ వితరణ

పాలకొల్లు అర్బన్: చక్రా చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ట్రస్ట్ చైర్మన్ పిఎల్ రాజు సమకూర్చిన రూ. 2 లక్షలు నగదు, దుప్పట్లను 75ఏళ్ళు దాటిన 60 మంది పేద వృద్ధులకు క్షత్రియ సంక్షేమ పరిషత్ కార్యవర్గ సభ్యులు శనివారం అందించారు. స్థానిక క్షత్రియ సంక్షేమ పరిషత్ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి పరిషత్ అధ్యక్షుడు కెవి రామకృష్ణంరాజు అధ్యక్షత వహించారు. అదేవిధంగా పట్టణంలోని 7 జూనియర్ కళాశాలలకు చెందిన 300 మంది విద్యార్థులకు రూ. 2.50లక్షలు చెక్కుల రూపంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు పరీక్ష ఫీజులు నిమిత్తం అందజేశారు. డిగ్రీ విద్యార్థులు ఇద్దరికి పరీక్ష ఫీజు రూ. 6వేలు, ఇంజనీరింగ్ విద్యార్థికి రూ. 10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిషత్ కార్యదర్శి డీటీడీసీ బాబు, సభ్యులు వేగేశ్న రంగరాజు, ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు, భీమవరం డిఎన్‌ఆర్ కళాశాల కార్యదర్శి గాదిరాజు బాబు, చక్రా ఫౌండేషన్ స్థానిక కన్వీనర్ పెన్మెత్స బుద్దరాజు పాల్గొన్నారు.

చంద్రన్న బీమాతో రక్షణ

మొగల్తూరు: చంద్రన్న భీమాతో పేదలు, కార్మికుల కుటుంబాలకు ఆర్థికంగా రక్షణ కలుగుతుందని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తిరుమాని కృష్ణవేణి తెలిపారు. శనివారం కొత్తోట గ్రామంలో మృతి చెందిన కొపనాతి నాగరాజు కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమాలో భాగంగా తక్షణ సహాయంగా రూ.5వేలు అందించారు. టీడీపీ నాయకుడు పాల్గొన్నారు.


డాగూరే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫోటో గ్రాఫర్‌లు

తీపి గుర్తులను మిగిల్చే ఫొటోగ్రఫీ

మొగల్తూరు: తీపి గుర్తులను మిగిల్చేది ఫోటో గ్రఫీ మాత్రమేనని మొగల్తూరు ఏరియా ఫోటోగ్రాఫర్‌లు పేర్కొన్నారు. శనివారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొగల్తూరు ఏరియా ఫోటోగ్రాఫర్లు స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌లో కెమెరా సృష్టికర్త డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు తోట వెంకట కృష్ణ మోహన్ (చిట్టి), దొంగ సుబ్రహ్మణ్యం, తోట వాసు, కుక్కల సత్యనారాయణ, మల్లుల సత్యనారాయణ, దూసనపూడి శివ, కారుమూరి మోహన్, లక్కు శేషు, పాలా గోపాలం, కోట్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్వ్యూలు

350 మంది ఎంపిక

థామస్ బ్రిడ్జి (నరసాపురం అర్బన్): మండలంలో వివిధ గ్రామాల్లో నిరుద్యోగుల కోసం గత మూడు రోజులుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధి రుణ ఇంటర్వ్యూలు కొనసాగుతున్నాయి. వివిధ బ్యాంకుల ప్రతినిధులతో కలిసి ఎంపీడీవో కె కన్నంనాయుడు, ఎంపీపీ కనకరాజులు ప్రతి రోజూ రుణ గ్రహీతలను ఎంపిక చేస్తున్నారు. శనివారం విజయా బ్యాంకు అనుమతితో 350 మంది అర్హులను ఎంపిక చేశారు. వీరి అర్హతలు, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని వీరిని ఎంపిక చేసినట్టు ఎంపీడీవో కె కన్నమనాయుడు తెలిపారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న స్వర్ణాంధ్ర కళాశాల పాలకవర్గ సభ్యులు

ఆడ్ ప్రోగ్రామింగ్ ఆవిష్కరణ

నరసాపురం రూరల్: స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అధ్యాపకులు డాక్టర్ టి మురళీమోహన్ రచించిన ఆడ్ ప్రోగ్రామింగ్ పుస్తకాన్ని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ రమేష్‌బాబు అవిష్కరించారు. కంప్యూటర్ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా అధ్యాపకులు ఈ పుస్తకాన్ని రచించారన్నారు. ఇటువంటి పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం, సబ్జెక్టులపై పట్టు సాధించడం తదితర విషయాలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కె త్రినాధ్, అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనువాసకుమార్ పాల్గొన్నారు.

శ్రీవారికి అభిషేకాలు

మొగల్తూరు: స్థానిక దయాల్‌దాస్‌పేటలో యున్న శ్రీ కేతకిపుర సామ్రాజ్య కలియుగ భూ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తులు ఆహ్వానం

బుట్టాయగూడెం : బుట్టాయగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గణితం సబ్జెక్టులో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేసేందుకు రిటైరైన లెక్చరర్లు, ఎంఎస్సీ గణితంలో పాసైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. కమిషనర్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ గుంటూరు వారి ఉత్తర్వుల మేరకు సర్టిఫికెట్స్ నకళ్లను జతచేసిన దరఖాస్తులను ఈ నెల 31వ తేదీలోపు కళాశాల కార్యాలయానికి పంపాలన్నారు. 2017-2018 సంవత్సరానికి మాత్రమే గెస్ట్ ఫ్యాకల్టీ అమలులో ఉంటుందన్నారు. ప్రతిభ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక నిర్వహిస్తామని, ఎంఎస్సీ పాసైన స్కూల్ అసిస్టెంట్లు(రిటైర్డ్) కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాలకు 08821-272122, 96521 53127 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నేరము-శిక్ష



దౌర్జన్యానికి పాల్పడితే ఏడాది జైలు

ఉమ, హెడ్‌కానిస్టేబుల్, జీలుగుమిల్లి, పోలీస్ స్టేషన్

సమస్యల్ని సాధ్యమైనంత వరకు చట్ట ప్రకారం సామరస్యంగా పరిష్కరించుకోవాలి. దౌర్జన్యానికి పాల్పడితే సెక్షన్ 323-1 ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసి ఏడాది జైలు శిక్ష విధిస్తారు. దౌర్జన్యం చేసిన సందర్భంలో ఎదుటి వ్యక్తి గాయపడితే 324 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేస్తారు. ఎదుటి వ్యక్తిని చంపుతానని బెదిరిస్తే సెక్షన్ 506 ప్రకారం రెండేళ్ళ వరకు జైలు శిక్ష విధిస్తారు. భార్య భర్తల మధ్య గొడవలు వస్తే సాధ్యమైనంత వరకు కేసుల వరకు వెళ్లకూడదు.

● జీలుగుమిల్లి



పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్న తహసీల్దార్ ముక్కంటి

పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేత

పోలవరం : పోలవరం ప్రాజెక్టులో భాగంగా ఎల్ఎండీ గ్రామంలో సేకరించిన భూములకు సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాలను భూమికి భూమి ఇచ్చిన రైతులకు అందజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో కొండ్రుకోట పంచాయతీ పరిధిలో 40 మంది రైతులకు 60 ఎకరాలకు సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పూనెం సింగన్నదొర, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐగా సూర్యభగవాన్ బాధ్యతల స్వీకరణ

కొయ్యలగూడెం : కొయ్యలగూడెం ఎస్ఐగా సూర్యభగవాన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన తాడేపల్లిగూడెం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. కొయ్యలగూడెం ఎస్.ఐ పోస్టు మూడు నెలలుగా ఖాళీగా ఉంది. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ పవన్‌కుమార్‌ను మూడు నెలల క్రితం కొవ్వూరు సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి ఎస్ఐ నియామకం జరగలేదు. బాధ్యతలు చేపట్టిన ఎస్.ఐను సిబ్బంది, తదితరులు అభినందించారు.

మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా దళితులు ధర్నా

బుట్టాయగూడెం : దళితుల పట్ల మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ దళితులు తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ఆందోళన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితులు చదువుకోరని మంత్రి అనడంలో వాస్తవం లేదని, నేడు అత్యున్నత స్థానాలైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ వంటి స్థానాల్లో ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. భారతీయులు గర్వించదగ్గ స్థానాలు రిజర్వేషన్ల వలన రావని, చదువుల్లో రాణిస్తేనే వస్తాయని మంత్రి తెలుసుకోవాలని హితవు పలికారు. తక్షణమే ఆయన తన మాటలను వెనక్కి తీసుకోవాలని, లేకుంటే ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో టీడీపీకి దళితులు తగిన బుద్ధి చెబుతారని ఆగ్రహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ చిన్నికృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు కొరం దుర్గారావు, కొదం కడియ్య, నక్కా శివాజీ, కొంప్రు కార్తీక్, ఎస్.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ చిన్నికృష్ణకు వినతిపత్రాన్ని అందజేస్తున్న దళితులు

పాఠశాల అభివృద్ధికి సాయం చేస్తా

జీలుగుమిల్లి: వంకవారిగూడెంలో వాల్మీకి విజ్ఞాన కేంద్రం ప్రతిభ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు అన్నారు. వంకవారిగూడెంలో శనివారం వీహెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టివిఎస్.రవికుమార్ కుమారుడు రామకిషోర్, మౌనికల వివాహానికి ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంపీ గంగరాజు మాట్లాడుతూ భారతీయ సేవా సమితి ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వంకవారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రానికి సాయం అందిస్తానన్నారు. వసతి గృహం చుట్టూ ప్రహరీ నిర్మించడానికి నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామస్తులు వంకవారిగూడెం సమీప రహదారిపై ప్రమాదకరంగా ఉన్న కాలువపై కల్వర్టు ఏర్పాటు చేయాలని ఎంపీని కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులతో సమస్యపై చర్చించి పరిష్కరిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్, కేంద్ర పొగాకు బోర్డు డైరెక్టర్ గడ్డమణుగు సత్యనారాయణ, నాయకులు గడ్డమణుగు రవికుమార్, గారపాటి సత్యనారాయణ, పులకండం మోహన్, భారతీ సేవా సమితి సభ్యులు హాజరయ్యారు.



వీహెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్ కుమారుని వివాహానికి హాజరైన ఎంపీ గోకరాజు గంగరాజు, తదితరులు

గిరిజనుల భూములకు హద్దులు చూపండి

బుట్టాయగూడెం : పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాల నిర్వాసితులకు కేటాయించిన భూముల హద్దులను చూపాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ధర్ముల సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దొరమామిడిలో శనివారం నిర్వాసితుల సంఘం నాయకుడు వేట్ల రాజారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేలేరుపాడు మండలంలోని కొయిదా, కాపారం, కాకివ న్నూరు, పేరంటపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసిత గిరిజనులకు దొరమామిడిలో ప్రభుత్వం భూములు కేటాయించిందని, భూమి హద్దులు చూపకుండా కేవలం సర్వే నెంబర్లు, విస్తీర్ణం మాత్రమే కాగితాలపైన వేసి ఇచ్చారని, హద్దులు చూపలేదని అన్నారు. భూములలో వ్యవసాయం చేసేందుకు నిర్వాసితులు సిద్ధపడుతున్నందున హద్దులు చూపాలని కోరారు. కేటాయించిన భూములను నిర్వాసితులకు స్వాధీనం చేయకుండా తెలుగుదేశం నాయకులు అడ్డుపడుతున్నారని, భూములను ఎకరాకు 25 వేలకు కౌలు తీసుకుని నిర్వాసితులకు ఏడు వేలు మాత్రమే ఇచ్చి మిగిలిన 18 వేలను నియోజకవర్గ నాయకులతో కలిసి అధికారులు పంచుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో యు.ఏసుబాబు, పి.నూకరాజు, కె.వాసు, మడకం చలపతి, టి.బాబురావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యూడెమోక్రసీ నాయకుడు ధర్ముల సురేష్

'పంచాయతీ అభివృద్ధికి సహకరించని సర్పంచ్'

టి.నర్సాపురం : తిరుమలదేవిపేట పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ సహకరించకపోవడం వలన పలు అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వీరాస్వామినాయుడు (పెదనాయుడు) ఆరోపించారు. తిరుమలదేవిపేటలో నివాసం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా పంచాయతీ తీర్మానం ఇవ్వకుండా సర్పంచ్ అడ్డుపడుతున్నారన్నారు. బస్ షెల్టర్ నిర్మాణానికి తీర్మానం ఇవ్వకుండా అడ్డుపడిందివాస్తవం కాదా అని ప్రశ్నించారు. వందరామన్నపాలెంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి తీర్మానం లేకపోవడం వలన రూ.5 లక్షల నిధులు దుర్వినియోగమయ్యాయన్నారు. తిరుమలదేవిపేటలో పారిశుధ్యం లోపించిందని, డ్రైనేజీ సక్రమంగా లేదని విమర్శించారు. ఎంతో కొంత అభివృద్ధి జరిగింది అంటే అధికార పార్టీ సహకరించడం వలనే అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు తోట లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ కలపాల మరియమ్మ, పారేపల్లి వెంకట రామయ్య, వెలిన సూర్యప్రకాష్, రాయపూడి లింగాచారి, చిన్న పెంటారావు, రాంబాబు, వెలిబోయిన వెంకట రామారావు తదితర నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు



నాటుసారా నిషేధించాలని ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

నాటుసారా అరికట్టాలి

జీలుగుమిల్లి : గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు, నాటుసారా లేకుండా ఉండేందుకు డ్వాక్రా మహిళల్లో చైతన్యం రావాలని ఎక్సైజ్‌శాఖ అధికారులు అన్నారు. నవోదయం కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డిగూడెం అబ్కారీశాఖ ఆధ్వర్యంలో శనివారం పి.అంకంపాలెంలో గొలుసు దుకాణాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. డీసీ వైబీ.భాస్కర్ ఆదే శాల మేరకు మద్యం గొలుసు దుకాణాల్ని లేకుండా చేయాలని, వాటి వలన కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. సీఐ. శ్రీనివాసరావు, హెడ్‌కానిస్టేబుల్ గణపతి, ఎండీ ఉమర్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండో విడత అర్హుల జాబితా విడుదల

పోలవరం : పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురయ్యే రెండో విడ తలోని గ్రామాలకు సంబంధించిన అర్హుల జాబితాను ఆర్అండ్ఆర్ కమిషనర్ ఆమోదించారని పోలవరం తహసీల్దార్ ముక్కంటి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జాబితాను పునారావాస గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద ఉంచామన్నారు. మొత్తం 19 ముంపు గ్రామాలకు సంబంధించి ఎంత మంది నిర్వాసితులు ఉన్నది కుటుంబాల వారీగా సీట్లలను జాబితాలో ఉంచడం జరిగిందన్నారు. నిర్వాసితులంతా జాబితాను పరిశీలించి అభ్యంతరం ఉంటే తెలియజేయాలన్నారు.



రూ.50 వేలు ఫండ్‌ను అందజేస్తున్న దాతలు లీలాకృష్ణ బ్రదర్స్

పాఠశాలకు రూ.50వేలు విరాళం

కొయ్యలగూడెం : దిప్పకాయలపాడు ఎంపీయూపీ పాఠశాలకు గ్రామానికి చెందిన మల్లిన లీలాకృష్ణ, అతని సోదరుడు మౌళి రూ.50 వేలు విరాళం అందజేశారు. శనివారం పాఠశాల హెచ్ఎం ఎం.ఎ.నబీకి నగదును అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలకు ఫండ్‌ను ఉపయోగించుకోవచ్చన్నారు. తమ తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల అభివృద్ధికి ఫండ్‌ను అందజేశామని తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి సహకరించిన దాతలను పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నశ్రీ, ఎం.నిర్మలారాణి పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

జీలుగుమిల్లి: ఆలిండియా గ్రామీణ డాక్ యూనియన్ సభ్యులు తమ సమస్యల్ని పరిష్కరించాలని జీలుగుమిల్లి సబ్ పోస్టాఫీస్ వద్ద శనివారం సమ్మె నిర్వహించారు. జీడీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలిండియా జనరల్ సెక్రటరీ ఎస్ఎస్ మహదేవయ్య మాట్లాడుతూ జీడీఎస్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని, ఎనిమిది గంటల పని కల్పించి, సీఎల్‌తోపాటు సర్వెంట్ హోదా కల్పించాలని అన్నారు. ఢిల్లీ, మద్రాస్ క్యాట్ బెంచ్‌ల తీర్పు ప్రకారం సభ్యులకు పింఛన్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో జీఎస్ ఎస్.శాస్త్రి, డి.రంగయ్య, జె.త్రినాథమూర్తి పాల్గొన్నారు.


కొయ్యలగూడెంలో..

కొయ్యలగూడెం : ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరుతూ గ్రామీణ డాక్ సేవకులు సమ్మె నిర్వహించారు. నాలుగు రోజు శనివారం కూడా గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఉద్యోగులకు పే కమిషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే తమకు న్యాయం చేయాలని కోరారు. వీరికి జిల్లా మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి మద్దతు తెలిపారు.

దోమే కదా అని వదలొద్దు!

పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న దోమలు

తణుకు : పట్టణంలో దోమలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి.. ప్రజలకు పెద్ద సమస్యగా ఉన్నా.. అధికారులు.. నాయకులకు సమస్య చిన్నదిగానే కనిపిస్తోంది. పట్టణవాసులంతా అధికారులు ఏమైనా చర్యలు చేపట్టకపోతారా అని చూస్తుంటే అవీ తూతూమంత్రంగానే ఉంటున్నాయి. ఈ ఏడాది ఖర్చు చేసిన నిధులే అందుకు ఉదాహరణగా నిలుస్తున్నాయి.ఈ ఏడాది దోమల నిర్మూలనకు రూ. 8 లక్షలు కేటాయిస్తే ఇప్పటి వరకూ ఖర్చు చేసింది కేవలం రూ. 1.42 లక్షలే..అది కూడా పాగింగ్‌తో పాటు దోమల నిర్మూలనకు ఉపయోగించే ఆయిల్స్‌కు ఖర్చు చేశారు. 34 వార్డులను రెండు డివిజన్లుగా ఏర్పాటు చేసి ప్రతీ రోజూ రెండు వార్డులు చొప్పున రెండు డివిజన్లలో నాలుగు వార్డుల్లోనూ పాగింగ్ చేస్తున్నారు.అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా పట్టణంలోని ఖాళీ స్థలాల వల్ల దోమలు పెరిగిపోతు న్నాయి. ఖాళీ స్థలాల్లో నీరు నిలిచిపోయి దోమలకు అవాసంగా మారుతున్నాయి. గతేడాది ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులిచ్చి వదిలేశారు.ఈ ఏడాది అయితే అటువంటిదేం లేదు. దీంతో ఖాళీ స్థలాల్లో నీరు నిలిచిపోయి దోమలు విజృంభిస్తున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అర్ధరాత్రి అయితే చాలు తలుపులు తెరవాలంటేనే భయపడుతున్నారు. నేడు దోమల నిర్మూలన దినంలో భాగంగా అధికారులు స్పందించి దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


బ్యాంక్ కాలనీలో ఖాళీ స్థలంలో నిలిచిన నీరు

నేరము శిక్ష



ప్రమాదాలు.. సెక్షన్లు

డీవీఎస్ఎస్ఎన్ మూర్తి, లాయర్, తణుకు

నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఒకరి మృతికి కారణమైన వారికి 304 కింద కేసు నమోదు చేస్తారు. స్వల్పగాయాలైతే 337 కింద తీవ్రగాయాలుఅయితే 338 కింద కేసులు నమోదు చేస్తారు. ఈ కేసులను బెయిల్‌బుల్‌గా పరిగణిస్తారు.337 సెక్షన్ కింద కేసు నమోదై నేరం రుజువైతే ఆరు నెలల జైలు, 500 జరిమానా విధిస్తారు.తీవ్రగాయాలైతే 338 కింద కేసు నమోదు చేస్తారు. నేరం రుజువైతే రెండేళ్ల జైలు, రూ. 1000 జరిమానా విధిస్తారు.

● అత్తిలి

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 13,14 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 20న డెలివరీ ఇస్తారు.. ఫోన్ః 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 15,16 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 20న డెలివరీ ఇస్తారు.ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 15,16 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 20న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776. - తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	జయ జానకి నాయక
మినీ లక్ష్మి	లై
నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
మినీ నరేంద్ర	శమంతకమణి
శ్రీచిత్ర	అనబెల్
వెంకటేశ్వర	ఆనందో.. బ్రహ్మ
ప్రత్యూష	ఫిదా
ప్రత్యూష మినీ	నక్షత్రం

అత్తిలి :

వెంకట్రామ	లై
కనకదుర్గ	జయ జానకి నాయక

కార్మిక హక్కుల సాధనకు ఉద్యమించాలి

సీఐటీయూ అధ్యక్షుడు రాజారామ్మోహనరావు

తణుకు : కార్మికుల హక్కులను పోరాటాలు ద్వారా సాధించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వి.రాజా రామ్మోహనరావు అన్నారు. స్థానిక అమరవీరుల భవనంలో శనివారం నిర్వహించిన అనంతలక్ష్మి టెక్స్‌టైల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ 3వ వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు ఎన్నో చట్టాలు ఉన్నప్పటికి యాజమాన్యాలు అమలు చేయడం లేదన్నారు. దీనిలో భాగంగా పలు తీర్మానాలు చేశారు.కార్మికులకు రూ. 18 వేలు వేతనం ఇవ్వాలని,కార్మిక చట్టాలు అమలు చేయాలని, పెరుగుతున్న ధరల కనుగుణంగా వేతనాలివ్వాలని తీర్మానాలు ప్రవేశపెట్టారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా యు.రాజా రామ్మోహనరాయ్, అధ్యక్షుడిగా డీవీఎస్.వేణు,ఉపాధ్యక్షులుగా కె.వెంకటేశ్వరరావు, పి. దక్షిణామూర్తి,బి.రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా పీవీ ప్రతాప్, సహాయ కార్యదర్శిగా ఎం.నాగేశ్వరరావు, యు. గంగ రాజు, వి. హరినారాయణ, కోశాధికారిగా చంద్రశేఖర్, కె. శ్రీనివాస్, 30 మంది సభ్యులను ఎన్నుకున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాజా రామ్మోహనరావు

వరాల వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

అత్తిలి : ఈడూరు వరాల వెంకటేశ్వర స్వామికి శనివారం ఘనంగా పూజలు చేశారు. అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.


సీనియర్ సభ్యులకు సన్మానం చేస్తున్న అసోసియేషన్ సభ్యులు

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

తణుకు : కెమెరా సృష్టికర్త డాగూరె కారణంగా ఎంతో మంది ఫొటోగ్రఫీ వృత్తిలో ఉపాధి పొందుతున్నారని అసోసియేషన్ అధ్యక్షుడు ఉరదాళ్ల రాంబాబు అన్నారు. లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు.తణుకు ఏరియా ఫొటో అండ్ వీడియో కలర్ లాబ్స్, మిక్సింగ్ యూనిట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ చేశారు. ఛాయా చిత్ర ప్రదర్శనకు 280 ఫొటోలు వచ్చాయి.స్టైల్ స్టూడియో అధినేత నాగరాజు (ప్రథమ),ప్రకాష్ మిక్సింగ్ యూనిట్ అధినేత ప్రకాష్‌కు ద్వితీయ బహుమతి దక్కింది. దీనిలో భాగంగా సీనియర్ సభ్యులను సన్మానించారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి : చైర్మన్

తణుకు అర్బన్ : స్వయం ఉపాధి సోపాన పథకం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు.సోపానం 2017-18 అభ్యర్థులకు శనివారం ఆంధ్రాబ్యాంక్ మెయిన్ బ్రాంచిలో ఇంటర్వ్యూలు నిర్వహించి మాట్లాడారు.రుణాలు తీసుకోవడమే కాదు సక్రమంగా చెల్లించాలన్నారు. మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్ మాట్లాడుతూ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.కమిషనర్ జి.సాంబశివరావు మాట్లాడుతూ 31వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. 21వ తేదీన ఎస్‌బీహెచ్ బ్రాంచిలకు దరఖాస్తు చేసిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కలగర వెంకట కృష్ణ,హుస్సేన్ అహ్మద్, దేవరకొండ సూర్యనారాయణ, జహంగీర్ బాషా, కె.నాగరమేష్ పాల్గొన్నారు.


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న చైర్మన్, బ్యాంకు అధికారులు

22న కార్మికుల చలో విజయవాడ

తణుకు : మునిసిపల్ కాంట్రాక్టు కార్మికులు ఉపాధికి నష్టం తెచ్చే జీవో 279 రద్దు చేయాలని ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. స్థానిక సురాజ్యభవన్‌లో శనివారం నిర్వహించిన మునిసిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 22న ఛలో విజయవాడ నిర్వహిస్తున్నారు. అనంతరం ఛలో విజయవాడ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోరాడ నాగేశ్వరరావు,బంగారు కరుణరాజు, లోచర్ల పెద్దిరాజు, గూడెల్లి వెంకటేశ్వరరావు, ఉండ్రాజవరపు వెంకటేశ్వరరావు, దువ్వాపు గంగాధర్, నంద్యాల తాతయ్య పాల్గొన్నారు.

కళాయి కనెక్షన్లకు దరఖాస్తులు స్వీకరణ

తణుకు అర్బన్ : పట్టణ ప్రజలందరికి సురక్షిత నీరందించడమే లక్ష్యమని చైర్మన్ పరిమి వెంకటేశ్వరరావు అన్నారు. మునిసిపాలిటీ పరిధిలోని 27వ వార్డు అరుంధతీ పేటలో రక్షిత మంచినీటి మేళాను ప్రారంభించారు.లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి 30 మంది నుంచి బీపీఎల్ ట్యాప్‌లకు దరఖాస్తులు స్వీకరించారు. ఇప్పటికి 3 వేల 200 కనక్షన్లు ఉన్నాయని 15 వేల మందికి కనెక్షన్లు ఇచ్చే సామర్థ్యం ఉందన్నారు. మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్ మాట్లాడుతూ మునిసిపాలిటీ నీరు సురక్షితమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బసవా రామకృష్ణ, కౌన్సిలర్ కలగర వెంకట కృష్ణ, కుప్పాల ఇందిరాదేవి, కమిషనర్ జి.సాంబశివరావు, ఏఈ సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

16 మంది చిన్నారులకు ఎంఆర్ టీకా

తణుకు అర్బన్ : ఎంఆర్ వ్యాక్సిన్ ప్రతీ చిన్నారికి వేయించే విధంగా ప్రజలు సహకరించాలని డాక్టర్ దుర్గా మహేశ్వరరావు అన్నారు. తణుకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి శనివారం ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. టెన్‌కిడ్ ప్లే స్కూలు, మల్లికాసుల పేట అంగన్ వాడీ కేంద్రం, పీపీ యూనిట్‌లో విద్యార్థులకు మొత్తం 16 మందికి టీకా వేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

34 మందికి సోపాన ఇంటర్వ్యూలు

తణుకు : సబ్సిడీ రుణాలు సద్వినియోగించుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు ఆత్మకూరి బుల్లిదొరరాజు అన్నారు. తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు వేల్పూరు ఆంధ్రా బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోపాన ఇంటర్వ్యూలు నిర్వహించారు.మొత్తం 34 మందిని ఎంపిక చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వల్లూరి వెంకట రామ్మోహన్, ఎంపీడీవో జి.రమణ, సర్పంచ్ పెనుమర్తి వెంకటలక్ష్మి, ఈవోపీఆర్‌డీ రామకృష్ణ, ఆంజనేయులు, బ్యాంకు మేనేజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన సత్రానికి విరాళం

ద్వారకాతిరుమల : శ్రీవెంకటేశ్వరస్వామి అన్నదాన ట్రస్టుకు సజ్జాపురం గ్రామానికి చెందిన కరుటూరి వెంకట్రావు, శ్రీలక్ష్మి దంపతులు ఒక లక్షా 116 రూపాయలను అన్నదాన ట్రస్టుకు విరాళంగా అందజేసినట్లు దేవస్థానం ఈవో వేండ్ర త్రినాధరావు తెలిపారు. విరాళం అందజేసిన దాతలకు స్వామివారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదాలను అందజేశారు.

పట్టుకుంటే.. ప్రమాదమే!

పాఠశాల పక్కనే చేతికందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ - భయపడుతున్న తల్లిదండ్రులు

అత్తిలి : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చేతికందే ఎత్తులో ఉండకూడదు.. ఇదీ విద్యుత్ శాఖలో ఒక నిబంధన.. అయితే ఇది ఎక్కడా పాటించరు. దాదాపు అన్ని చోట్లా చేతికందే ఎత్తులోనే ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటాయి. అయితే పెద్దలు తిరిగే చోట ఇలా ఉన్నా పరవాలేదు.. అదే పిల్లలు తిరిగే చోట చేతికందే ఎత్తులో ఉంటే ఎలా ఉంటుంది. ప్రమాదమే కదా.. అత్తిలి మండలం ఆరవల్లిలో అలాగే ఉంది. దీంతో తల్లిదండ్రులు భయపడుతున్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. అయితే ఆ ట్రాన్స్‌ఫార్మర్ చేతికందే ఎత్తులో ఉంది.సమీపంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉన్నాయి. అయినా ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. విద్యార్థులు ఆదమరుపుగా వెళితే ప్రమాదం జరుగుతుందని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రక్షణ వలయం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



చేతికందే ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

విద్యా..ఉద్యోగాల్లో కాపులకు రిజర్వేషన్లు కావాలి

డీసీసీబీ చైర్మన్ ముత్యాల వెంకట రత్నం

తణుకు: కాపులకు విద్యా,ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డీసీసీబీ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు అన్నారు. తేతలిలో జరుగుతున్న టీడీపీ నాయకత్వ శిక్షణ శిబిరం 12వ బ్యాంచ్ ముగింపు సభలో ఆయన మాట్లాడారు. కాపులను బీసీల్లో చేర్చడం ఖాయమన్నారు. దీనిలో భాగంగానే కాపు కార్పొరేషన్ ద్వారా రూ. 1000 కోట్లతో ఆర్థిక పరమైన అభివృద్ధికి విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. నవ్యాంధ్ర నిర్మాణం, విజన్ 2029 సమర్థ సాగునీటి నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ కేంద్రం డైరెక్టర్ మద్దిపాటి వెంకటరాజు శిక్షణ ఇచ్చారు. అనంతరం శిక్షణ పొందిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.గమనం, ఎ.శివశ్రీ, జీపీ రాజు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల్లో బహుమతులు అందజేస్తున్న రత్నం తదితరులు

6,492 మందికి ఎంఆర్ టీకా

తణుకు అర్బన్: ఎంఆర్ టీకా 9 వేల 2 మంది పిల్లలకు వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 6 వేల 492 మందికి వేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి టీఎల్ సౌమ్యహరిణి తెలిపారు. తణుకు మండలం వేల్పూరు పీహెచ్‌సీలో శనివారం ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంఆర్ టీకా వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ , ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

25 ఎకరాల భూములకు వేలం

అత్తిలి : మండల పరిధిలో వక్ఫ్ భూములు వేలం పాట నిర్వహించినట్లు తహసీల్దార్ కనకరాజు తెలిపారు. అత్తిలి, పాలూరు గ్రామాల్లో 25.67 ఎకరాల భూమికి వేలం నిర్వహించామని తెలిపారు.వేలం పాట నిర్వహించిన భూములు వివాదం కోర్టులో ఉన్నందున కోర్టు ఆదేశాల మేరకు వేలం వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేశామని చెప్పారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ షేక్ మీరా సాహెబ్, ఆర్ఐ దావీదురాజు, మురళీమోహన్ పాల్గొన్నారు.

రేపటి నుంచి ఇంటర్వ్యూలు

అత్తిలి : సోపానం పథకానికి దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 21 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో ఆర్.విజయరాజు తెలిపారు. 21న ఈడూరు , అత్తిలి గ్రామాలకు చెందిన వారికి ఇంటర్వ్యూలు జరుగుతున్నాయన్నారు. 22న కొమ్మర,పాలి, 23న అత్తిలి, మంచిలి, 24న తిరుపతిపురం, వరిగేడు, 28న కె. సముద్రపుగట్టు, ఉరదాళ్ళపాలెం, 29న గుమ్మంపాడు, బల్లిపాడు ,30న దంతిపల్లి, ఆరవల్లి , లక్ష్మీనారాయణపురం, ఉనికిలి చెందిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.



దాగూరే చిత్రపటం ఎదుట నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

అత్తిలి: ఫొటో వీడియో గ్రాఫర్స్ సమైక్యంగా ఉంటూ యూనియన్ బలోపేతం చేయాలని అత్తిలి ఏరియా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సలాది నటరాజ్ అన్నారు.అత్తిలి ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందం తాతయ్య మాట్లాడుతూ ఫొటోగ్రఫీ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు సంక్షేమ నిధి కేటాయించాలన్నారు.దీనిలో భాగంగా డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేడు 36 ఎకరాలకు వేలం పాట

ఇరగవరం: ఇరగవరంలో 33.67 ఎకరాల వక్ఫ్ బోర్డు వ్యవసాయ భూములను ఈ నెల 22వ తేదీన వేలంపాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జి.మమ్మి తెలిపారు. ఏడాది లీజుకు గాను వేలం పాట వేస్తున్నామన్నారు. రూ. 10 వేలు ధరావతు చెల్లించి పాటకు హాజరుకావాలన్నారు. వేలందారులు గమనించాలని సూచించారు.

డిజిటల్ సేవలపై అవగాహన అవసరం

గుమ్మంపాడులో సీనియర్ జడ్జి కేశవరావు

అత్తిలి : డిజిటల్ బ్యాంకింగ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ అడిషనల్ అండ్ సెషన్స్ జడ్జి కేశవరావు అన్నారు.నూరుశాతం డిజిటల్ గ్రామం గా రూపుదిద్దుకున్న గుమ్మంపాడు గ్రామాన్ని శనివారం సందర్శించి మాట్లాడారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు డిజిటల్ బ్యాంకింగ్ సేవలకు అలవాటు పడాలన్నారు.బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ డీవీ రెడ్డి మాట్లాడుతూ ఏ సమయంలోనైనా ఆన్‌లైన్‌లో నగదు బదిలీ చేసుకోవచ్చు న్నారు. ఈ సందర్భంగా సీనియర్ జడ్జి కేశవరావు, జోనల్ మేనేజర్ జీవీ రెడ్డిని సన్మానించారు.కార్యక్రమంలో ఏరియా మేనేజర్ జోగేశ్వరరావు, సర్పంచ్ రామరాజు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి

35 మందికి సోపానం ఇంటర్వ్యూలు

ఇరగవరం : సబ్సిడీ రుణాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి సూచించారు.ఇరగవరం మండలం కావలిపురం, వేల్పూరు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నిరుద్యోగ అభ్యర్థుల రుణాలకు శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీలు 3, బీసీలు18, కాపు 14 మొత్తం 35 మందిహాజరైనట్లు తెలిపారు. యువత రుణాలు అందుకుని వెంటనే యూనిట్లు స్థాపించాలని సూచించారు.యువత స్వయంగా ఎదగాలనే ప్రభుత్వం ఇటువంటి పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పూరు ఎస్‌బీఐ మేనేజర్ సంధ్యాప్రియ, వంక సోమచంద్రరావు, మురళి పాల్గొన్నారు.

ఆలయ దర్శిని

❖ **కపర్దీశ్వర స్వామి ఆలయం :** మునిసిపల్ కార్యాలయం పక్కన ఉంది. ప్రతీ సోమవారం శివపార్వతులకు అభిషేకాలు, పూజలు చేస్తారు.

❖ **కేశవస్వామి దేవస్థానం :** శ్రీ మహాలక్ష్మి సమేత కేశవ స్వామికి నిత్యపూజలు జరుగుతాయి.

❖ **సిద్ధేశ్వర స్వామి ఆలయం :** సంత మార్కెట్ సమీపంలో శివాలయం. ప్రతీ సోమవారం అభిషేకాలు, పూజలు చేస్తారు.

❖ **వెంకటేశ్వర స్వామి ఆలయం :** ప్రతీ శనివారం ప్రత్యేక పూజలు , నిత్యం నిత్య పూజలు, భజనలు జరుగుతాయి.

❖ **శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయం :** ప్రతీ మంగళవారం ఆంజనేయ స్వామికి తమలపాకు, గంగసింధూర పూజలు, భజనలు జరుగుతాయి.

❖ **సూర్యదేవాలయం :** ప్రతీ ఆదివారం స్వామికి అభిషేకాలు ప్రతీ నిత్యం పూజలు జరుగుతాయి.

❖ **సాయిబాబా ఆలయం :** ప్రతీ గురు వారం ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం భజనలు,నిత్యపూజలు జరుగుతాయి

❖ **వినాయకుడి ఆలయం :** నిత్యం పూజలు ప్రతీ నెల పూర్ణిమ తదుపరి చవితికి సంకష్ట హర చతుర్థి పూజలు, ప్రతీ సోమవారం సాయంత్రం భజనలు, జరుగుతాయి. ప్రతీ ఏకాదశి రోజున గరికపూజలు జరుగుతాయి.

❖ **కన్యకా పరమేశ్వరి ఆలయం :** ప్రతీ శుక్రవారం ప్రత్యేక పూజలు , ప్రతీ నిత్యం కుంకుమ పూజలు జరుగుతాయి.

❖ **శ్రీరామసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం :** శ్రీసీతారామచంద్రస్వామి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రతీ మంగళవారం ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయి.

❖ **ముత్యాలమ్మ ఆలయం :** నిత్య పూజలు జరుగుతాయి.ప్రతీ శుక్రవారం కుంకుమపూజలు చేస్తారు.

❖ **నటరాజ స్వామి ఆలయం :** ప్రతీ సోమవారం శివుడికి ప్రత్యేక అభిషేకాలు, నిత్యపూజలు జరుగుతాయి.

గీత కార్మికులకు గుర్తింపు కార్డు తప్పనిసరి

ఎక్సయిజ్ ఇన్‌స్పెక్టర్ తాడి సత్యనారాయణ

తణుకు: గీత వృత్తి ప్రమాదకరమైనదని జాగ్రత్తలు పాటించాలని పెనుగొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ తాడి సత్యనారాయణరావు అన్నారు. తణుకులోని అమరవీరుల భవనంలో శనివారం నిర్వహించిన కల్లుగీత కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతీ గీత కార్మికుడు ప్రభుత్వ గుర్తింపు కార్డు కలిగి ఉండాలన్నారు.ఆ కార్డు లేకపోతే ఏటువంటి నష్టపరిహారం రాదన్నారు. డిపార్ట్‌మెంట్ పరంగా సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కామన మునిస్వామి మాట్లాడుతూ అర్హత కలిగిన గీత కార్మికులకు పించన్లు పంపిణీ చేయాలన్నారు.కార్యక్రమంలో నాయకులు గుబ్బల వీరరాఘవులు, వెంకటేశ్వరరావు,గంగయ్య, వి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎక్సయిజ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ



నేరము-శిక్ష



వేగ నియంత్రణ పరికరాలు అమర్చాలి

విజయ్‌రాజు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్

లారీలు, బస్సుల్లో వేగాన్ని నియంత్రించేందుకు స్పీడోమీటర్లను అమర్చుకోవాలి. జాతీయ రహదారిపై వెళ్ళే వాహనాలకు 80 కిలోమీటర్లు, స్కూల్‌బస్సులకు 60 కిలోమీటర్ల మేర స్పీడోమీటర్లను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఆదిశగా మీటర్లను ఏర్పాటు చేసుకుంటేనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లను జారీ చేస్తున్నాం. స్పీడోమీటర్లు లేకుండా ఫిట్‌నెస్ పొందలేరు. ఫిట్‌నెస్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు. ఈ మేరకు వాహన యజమానులు చర్యలు తీసుకోవాలి.

● తాడేపల్లిగూడెం

బదిలీపై సూర్యభగవాన్

తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెం పట్టణ ఎస్సై ఎం.సూర్యభగవాన్ బదిలీపై కొయ్యలగూడెం వెళ్లారు. సుమారు రెండు సంవత్సరాల నుంచి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషించారు. ప్రస్తుతం ఆయనకు ఎస్పీ నుంచి బదిలీ ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రస్తుతం పట్టణ రెండో ఎస్ఐగా పని చేస్తున్న సీహెచ్ ఆంజనేయులు పూర్తి బాధ్యతలు చేపట్టారు.





ఖాళీ స్థలాలే దోమలకు ఆవాసాలు

మురికికూపాలుగా ఖాళీస్థలాలు
విజృంభిస్తున్న దోమలు

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)
తాడేపల్లిగూడెం మునిసిపాలిటీలో దోమల నియంత్రణ కోసం ఫాగింగ్ నిర్వహిస్తున్నారు. డ్రెయిన్లలో మందుల పిచికారీ చేస్తున్నారు. అయితే పట్టణంలో ఖాళీ స్థలాలు అత్యధికంగా ఉన్నాయి. మురికికూపాలుగా మారిపోయి పందులకు, దోమలకు ఆవాసాలుగా తయారవుతున్నాయి. దీనిపై గతంలో మునిసిపాలిటీయే శుభ్రపరిచే చర్యలు తీసుకుంది. నోటీసు బోర్డులు పెట్టారు. ఇటీవల ఆదిశగా చర్యలు తగ్గాయి. మరోవైపు సెప్టిక్ ట్యాంక్‌ల వెంట్ పైపులకు నెట్‌ల పరిస్థితి లేదు. మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో దీనిపై చర్చ జరిగింది. వెంట్ పైపులకు నెట్‌లు కట్టే చర్యలు తీసుకోవాలని కౌన్సిల్‌లో అధికారులకు దిశానిర్దేశం చేశారు. అయితే ఆదిశగా చర్యలు ఇంకా ప్రారంభం కాలేదు. మునిసిపాలిటీలో సుమారు 120 రిజర్వ్ స్థలాలు ఉన్నాయి. దాదాపు 1000కుపైగానే ఖాళీ స్థలాలు ఉన్నాయి. ప్రైవేటు స్థలాలకు వచ్చేసరికి ప్రధాన సమస్యగా మారింది. ఖాళీ స్థలాల్లోను నీటినిల్వ ఉండి మురుగు దోమలకు కేంద్రంగా మారుతోంది. ఖాళీ స్థలాలపై చర్యలు తీసుకోవడంతో పాటు వెంట్‌పైపులకు నెట్‌లు కడితే దోమల నియంత్రణ సాధ్యపడుతుందన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.



మురుగుకూపం : పట్టణంలో ఓ ఖాళీస్థలం ఇలా..

అవకాశాలను ఒడిసిపట్టుకోవాలి

విజిట్ ప్రిన్సిపాల్ రాజు



కాకినాడలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని వచ్చిన విజిట్ కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్ తదితరులు

తాడేపల్లిగూడెం టౌన్ : అవకాశాలను ఒడిసిపట్టుకునే విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జీవీ రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, అమెరికా బోస్టన్‌లోని నార్త్ ఈస్ట్రన్ విశ్వవిద్యాలయం, ఇంటర్నేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా కాకినాడ జేఎన్‌టీయూలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న విజిట్ విద్యార్థులు తిరిగి గూడెం చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక విజిట్ కళాశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సదస్సులో పాల్గొన్న భరణిరాజేశ్వరి, సుమ, ప్రసన్న, కిరణ్, విజయదుర్గ, నాగసాయిచందు, మనోహర్, నాగమల్లికలు తమ అనుభవాలను పంచుకున్నారు. వ్యాపార సంస్థలను స్థాపించడంలో మెలకువలను తెలుసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఉద్యోగాలకోసం ఎదురు చూడకుండా ప్రభుత్వం ద్వారా సహాయసహకారాలు అందుకునే విషయంపై అవగాహన పొందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కేవీ సత్యప్రకాష్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి వెంకటేష్ పాల్గొన్నారు.



లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్న బ్యాంక్ అధికారులు

● యూనిట్లు ఏర్పాటు తప్పని సరి..

తాడేపల్లిగూడెం అర్బన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌కు ఎంపికైన లబ్ధిదారులు విధిగా యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ సూచించారు. మునిసిపల్ కార్యాలయం ఆవరణలోని మెప్మా భవనంలో కరూర్ వైశ్యాబ్యాంక్, సిండికేట్ బ్యాంక్, కెనరాబ్యాంక్, చైతన్య గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ యూనిట్లు ఏర్పాటు చేయకపోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇప్పటికే గతంలో ఇచ్చిన రుణాలపై యూనిట్ల ఏర్పాటుపై తనిఖీ జరుగుతోందన్నారు. బ్యాంకులు కూడా లబ్దిదారులు ఎంపికలో పారదర్శకంగా ఉండాలని కోరారు. ఈ ఎంపిక కార్యక్రమం ఈనెల 31లోపు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పల్లి విక్రమ్, లింగంపల్లి స్వాతి, రామిశెట్టి సురేష్, కొల్లి రమావతి, మున్సిపల్ మేనేజర్ రవిసుధాకర్, ఆయా బ్యాంక్‌లకు చెందిన అధికారులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్ ఆవరణలో ఆటో, టాక్సీ డ్రైవర్లతో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

పరిసరాల పరిశుభ్రతతోనే
స్వచ్ఛభారత్ విజయవంతం

తాడేపల్లిగూడెం టౌన్ : రైల్వే స్టేషన్ ఆవరణలోని పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ సీనియర్ డీఎంఎం కేజీ రామకృష్ణన్ పిలుపునిచ్చారు. రైల్వే స్టేషన్ల పరిసరాలలో ఈనెల 16 నుంచి 31 వరకు నిర్వహించనున్న స్వచ్‌భారత్ పక్షోత్సవ కార్యక్రమాలకు గూడెం స్టేషన్ పర్యవేక్షకుడిగా రామకృష్ణన్ వ్యవహరిస్తున్నారు. దీనిలో భాగంగా స్థానిక స్టేషన్ ఫ్లాట్‌ఫారాలు, పరిసరాలను శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్‌లోని ఫ్లాట్‌ఫారాలతో సహా స్టేషన్ ఆవరణలోని అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని నింపే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆటో, టాక్సీ డ్రైవర్లతో పరిసరాల్లో పరిశుభ్రతకు పాటుపడతామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఎస్ఈ పర్మినెంట్ వే ఇంజనీర్ సోమేశ్వరరావు, స్టేషన్ మాస్టర్ యూబీబీ సత్యనారాయణ, సీబీఎస్ఆర్ నాగేశ్వరరావు, సీజీఎస్ఆర్ రమేష్, టెలికాం ఎస్ఎస్ఈ ఛాయాలక్ష్మి, మల్లిఖార్జున్, సీఎస్‌టీఈ హలీమ్ పాల్గొన్నారు.



పాఠశాల సభా వేదిక వద్ద బ్లాక్ మెటల్ డంప్ చేసిన దృశ్యం

● పాఠశాలకు పూర్వ విద్యార్థి వితరణ

తాడేపల్లిగూడెం టౌన్ : తనకు విద్యాబుద్ధులు నేర్పించిన పాఠశాలను కొంతమేరకైనా అభివృద్ధి చేసేందుకు ఇచ్చిన హామీని 24 గంటల్లో అమలు చేశాడా పూర్వవిద్యార్థి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982- 83 పదో తరగతి బ్యాచ్ విద్యార్థి బాయిశెట్టి శ్రీనివాస్ స్నేహస్పందన ఫౌండేషన్ కన్వీనర్‌గా ఉన్నారు. స్నేహస్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.పాఠశాల ఆవరణలోని అసెంబ్లీ నిర్వహించే వేదిక వద్ద కొద్దిపాటి వర్షానికే బురదతో నిండి ఉండడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొవడాన్ని గమనించి అసెంబ్లీ నిర్వహించే ప్రాంగణంవద్ద రూ. 18 వేలతో బ్లాక్ గ్రావెల్ చిప్స్‌ను వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీని కేవలం 24 గంటలు గడవకముందే రెండు లారీల బ్లాక్ చిప్స్‌ను అసెంబ్లీ ఆవరణలో డంప్ చేశారు. శ్రీనివాస్‌ను హెచ్‌ఎం ఏఎస్ఆర్ మూర్తి, ఉపాధ్యాయులు ఏవీ రామరాజు, కేవీ గణపతిరావు తదితరులు అభినందించారు.

ఎడతెరిపి లేని వర్షం

తాడేపల్లిగూడెం అర్బన్ : రెండురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అల్పపీడనం ప్రభావంతో మరో రెండురోజుల పాటు ఇదే పరిస్థితులు కొనసాగుతాయని విశాఖపట్నం వాతావరణ పరిశోధనా కేంద్రం అధికారి సీఎం శాస్త్రి శనివారం హెచ్చరించారు. రెండురోజుల పాటు కొనసాగితే పల్లపు ప్రాంతాలతో పాటు పంట భూములు మునిగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే పట్టణంలో వీకర్స్‌కాలనీ, కడకట్ల, గొల్లగూడెం శివారు, ఎఫ్‌సీఐ కాలనీ, వానపల్లిగూడెం, గాంధీబొమ్మసెంటర్ పలు ప్రాంతాల్లో డ్రెయిన్లకు రోడ్లకు తేడాలు లేకుండా పొంగిపొర్లుతున్నాయి. పట్టణంలోని కోడేవెంకట్రావు మునిసిపల్ హైస్కూల్, జడ్పీ హైస్కూల్, మహాత్మాగాంధీ మునిసిపల్ హైస్కూల్ ఆవరణలతో పాటు తాలుకాఫీస్ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాలు నీటమునిగాయి. మునిసిపాలిటీ ఇప్పటికే మురుగుపోయేందుకు చర్యలు చేపట్టింది. శానిటేషన్ సిబ్బంది ముంపు ప్రాంతాల్లో పర్యటించి, బ్లీచింగ్ చల్లడం వంటి చర్యలు చేపట్టింది.





ఘనంగా ఇండియన్ బ్యాంకు వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం రూరల్ : ఖాతాదారులకు ఉత్తమ సేవలు అందించే బ్యాంకులకు మనుగడ బాగుంటుందని ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ పేర్కొన్నారు. కొమ్ము గూడెంలోని ఇండియన్ బ్యాంకు వార్షికోత్సవం సందర్భంగా బ్యాంకు మేనేజర్ జి.విజయరావు ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కొమ్ముగూడెం కు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు స్వయం ఉపాధి సోపానం ద్వారా రూ.7లక్షల రుణాల సొమ్మును చెక్‌గా అందించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతా దారులు పాల్గొన్నారు.

నరకప్రాయం..

- గోతులతో అధ్వానంగా రహదారులు
- హడలిపోతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు


ప్రత్తిపాడు-రాచర్ల రహదారి దుస్థితి


ప్రత్తిపాడు బైపాస్ జంక్షన్ నుంచి వైజంక్షన్ వెళ్ళే రహదారి ఇలా..

పెంటపాడు : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో పలు వీధులు జల మయమయ్యాయి. ముఖ్యంగా వర్షాలకు ఛిద్రమైన రహదారుల నుంచి ప్రయాణాలు సాగించేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్తిపాడు ఫుడ్‌ప్యాక్స్ నుంచి రాచర్ల వెళ్ళే ఆర్అండ్‌బీ రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. రహదారి గోతుల మయంగా మారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ప్రత్తిపాడు మొదలు కుని రాచర్ల వెళ్ళే వరకు ఈ దారిపూర్తిగా గోతుల మయంగా మారింది.

ప్రత్తిపాడు బైపాస్ జంక్షన్ నుంచి వైజంక్షన్ వద్దనున్న కనకదుర్గమ్మ ఆలయానికి వచ్చే రహదారి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. రహదారిపై అడుగున్నర మేర పడిన గోతులు ఈ రహదారిపై ప్రయాణాలు సాగించేవారికి ప్రాణసంకటంగా మారాయి. సంబంధిత అధికారులు స్పందించి రహదారులు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


ప్రత్తిపాడు-రాచర్ల రహదారిపై నీటి మడుగు

రెండు దఫాలుగా విద్యుత్ ఇబ్బంది

సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్ : వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ ఇవ్వడంలో విద్యుత్ అధికారులు నిరంకుశ వైఖరి అవలంబిస్తున్నారని కొమ్ముగూడెం సొసైటీ అధ్యక్షుడు కొడవటి సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్తు విని యోగం తక్కువగా ఉండే రోజులైన వర్షా కాలంలో రైతులను ఇబ్బంది పెట్టేందుకు ఇచ్చే ఏడు గంటల విద్యుత్తును రెండు దఫాలుగా ఇస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఒకే విడతగా 7 గంటల విద్యుత్‌ను ఇచ్చేవారని కానీ ప్రస్తుతం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యుత్‌ను రెండు దఫాలుగా ఇస్తున్నారని అదీ కూడా ఒక నిర్దేశ సమయం లేకుండా వారికి ఇష్టం వచ్చినట్టు ఇస్తున్నారన్నారు. దీనిపై ఇప్పటికైనా మార్పు రాకుంటే అవసరమైతే రైతులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఎలుకల నిర్మూలనకు వరుణుడు చెక్


ఎలుకల బొరియల వద్ద పరిస్థితిని చూస్తున్న ఏడీఏ మురళీకృష్ణ

తాడేపల్లిగూడెం రూరల్ : ఎలుకల నివారణకు ప్రభుత్వం నిర్దేశించిన ముహూర్తానికి వరుణుడు చెక్ పెట్టాడు. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా అంతటా బొరియల గుర్తించి మట్టి కప్పే కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. అయితే శనివారం గుర్తించిన బొరియల వద్ద ఎలుకల మందు బ్రోమోడయోలిన్ పెట్టాల్సి ఉంది. శనివారం ఉదయం నుంచి భారీవర్షం కురవడంతో ఎలుకల మందు పెట్టే కార్యక్రమానికి అంతరాయం ఏర్పడింది. తాడేపల్లిగూడెం డివిజన్ పరిధిలోని ఆరు గ్రామాల్లో ఈ నివారణ కార్యక్రమం నిలిచిపోయినట్టు ఏడీఏ మురళీకృష్ణ, ఏవో బి.రాజారావు తెలిపారు.

వర్షాలతో ఆగిన సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

రావిపాడులో కార్యక్రమం వాయిదా

పెంటపాడు : వర్షాల కారణంగా శనివారం రావిపాడులో జరగాల్సిన మండల స్థాయి ఎలుకల మందు పంపిణీ కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేసినట్టు వ్యవసాయాధికారి మోహన్‌రావు తెలిపారు. మందు వర్షంలో తడిస్తే పాడైపోతుందన్న ఉద్దేశంతో కార్యక్రమాన్ని వాయిదా వేశామని , వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే పంపిణీ చేస్తామన్నారు.


రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు భవన్స్ విద్యార్థులు

తాడేపల్లిగూడెం రూరల్ : రాష్ట్ర స్థాయి జూనియర్ ఫుట్‌బాల్ పోటీలకు భారతీయ విద్యాభవన్స్ విద్యార్థులు ఎంపికవ్వడంపై సంస్థ ఛైర్మన్ చెరుకువాడ శ్రీరంగనాథరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జూనియర్ విభాగంలో అంకిత్, అమిత్, అపిత్, సీనియర్ విభాగంలో ఆకాష్ ఈనెల 21 నుంచి 23 వరకు అనంతపురం జిల్లా కేంద్రంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ రాజీవ్‌కుమార్ శర్మ వివరించారు. విద్యార్థులకు కమిటీ సభ్యులు గ్రంధి సాయిబాబా వరప్రసాద్, నున్నా నాగేశ్వర రావు, పీఎస్ఎన్ మూర్తి, పి.కృష్ణంరాజు, శివరామరాజు, వ్యాయామోపాధ్యాయులు భాస్కరరావు, సత్యనారాయణ రాజు, శ్రీనివాస్, నాగేంద్రబాబు, తదితరులు అభినందించారు.

ఇంటర్వ్యూలకు హాజరుకావాల్సిందే : ఎంపీపీ

తాడేపల్లిగూడెం రూరల్ : స్వయం సహాయక రుణాల కార్యక్రమాలను ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహిస్తుందని దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరూ ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సిందేనని ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నీలాద్రిపురం, కృష్ణాపురం, పుల్లాయిగూడెం, వీరంపాలెం, కొమ్ము గూడెం గ్రామాల లబ్ధిదారులకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగ కార్పొరేషన్‌ల ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుకు శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. నీలాద్రిపురం, వీరంపాలెం ఆంధ్రా బ్యాంకు అధికారులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో రామాంజనేయశర్మ, ఈవోపీఆర్డీ రవికుమార్, సర్పంచ్‌లు కేతిరెడ్డి రాంబాబు, వీరాబత్తుల కళ్ళిమూర్తి, నాయకులు బుర్ల వెంకన్న, కొడవటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


ఇంటర్వ్యూల్లో పాల్గొన్న ఎంపీపీ దొరబాబు, (ఇన్‌సెట్‌లో) బయో హాజరు తీసుకుంటున్న సిబ్బంది

హౌసింగ్ డీఈ విజయ్‌బాబుకు సన్మానం

పెంటపాడు : ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో భాగంగా తాడేపల్లిగూడెం నియోజవర్గంలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చినందుకు హౌసింగ్ డీఈ విజయ్‌బాబు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ కాటంనేని భాస్కర్ చేతుల మీదుగా ఇటీవల అవార్డు అందుకున్నారు. ఈ మేరకు శనివారం పెంటపాడు హౌసింగ్ కార్యాలయంలో హౌసింగ్ సిబ్బంది డీఈని సన్మానించారు. తాడేపల్లిగూడెం అర్బన్, రూరల్ , పెంటపాడు ఏఈలు పీహెచ్‌వీవీ సుబ్రహ్మణ్యం, రాంబాబు, నాగేంద్రప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.


హౌసింగ్ డీఈ విజయ్‌బాబును సన్మానించిన ఏఈ లు సిబ్బంది

యువత స్వయం సమృద్ధి సాధించాలి

తాడేపల్లిగూడెం రూరల్ : కాపు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అందించే సబ్సిడీతో కూడిన రుణాలు పొంది నిరుద్యోగ యువత స్వయం సమృద్ధి సాధించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా సెక్రటరీ వట్టూరి రాంబాబు పేర్కొన్నారు. ఆరుగొలనుకు చెందిన ఆకుల శ్రీనివాస్‌కు కాపు కార్పొరేషన్ ద్వారా రూ.లక్ష సబ్సిడీ, రుణం రూ.1.25 లక్షలు వెరసి రూ.2.25 లక్షలతో ఆటోను డీసీసీబీ మార్కెట్ బ్రాంచి అధికారులు అందించారు. ఆటోను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొబ్బల సహదేవుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


ఆటోను ప్రారంభిస్తున్న దృశ్యం

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	:99854 11547
,, అర్బన్	:9912838999
,, టౌన్	:9966977066
,, రూరల్	:7386843577
పెంటపాడు	:9989983579

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	జయజానకి నాయక
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	లై
శ్రీపద్మజ	నక్షత్రం



నేరము శిక్ష



ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలి

సుధాకర్‌రెడ్డి, ఎస్ఐ, ఆకివీడు

జాతీయరహదారిలో ఊక లారీలు, లారీలు, తోపుడు బండ్లు ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ నివారణకు సహకరించాలి. హెల్మెట్‌లు లేకుండా వాహనాలు నడపరాదు. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా కనిపి స్తే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి. ప్రజలు సహకరిస్తే గ్రామాల్లో దొంగతనాలు, పేకాటలు, కోడిపందాలు వంటివి నిరోధించడానికి అవకాశం ఉటుంది. ప్రజ లు ఊర్లు వెళ్ళే సమయంలో స్టేషన్‌లో సమాచారం అందిస్తే పెట్రోలింగ్ సమయంలో ఆ ఇళ్ళను పరిశీలించి రక్షణ అందజేస్తాం. కొత్త వ్యక్తులు అద్దె భవనాల్లో దిగినప్పుడు వారి గురించి పూర్తి సమాచారం తెలుసుకున్న తర్వాత మాత్రమే అద్దెలకు ఇవ్వాలి. ప్రజలు పోలీసులకు స్నేహ సంబంధాలుండాలి.

● ఆకివీడు

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
„ రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	ఆనందోబ్రహ్మ
వెంకటలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సంగీత	లై
శ్రీవెంకట గంగారత్నం	మాయా మాల్

కచ్చా డ్రెయిన్లు లేక ప్రజల ఇక్కట్లు



వర్షానికి మోడిలో బురదమయంగా మారిన రోడ్డు



సీసలిలో సిమెంట్ రోడ్డుపై చేరిన నీరు



ఏలూరుపాటు కొత్తపేటలో పబ్లిక్ కుళాయి వద్ద వాన నీరు

కాళ్ళ : దేశానికి పట్టుకొమ్మలైన పల్లెల్లో పారిశుధ్యం అధ్వానంగా మారింది. ప్రధాన రహదారులు, వీధుల్లో వర్షపునీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. మండలంలో 21గ్రామాలున్నాయి. వీటిలో పది గ్రామాల్లో కచ్చాడ్రెయిన్ల నిర్వహణ సక్రమంగా లేదు. పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించినా గ్రామాల్లో మాత్రం అంతంత మాత్రంగానే నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో కచ్చాడ్రెయిన్లు నిర్వహణ లేక రోడ్ల పై వర్షపునీరు నిలిచిపోతోంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పల్లపు ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచిపోయింది. కొన్ని గ్రామాల్లో అయితే పబ్లిక్ కుళాయిల వద్ద నీరు నిలిచిపోవడంతో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ రోడ్ల పై ప్రయాణించేందుకు పలు గ్రామాల ప్రజలు అవస్థలు పడుతూనే ఉన్నారు. మండలంలో ప్రధానంగా సీసలి, మోడి, బొండాడపేట, కోమటిగుంట, కొలనపల్లి, మాలవానితిప్ప, ఏలూరుపాడు, దొడ్డనపూడి, బొండాడ గ్రామాల్లోని పల్లపు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల పై వర్షపునీరు నిలిచిపోయింది. కనీసం కచ్చా డ్రెయిన్లు ఏర్పాటు చెయ్యలేదు. దీనితో రోజుల తరబడి నీరు నిల్వ ఉంటోంది. దీనితో దోమలకు ఆవాసంగా మారాయి. వర్షపునీరు నిల్వ ఉన్నచోట్ల బ్లీచింగ్ చల్లే ఏర్పాట్లు కూడా చేయాలని పల్లపు ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



మాలవానితిప్ప వద్ద బొండాడ పంటకాలువ పై శిథిలావస్థకు చేరిన షట్టర్

షట్టర్‌ను అభివృద్ధి చేయరా..

కాళ్ళ : బొండాడ పంటకాల్వపై మాలవానితిప్ప వద్ద ఉన్న షట్టర్ శిథిలావస్థకు చేరినా పట్టించుకునే వారే కరువయ్యారు. మాలవానితిప్ప బ్రాంచ్ పంటకాలువ వేలాది ఎకరాలకు సాగునీటిని అందిస్తోంది. ఈ కాలువ మోడి వద్ద మొగదిండి స్ట్రయిట్‌కట్‌లో కలుస్తుంది. ఈ కాలువ అభివృద్ధి చేయకపోవడం వల్ల నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు ఉప్పుటేరులోని ఉప్పునీరు ఎగదన్నకుండా ఈ షట్టర్‌ను మూసివేయడంతో ఉప్పునీరు వచ్చేది కాదు. షట్టర్ శిధిథిలావస్థకు చేరింది. అటు అధికారులు, ఇటు నీటి సంఘాలు పట్టించుకోవడం లేదు. దీనితో ఉప్పునీరు ఎగదన్నడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చేపలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కాళ్ళలో వరిచేలను పరిశీలించిన వ్యవసాయాధికారి ప్రసాద్

రైతులు సూచనలు పాటించాలి

కాళ్ళ : వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటించి మేలైన వరి విత్తనాలు ఎంచుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయాధికారి వైవీఎస్ ప్రసాద్ అన్నారు. కాళ్ళలో శనివారం నాడు వరిచేలను పరిశీలించారు. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల వరిచేలకు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. వర్షాల కారణంగా సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం వాయిదా పడిందన్నారు. వాతావరణం అనుకూలించిన తరువాత ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. పల్లపు ప్రాంతాల్లో మాత్రం రైతులు వర్షపు నీరు వెళ్ళే ఏర్పాటు ఇప్పటికే చేపడుతున్నారన్నారు. ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

వర్షాల కారణంగా నిలిచిన సామూహిక ఎలుకల నిర్మూలన

● సమాచారం లేదంటున్న సర్పంచ్‌లు

ఉండి: జిల్లా వ్యాప్తంగా ఎంతో ఆర్భాటంగా ప్రచారం చేసిన సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం అర్థంతరంగా నిలిచిపోయింది. ప్రభుత్వం గత వారం రోజులుగా ఎంతో పకడ్బందీగా ప్రచారాన్ని చేపట్టింది. ప్రకటనలతో హోరెత్తించారు. తెల్లవారే సరికి ఎలుకలు మందు ఎలుకలు బొరియల వద్ద పెట్టనున్నారు. అయితే ఇంతలోనే భారీగా వర్షాలు పడుతుండటంతో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. వర్షం ప్రభావంతో మందు కరిగిపోయి పని చేయదన్న కారణంతో పైస్థాయిలో అధికారులు నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం రాత్రి 9గంటల ప్రాంతంలో అధికారులు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. అయితే అప్పటికే గ్రామస్థాయిలో సర్పంచ్‌లు, రెవిన్యూ అధికారులు, గ్రామకార్యదర్శులు ఎలుకల మందును రైతులకు పంపిణీ చేయడానికి సమాయత్తమయ్యారు. కార్యక్రమాన్ని రద్దుచేయాలని పైస్థాయి అధికారులు సూచించడంతో మండలంలోని అధికారులు మిన్నకుండిపోయారు. శనివారం తెల్లవారు జామున ఎలుకల మందు పంపిణీ కార్యక్రమం ఉందని ఉద్దేశ్యంతో రైతులు వారి చేల వద్దకు ఎరికివారు ఆ పనులలో నిమగ్నమయ్యారు. అయితే కార్యక్రమాన్ని రద్దుచేశారని తెలిసి బిత్తరపోయారు.

23న ఆలయ హుండీ లెక్కింపు

ఆకివీడురూరల్ : ఈ నెల 23 తేదీన కొల్లేటి శ్రీపెద్దింటి అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. పోలీసు లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, దేవాదాయశాఖాధికారుల సమక్షంలో ఉదయం 10 గంటల నుంచి లెక్కింపు జరుగుతుందని ఆయన తెలిపారు.



చెరుకుమిల్లి గ్రామంలోని శ్రీకొండాలమ్మ తల్లికి 101 బిందెలతో అభిషేకం నిర్వహిస్తున్న మహిళలు

చెరుకుమిల్లిలో ఘనంగా జాతర

చెరుకుమిల్లి (ఆకివీడురూరల్): చెరుకుమిల్లి గ్రామంలోని శ్రీకొండాలమ్మ అమ్మవారి జాతరలో భాగంగా అమ్మవారికి శనివారం మహిళలు 101 బిందెల నీటితో అభిషేకించారు. వారం రోజులుగా అమ్మవారి జాతర ఘనంగా జరుగుతోంది. ఆదివారం అమ్మవారికి కుంభ నైవేద్యం చెల్లించి జాతర ముగిస్తారని కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామంలోని వారం దరూ తమ బంధువులు, ఆడపడుచులతో కలిసి అమ్మవారి జాతర ముగింపు వేడుకలలో పాల్గొంటారు. ఆడపడుచులకు సారె, వస్త్రాలు అందజేస్తారని తెలిపారు.

తేనెటీగల పెంపకం లాభదాయకం

ఉండి: ప్రపంచ మానవాళి మనుగడకు తేనెటీగల సంతతిని కాపడుకోవడం ఎంతో అవసరమని కేవీకే హెడ్ డాక్టర్ మెషియానా డిబోరా అన్నారు. శనివారం విజయరాయి వ్యవసాయ పరిశోధన స్థానంలో ఉండి కేవీకే ఆధ్వర్యంలో తేనెటీగల పెంపకంపై అవగాహన సదస్సును నిర్వహించారు. కేవీకే హెడ్ డిబోరా మాట్లాడుతూ ప్రపంచంలో పండే చాలా పంటల యొక్క ఫలదీకరణ తెనెటీగల పైనే ఆధారపడిందని తెలిపారు. విజయరాయి వ్యవసాయి పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త కె.మోహనరావు మాట్లాడుతూ తేనెటీగల పెంపకంతో రైతుకు అదనపు ఆదాయం చేరూరుతుందన్నారు.

చవితి ఉత్సవాల నిర్వహణకు అనుమతి తప్పనిసరి

కాళ్ళ : వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని గ్రామాల్లో వినాయకచవితి వేడుకలు నిర్వహించేవారు విధిగా అనుమతులు తీసుకోవాలని కాళ్ళ ఎస్ఐ ఎం. రాజ్‌కుమార్ అన్నారు. శనివారం నాడు ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. వేడుకల నిర్వహణలో ఖచ్చితంగా ఈ క్రింది సూచనలు పాటించాలన్నారు. అనుమతులు లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేయకూడదన్నారు. మండపం వద్ద మైక్ వినియోగించుకునేందుకు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసే ప్రదేశాలను ముందుగానే పోలీస్‌స్టేషన్‌లో తెలియచేయాలన్నారు. చవితి వేడుకల మండపాల వద్ద రాజకీయ నాయకుల ఫొటోలు, జెండాలు, పార్టీ రంగులు ఉంచకూడదన్నారు. వేడుకలు నిర్వహించే కమిటీ సభ్యుల వివరాలు ముందుగా పోలీసులకు తెలపాలన్నారు. అనుమతులు ఇచ్చిన ప్రదేశాల్లోనే విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. విగ్రహం ఏర్పాటు చేసిన నాటిఉంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు, నిమజ్జనం సందర్భంగా గొడవలు జరిగితే నిర్వాహకులదే పూర్తి బాధ్యత అన్నారు. మండపం వ ద్ద మైక్‌ల సౌండ్‌లు తగ్గించాలని, రాత్రిపూట డ్యాన్స్‌లు వంటి కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు. మండపాల వద్ద రా త్రి సమయాల్లో నిర్వాహకులు కాపలా ఉండాలని అల్లర్లు తలెత్తకుండా ప్రశాంతంగా వినాయకచవితి వేడుకలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలి.



ఎస్ఐ రాజ్‌కుమార్

అవార్డు గ్రహీతకు అభినందనలు

ఉండి: ఎన్ఆర్‌జీఎస్ మండల టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ఉత్తమ అవార్డును అందుకున్న రాధను పలువురు అధికారులు శనివారం అభినందించారు. ఆగస్టు 15న జిల్లా కలెక్టర్ భాస్కర్ చేతుల మీదుగా రాధ అవార్డును అందుకున్నారు.


ఎన్ఆర్జీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ రాధను అభినందిస్తున్న చిత్రం

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు


నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు




		వనామి రొయ్య ధర కేజీలో	
కట్లా-బొచ్చె	రూ.104=00	30 కౌంట్	రూ.430=00
శీలావతి	రూ.102=00	40 కౌంట్	రూ.380=00
పండుగప్ప	రూ.350=00	50 కౌంట్	రూ.330=00
గడ్డిచేప	రూ. 90=00	60 కౌంట్	రూ.300=00
రూప్‌చంద్	రూ. 85=00	70 కౌంట్	రూ.280=00
బంగారుతీగ	రూ. 90=00	80 కౌంట్	రూ.270=00
వాలుగ	రూ.140=00	90 కౌంట్	రూ.240=00
కొరమీను	రూ.330=00	100 కౌంట్	రూ.230=00
ఫంగస్	రూ. 58-00		

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

'విద్యార్థి గణన'ను విజయవంతం చేయాలి

ఉండి: విద్యార్థి గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ లక్ష్మి అన్నారు. విద్యార్థి గణన కార్యక్రమంలో భాగంగా శనివారం ఉండి మండలం ఉప్పులూరు హైస్కూల్ పరిధిలో బడి మానివేసిన ఏలూరి ఝాన్సీని విద్యాశాఖవారు గుర్తించి బడిలో ఎనిమిదోవ తరగతిలో చేర్పించారు. అలాగే ఉండి మండలం యండగండిలో మరో విద్యార్థి గోడి చంద్రశేఖర్‌ను గుర్తించి తిరిగి బడిలో చేర్పించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎంపీపీ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అందరికీ విద్యను అందించడంపై ప్రత్యేకంగా శ్రద్ధపెట్టిందన్నారు. పేదప్రజలను దృష్టి లో పెట్టుకుని పలు సౌకర్యాలు కూడా కల్పిస్తోందని, నగదు ప్రోత్సాహకాలను కూడా అందిస్తోందన్నారు. మధ్యలో బడి మానివేసిన వారిని గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్చుకోవడానికి కృషిచేస్తున్న క్లస్టర్ సీఆర్పీ నాగభూషణమ్మను ఎంపీపీ లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిరాం, ఇతర టీచర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో స ర్పంచ్ యర్రా ప్రకాష్, ఎంపీటీసీ రాంబాబు, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.


ఉప్పులూరులో బడి మానివేసిన బాలిక ఝాన్సీని గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్చుకుంటున్న చిత్రం

నిబంధనలకు విరుద్ధంగా ఇంజక్షన్‌ల అమ్మకాలు

ఆకివీడు: నిబంధనలకు విరుద్ధంగా డ్రగ్స్ అమ్ముతున్న దుకాణ యజమానిపై డ్రగ్స్ అధికారులు ఔషధాలు-సౌందర్య సాధనాల చట్టం ప్రకారం కేసు నమోదుచేసి కోర్టుకు తరలించారు. స్థానిక పెద్దవంతెన ప్రక్కన నాగేంద్ర ఎంటర్ ప్రైజెస్‌లో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరుపుతున్న ఆక్సీటాసిన్ 2700 ఇంజక్షన్లు శనివారం స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ ఏడీ విజయ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ వీరకుమార్ మాట్లాడుతూ ఈ ఇంజక్షన్లు వైద్యులు సూచనలు మేర అమ్మాలని, ఫ్రిజ్‌లో ఉంచాలని, బిల్లులు కూడా సక్రమంగా లేవన్నారు. వీరి వెంట వీఆర్వో రత్నరాజ్ ఉన్నారు.


ఆకివీడులో మందుల దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న డ్రగ్స్ అధికారులు

ఉండిలో స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

ఉండి: ఉండి మండల పరిషత్ కార్యాలయంలో స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉండి మండలం కోలమూరు విజయబ్యాంక్ పరిధిలో దరఖాస్తులు పెట్టుకున్న వారు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. వారి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఇన్‌చార్జి ఎండీవో రెడ్డియ్య పరిశీలించారు. ఇందుకు సంబంధించి స్టీరింగ్ కమిటీ సభ్యులు అర్హు లైన వారిని ఇంటర్వ్యూ చేశారు. విజయ బ్యాంక్ పరిధిలో పాములపర్రు, కోలమూరు, ఉప్పలూరు, ఆరేడు, కలిగొట్ల, పాందువ్వ గ్రామాలకు సంబంధించిన వారు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. కోలమూరు విజయా బ్యాంక్ మేనేజరు మోహన్ హాజరయ్యారు. ఎండీవో రెడ్డియ్య మాట్లాడుతూ రెండురోజులుగా ఇంటర్వ్యూలు జరుగుతున్నాయని, మహదేవపట్నం, ఉండి ఆంధ్రాబ్యాంక్‌ల పరిధిలో ఇంటర్వ్యూలు పూర్తయినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జుత్తుగ శ్రీను, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, సర్పంచ్‌లు ముదునూరి విజయ, ప్రియదర్శిని, ఎంపీపీ లక్ష్మి, వైస్ ఎంపీపీ మంతెన కృష్ణకుమారి, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ కట్టా గంగాధరరావు, ఎంపీటీసీ కో ఆప్షన్ సభ్యుడు కైలే రాజు పాల్గొన్నారు. వీరితో పాటు ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ హనుమంతరావు హాజరయ్యారు.


ఉండి మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

ఎలుకల నిర్మూలన తాత్కాలిక నిలిపివేత

ఆకివీడురూరల్ : సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని అధిక వర్షాల వలన తాత్కాలికంగా నిలిపివేసినట్లు మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. అధిక వర్షాలు వలన విషపు ఎర తడిసిపోయి ఉపయోగపడదని, దీని వలన ఎలుకలు చనిపోవని అన్నారు. వర్షాలు తగ్గిన తరువాత కొద్ది రోజులలో ఈ సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహిస్తామని, త్వరలో తేదీలు ప్రకటిస్తామని తెలిపారు.

పంచాయతీ కార్యాలయంలో స్వైపింగ్ మెషిన్ ప్రారంభం

ఆకివీడు: గ్రామ పంచాయతీ పరిధిలో వివిధ లావాదేవీలు ఇక నుంచి ప్రజలు నగదు రహితంగా చెల్లించవచ్చునని గ్రామ సర్పం చ్ గొంట్లా గణపతి అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం స్వైపింగ్ యంత్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని ఇంటి-కుళాయి పన్నులు, లైసెన్స్‌లు, వేలం పాటల శిస్తు తదితర లావాదేవీలు ఇక నుంచి ఈ విధంగా చెల్లించవచ్చునని వెల్లడించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఠాగూర్, కిమిడి నాగరాజు, సిబ్బంది ఉన్నారు.


స్వైపింగ్ మెషిన్ ప్రారంభిస్తున్న సర్పంచ్

బైండోవర్ కేసు నమోదు

ఆకివీడు: క్రికెట్ బెట్టింగ్‌కు పాలుపడుతున్నట్లు సమాచారం అందడంతో సత్యనారాయణ అనే వ్యక్తిపై ముందస్తు బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఆకివీడు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆరు నెలలు వరకు సత్యనారాయణ ఇలాంటి పాల్పడితే చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.


ఆకివీడులో విద్యార్థులు చేపట్టిన వనం-మనం ర్యాలీని ప్రారంభించిన వ్యవసాయశాఖ ఏడీ జగ్గారావు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలి

ఆకివీడు: పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని వ్యవసాయశాఖ ఏడీ జగ్గారావు అన్నారు. నారాయణ స్కూల్ ఆధ్వర్యంలో చేపట్టిన వనం-మనం ర్యాలీని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రాణవాయువు-వర్షపాతం పెరగాలంటే మొక్కల పెంపకం అత్యవసరమన్నారు. వేపచెట్టు పెంచడం వలన కాలుష్యాన్ని నివారించవచ్చునన్నారు. పచ్చదనం తగ్గడంతో కాలుష్యం పెరుగుతుందని, ఈ కారణంగా కొన్ని జాతుల పక్షులు అంతరించిపోతున్నాయన్నారు. విద్యార్థులు ఇళ్ళకు వెళ్ళిన తరువాత తల్లిదండ్రులకు మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించి ఇంటి పెరట్లో మొక్కలు నాటించాలన్నారు. ప్రభుత్వం వనం-మనంలో పథకాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ పథకాన్ని వెలుగులోకి తీసుకెళ్ళాలన్నారు. కార్యక్రమంలో నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ పి.జగదీష్‌కుమార్, డీన్ రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆకాశంలో అద్భుతం

ఉండి: ఈనెల 21న ఆకాశంలో ఖగోళ అద్భుతం జరుగుతుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు తెలిపారు. మనిషి జీవితంలో ఒక్కసారి మాత్రమే దీనిని చూసే అరుదైన అవకాశం కలుగుతుందని వారు చెప్పారు. 1918 జూన్ 8వ తేదీన ఇలాంటి అద్భుతం జరిగిందని మరలా 21వతేది సోమవారం ఆకాశంలో ఆ అరుదైన దృశ్యం చూడవచ్చునని తెలిపారు. ప్రపంచంలో 300మిలియన్ ప్రజలు దీనిని చూడటానికి ప్రయత్నిస్తున్నారని నాసా తెలిపిందన్నారు. అమెరికా ఖండంలో 14 రాష్ట్రాలలో ఇది కనిపిస్తుందన్నారు. మిట్ట మధ్యాహ్నం గంటన్నర పాటు సూర్యుడు మాయమైపోతాడని,2నిమిషాలు చుక్కలు కూడా కనిపిస్తాయని, అయితే దీనిని సరైన భద్రతతో కళ్లకు రక్షణ కల్పించే గ్లాసులు, సోలార్ ఫ్యూయర్ ఫిల్టర్ ద్వారా మాత్రమే చూడాలన్నారు. ఈ అరుదైన అవకాశం కొన్ని ప్రాంతాలలో మాత్రమే ఉంటుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకుడు రంగరాజు తెలిపారు.

కొనసాగుతున్న నిరసనలు

ఆకివీడు: ముద్రగడ పాదయాత్రకు అనుమతి లేదంటూ ప్రభుత్వం పోలీసులతో అడ్డుకోవడం-గృహ నిర్బంధం దుర్మార్గమని రాధ-రంగ మిత్రమండల నిర్వాహకుడు నిమ్మల నాగు అన్నారు. ముద్రగడకు మద్దతుగా శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో కలుపు మొక్కలు తొలగిస్తూ నిరసనలు తెలిపారు. నాగు మాట్లాడుతూ కాపులకు బీసీ రిజర్వేషన్ ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే కల్పించాలన్నారు. కార్యక్రమంలో నిమ్మల ద్వారకా, జక్కంపూడి ప్రసాద్, మోటుపల్లి అంజి, వానపల్లి హరీష్, నక్కా మణికంట, చుండూరి బోగారావు, సత్తినేటి మణికంఠ, మోటుపల్లి రాఘవేంద్ర, జి.మణితేజ, కేశిరెడ్డి నాగు, వానపల్లి మనోజ్, దాసరి నాని తదితరులు ఉన్నారు.


కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

ఆకివీడు: డిజిటల్ టెక్నాలజీ అందుబాటులోకి రావడం వలన ఫోటోలకు ప్రాధాన్యత తగ్గిందని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పేర్కొంది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఆర్‌కే ఫోటో స్టూడియోలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి ఫోటోగ్రాఫర్లు నివాళులర్పించి మాట్లాడారు. డిజిటల్ సాంకేతిక విప్లవంతో ఛాయాగ్రాహకులకు ఉపాధి సన్నగిల్లిందన్నారు. కాల గర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఛాయా చిత్రాలేనన్నది గుర్తించాలన్నారు. అందుచేత ఫోటోగ్రాఫర్స్ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించి ఆదుకోవాలన్నారు. ఇళ్ళ స్థలాలు, సీనియర్ ఫోటోగ్రాఫర్లకు పింఛన్లు, ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో వాసా మల్లి, నందా, రాంబాబు, ఎం. నోబుల్, కమ్మిల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ

భీమడోలు: ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భాల్లో అత్యవసర సేవలు, జాగ్రత్తలపై భీమడోలు సత్యసాయి సేవాసమితి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. భీమడోలు జంక్షన్‌లోని గీతాంజలి కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి సత్యసాయి సమితి నుంచి విచ్చేసిన పలువురు ప్రతినిధులు ఇంటర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రమాదాల నివారణా, జాగ్రత్తలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు విన్యాసాలు చేసి చూపారు.

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గౌతమ్‌కుమార్, సత్యసాయి సమితి ప్రతినిధులు జనార్ధనరావు, యలమర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

నేరము శిక్ష



మహిళలను వేధిస్తే జైలుశిక్ష

ఎస్. గోపాలకృష్ణ, న్యాయవాది, భీమడోలు

ఒంటరిగా ఉన్న మహిళలను, విద్యార్థినులను వేధింపులకు గురిచేస్తే సెక్షన్ 509, 506 ప్రకారం ఆరు నెలలు జైలు శిక్ష, 2 వేల రూపాయల జరిమానా విధిస్తారు. అలాగే మహిళలను అసభ్యకరమైన ఫొటోలను తీసినా, వారిని బెదిరించి మానసిక వేధింపులకు గురిచేస్తే అటువంటి వారిపై 354 (ఎ, బీ, సీ, డీ), నిర్భయ యాక్ట్ ప్రకారం నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయవచ్చు. వీరికి మూడేళ్ళ జైలు శిక్షతోపాటు 10 వేల రూపాయల జరిమానా కూడా విధించవచ్చు.

● భీమడోలు

నేడు వయోజన విద్య పరీక్షలు

నిడమర్రు: మండలంలో ఆదివారం వయోజన విద్యాపరీక్షలు నిర్వహించనున్నట్లు వెలుగు ఏపివో రత్నకిషోర్ తెలిపారు. ఆరు పరీక్షా కేంద్రాల్లో 160 మంది శిక్షణ పొందిన వయోజనులు అర్హత పరీక్షకు హాజరవుతారని తెలిపారు.

బెల్టు షాపుల నిషేధంపై అవగాహన

ఉంగుటూరు: కాకర్లమూడిలో శనివారం బెల్టుషాపుల నిషేధంపై ప్రజలకు తాడేపల్లిగూడెం ఎక్సైజ్‌శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఎవరైనా అనధికారిక బెల్టుషాపులు నిర్వహిస్తే తమకు తెలపాలని ఎక్సైజ్ యస్సై స్వరాజ్యలక్ష్మి కోరారు.

బస్‌పాస్‌ల వితరణ

ఉంగుటూరు: గొల్లగూడెం జిల్లా పరిషత్ పాఠశాల, వివిధ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు టీడీపీ నాయకుడు ముళ్ళపూడి యుగంధర్ ఆర్థిక సాయంతో 130 మంది విద్యార్థులకు బస్‌పాస్‌లు ఉచితంగా అందించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	: 9848050089
భీమడోలు	: 9440396818
గణపవరం	: 9949396998
నిడమర్రు	: 8341412277

సినిమా గైడ్

గణపవరం :

మహాలక్ష్మి	జయ జానకి నాయక
కుమారి	నేనే రాజు నేనే మంత్రి

భీమడోలు :

శ్రీనివాస	జయ జానకి నాయక

ప్రపంచ దేశాల చూపు.. భారత్‌వైపు..



విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందిస్తున్న ఎమ్మెల్సీ ఆర్ఎస్ఆర్

గణపవరం: ప్రపంచం భారతదేశం వైపు చూడటానికి యువత అత్యధికంగా ఉండటమే కారణమని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. గణపవరం చింతలపాటి మూర్తిరాజు డిగ్రీ కళాశాలలో విపత్తుల సమయంలో చేపట్టా

యువత ఎక్కువగా ఉన్నందునే : ఆర్ఎస్ఆర్

ల్సిన చర్యలపై మూడురోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మధురాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ ఆరెస్సార్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ విద్యార్థులు తమ కాళ్ళపై తాము నిలబడాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ ద్వారా శిక్షణ ఇచ్చామన్నారు. నేటి యువత దినపత్రికలు చదవడానికి మొగ్గుచూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసుల సెట్‌వెల్ మేనేజర్ కెయస్ ప్రభాకరరావు, సెట్‌వెల్ అసిస్టెంట్ మేనేజర్ సురేష్, సెట్‌వెల్ ఏవో టీవీఎస్ఎన్ మూర్తి, గోపి, విద్యార్థులు పాల్గొన్నారు.



డాక్టర్ వేగేశ్న రాజంరాజు దంపతులను సత్కరిస్తున్న రంగరాజు

రాజంరాజు సేవలు స్ఫూర్తిదాయకం

మాజీ ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

గణపవరం: సమాజంలో ధనమే ప్రధాన ధ్యేయంగా వైద్య వృత్తి నడుస్తున్న ఈ రోజుల్లో రూపాయికే నాణ్యమైన వైద్యం అందిస్తూ ప్రజల మనన్నలు పొందిన డాక్టర్ వేగేశ్న రాజంరాజు సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అత్తిలి మాజీ ఎమ్మెల్యే, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు (రంగరాజు) అన్నారు. వైద్యసేవలో రూపాయికే నాణ్యమైన వైద్యం అందిస్తూ 50 వసంతాలు పూర్తిచేసుకున్న డాక్టర్ రాజంరాజు దంపతులను శనివారం పిప్పరలో సత్కరించారు. మాజీ మంత్రి ఇందుకూరి రామరాజు మాట్లాడుతూ పేద వర్గాలకు రూపాయికే వైద్యం అందిస్తూ కర్మయోగిగా గుర్తింపు పొందిన వ్యక్తి రాజంరాజు అన్నారు. మహాసహస్రావధాని తోట వెంకట నరసింహం సన్మాన పత్రం, సినీ గేయ రచయిత మేడిచర్ల సత్యనారాయణమూర్తి గేయాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో టీడీపీ గ్రామాధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణ, సర్పంచ్ కొప్పిశెట్టి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

22న వైసీపీ విస్తృతస్థాయి సమావేశం

గణపవరం: గణపవరం మండలం వెలగపల్లిలో ఈ నెల 22న జరిగే వైసీపీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతంచేసేందుకు కార్యకర్తలు కృషిచేయాలని ఆ పార్టీ మండలా శాఖ అధ్యక్షులు దండు రామకృష్ణంరాజు (రాము) కోరారు. శనివారం వెలగపల్లి కళ్యాణ మండపంలో ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ నెల 22వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు నవరత్రాలపై వెలగలపల్లిలో జరిగే సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వాసుబాబు పాల్గొంటారన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

నిడమర్రు: సోపానం లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకుని ప్రగతిని సాధించాలని ఎంపీపీ మాణిక్యాలరావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రాబ్యాంక్ గణపవరం శాఖ మంజూరుచేసిన యూనిట్‌లకు సంబంధించి యస్సీ, యస్టీ, కాపు, ముస్లిం వర్గాల అభ్యర్థులకు సోపానం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 18 యూనిట్‌లకు లబ్ధిదారులు హాజరు కాగా 16యూనిట్‌లు మంజూరయ్యాయని ఎంపీడీవో దామోదరరావు తెలిపారు.

రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి

ఉంగుటూరు: అన్ని పాఠశాలల్లో రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఉంగుటూరు ఎంఈవో శుభాకరరావు కోరారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు శనివారం ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను స్థానిక మండల వనరుల కేంద్రంలో శిక్షణ నిర్వహించారు. రిసోర్స్‌పర్సన్‌లుగా ఉప్పిలి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, ప్రసాద్‌రాజు వ్యవహరించారు.



ఉంగుటూరు తహసీల్దార్ అప్పారావును సన్మానిస్తున్న దృశ్యం

తహసీల్దార్ అప్పారావుకు సన్మానం

ఉంగుటూరు: విధి నిర్వహణలో అధికారులు నిర్వహిస్తున్న పనితీరు ప్రభుత్వ పథకాల అమలుపై ఆధారపడతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఉత్తమ తహసీల్దార్‌గా ప్రశంసా పత్రం అందుకున్న ఉంగుటూరు తహసీల్దార్ అప్పారావును ఉంగుటూరు మండల వీఆర్వోలు, డీలర్లు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహాశీల్దార్ నిమ్మగడ్డ జయ శ్రీ, కార్యాలయ డీటీ ఐ.సత్యనారాయణ, మండల డీలర్ల సంఘ నాయకులు దాసరి రమణారావు, వీఆర్వోల సంఘ నాయకులు ఆరుమిల్లి నాగరాజు ప్రసాద్, ఉమామహేశ్వరరావు, మండలంలోని వీఆర్వోలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో నరసింహమూర్తి

సవరణాత్మక బోధన తప్పనిసరి

ఎంఈవో నరసింహారావు

నిడమర్రు: ప్రతి పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల కోసం 100 రోజుల సవరణాత్మక బోధనా కార్యక్రమాన్ని తప్పనిసరిగా అమలుచేయాలని ఎంఇవో వంగపండు నరసింహామూర్తి అన్నారు. శనివారంనాడు ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు బయోమెట్రిక్ హాజరు నమోదు చేసుకోవాలని లేని పక్షంలో వీటి ప్రభావం జీతాల బిల్లుపై పడుతుందన్నారు. ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి మొబైల్ యాప్ ద్వారా అక్కడ పరిస్థితిని అప్‌లోడ్ చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న గుడ్లను వారానికి మూడుసార్లు విద్యార్థులకు వడ్డించాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో బడితోట నిర్వహణతో పాటు మొక్కలు పెంపకాన్ని నిర్వహించాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శేషగిరారావు, శ్రీరామచంద్రమూర్తి, రవికుమార్, జాకబ్‌రాజు, మల్లికార్జునరావు, అప్పారావు, వై.రమేష్, జయప్రకాష్‌నారాయణ, రామకృష్ణ, సిఆర్పీలు దాసు, ఏసులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ నోచర్ల శ్రీనివాసరావు

వసతులు కల్పనకు ముందుకు రండి

దాతలకు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వినతి

భీమడోలు: పూళ్ళ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావాలని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నోచర్ల శ్రీనివాసరావు కోరారు. శనివారం జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య కేంద్రం నిర్మించి ఏళ్లు గడుస్తున్నా ఆసుపత్రిలో సరైన వైద్య పరికరాలు ఏర్పాటు చేయకపోవడాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలని వైద్యాధికారులను కోరారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ కన్వీనర్, వైద్యులు అనిల్ కుమార్, ఎంపిహెచ్‌వో లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ఆహార సలహా సంఘం సమావేశం

ఉంగుటూరు: ఉంగుటూరు మండల ఆహార సలహా సంఘ సమావేశం ఈ నెల 21న నిర్వహించనున్నట్లు తహసీల్దార్ అప్పారావు తెలిపారు. సమావేశంలో సభ్యులంతా హాజరై రేషన్, తూకాలకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వానికి తెలియజేస్తామని కోరారు.

వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఉంగుటూరు: వరుసగా మూడు రోజుల పాటు భారీ వర్ష సూచనతో డెల్టాలోని శివారు ప్రాంత రైతాంగం అప్రమత్తంగా ఉండాలని ఉంగుటూరు మండల వ్యవసాయ అధికారి ఆర్ఎస్ ప్రసాద్ కోరారు. శనివారం వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివారు భూములకు సంబంధించి వీప పురం, కాకర్లమూడి, తోట రామచంద్రపురం, దొంతవరం, రాచూరు, సీతారామపురం, ఉప్పాకపాడు గ్రామాల రైతులు అప్రమత్తంగా ఉండాలని పొలాలు ముంపునకు గురైతే తక్షణమే వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ లేదా మురుగునీటి పారుదల శాఖాధికారులకు సమాచారమివ్వాలన్నారు.

21వ తేదీతో పంటల బీమా ఆఖరు..

బ్యాంకుల నుంచి రుణాలు పొందే రైతులు, కౌలు రైతులు ఈ నెల 21వ తేదీలోగా రుణాలు తీసుకుంటే బీమా సౌకర్యం వర్తిస్తుందని, ఈ విషయాన్ని రైతులంతా గమనించాలని మండల వ్యవసాయఅధికారి ఆర్ఎస్ ప్రసాద్ కోరారు.

నేడు వైసీపీ కార్యకర్తల సమావేశం

ఉంగుటూరు: ఉంగుటూరు మండల వైసీపీ కార్యకర్తల సమావేశం ఆదివారం సాయంత్రం జరుగుతుందని మండల పార్టీ కన్వీనర్ మంగారావు తెలిపారు. ఈ సమావేశానికి ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ కోటగిరి శ్రీదర్, జిల్లా అధ్యక్షులు ఆళ్ళనాని తదితరులు పాల్గొంటారన్నారు.

దళిత సంఘాల నిరసన

భీమడోలు: మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తూ భీమడోలులో దళిత సంఘాలు నిరసన తెలిపాయి. ఈ మేరకు భీమడోలు సంతమార్కెట్ నుంచి మోటార్ సైకిళ్లపై ర్యాలీగా వెళ్ళి భీమడోలు జంక్షన్‌లో నిరసన తెలిపారు. దళితులను అవమానించిన మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రిపై చర్యలు తీసుకునే వరకు దళితులంతా ఐకమత్యంగా ఉండి పోరాడాలని దళిత సంఘాలు పిలుపు నిచ్చాయి.

ఘనంగా ఫొటోగ్రఫీ డే

భీమడోలు: భీమడోలులో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం ఘనంగా జరిగింది. భీమడోలు ఫొటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కెమెరా సృష్టికర్త డాగూరే చిత్రపటానికి సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రంగారావు మాట్లాడుతూ ఫొటోగ్రఫీ వృత్తిలో ఉన్న ప్రతి ఫొటోగ్రాఫర్ డాగూరేను గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, పలువురు ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.